తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha


PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

29-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 88, పేజీలు : 10+4 వెల : 6.50



తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య

సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు 5లో

శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన రజనీకాంత్. చిత్రంలో చంద్రబాబునాయుడు, బాలకృష్ణ, అచ్చెన్నాయుడు తదితరులు

## కృషి, పట్టుదల, ధైర్యం

# పోతపోసిన ఎన్టీఆర్

### 'నటరత్న' శతజయంతి అంకురార్పణ సభలో ప్రముఖనటుడు రజనీకాంత్

### చంద్రబాబు విజన్ ఉన్న నేత అంటూ ప్రశంసలు

### ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ అంటేనే కృషి, పట్టుదలకు,మొక్కవోని ధైర్యానికి నిదర్శనమని దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ శ్లాఘించారు.రాజకీయాల్లో ఆయన చరిత్రను సృష్టించిన మహానేతని అభివర్ణించారు.తనకు రాజకీయాల గురించి మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. అయితే అందుకు తన అనుభవం,మనస్సు అంగీకరించడంలేదన్నారు. ప్రజల మధ్య నిలిచి పనిచేసే నాయకులు శాశ్వతం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారన్నారు.అందుకు ఎన్టీఆర్ తార్కాణమన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల అంకుర్పారణ సభ విజయవాడలో ప్రారంభమైంది.శుక్రవారం రాత్రి నగర శివారుల్లోని పోరంకిలోని అనుమోలు గార్డెన్స్‌లో జరిగిన సభకు ప్రఖ్యాతటీవీ యాంకర్ సుమ కనకాల సమన్వయకర్తగా వ్యవహరించగా దక్షణాది సూపర్ స్టార్ రజనీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ.టీడీపీ అధినేత,ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు ఆయన సతీమణి లోకేశ్వరి ఇతర కుటుంబసభ్యులు హాజరయ్యారు.వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ప్రతిమకు నివాళిని అర్పించారు.ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలపై రెండుపుస్తకాలను శతజయంతి కమిటీ ప్రచురించింది. ఎన్టీఆర్ అసెంబ్లీలో ≫2

## గ్రూప్-2 పరీక్షలకు కొత్త సిలబస్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2రాత పరీక్షలకు సంబంధించి కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 450 మార్కులకుగాను రెండు దశల రాత పరీక్షల ద్వారా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) అభ్యర్థులను ఎంపిక చేయనుంది. మొదటి దశలో 150 మార్కులకు స్క్రీనింగ్ టెస్ట్, ఆ తరువాత రెండో దఫాలో 300మార్కులకు మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తేనే మెయిన్స్‌కు అర్హులవుతారు. ప్రిలిమ్స్‌లో కొత్తగా భారతీయ సమాజం అంశాన్ని చేర్చారు. సవరించిన సిలబస్ పరీక్షా విధానం ప్రకారం 150 మార్కులకు ప్రాథమిక పరీక్ష ఉంటుంది. స్క్రీనింగ్ టెస్టులో భారతదేశ చరిత్ర, భూగోళ శాస్త్రం,భారతీయ సమాజం కరెంటు అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ అంశాలు ≫2

## ఎంబిబిఎస్ పేపర్ లీక్

### పరువు కోసం కమిటీలతో మూసిపెడుతున్న వర్సిటీ!

### అబ్జర్వర్ చక్రపాణి ఫొటోలు తీసి బయటకు పంపించిన వైనం

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన ఎంబిబిఎస్ సప్లమెంటరీ ఎగ్జామ్స్‌లో రెండు పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. అవునని ఒప్పుకుంటే పరువు పోతుందన్న భావనతో విచారణకమిటీని వేసి సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై కొందరువిద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.లీకేజీతో పరీక్షలు కొందరు ≫2

# ఇక 'జగనన్నకు చెబుదాం'



### మే 9 నుంచి కొత్త కార్యక్రమం ఆరంభం

### ఐవిఆర్ఎస్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజలకు తాజా సమాచారం

### ప్రత్యేకాధికారులుగా సీనియర్ ఐఎఎస్‌లు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలు లేకుండా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలు తమ సమస్యలను తక్షణం పరిష్కరించే దిశలో మే నెల 9న నుంచి ప్రతిష్టాత్మకంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.దీని కోసం 1902 హెల్త్‌లైన్ నెంబరును ఏర్పాటు చేసామని తెలిపారు.'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి నేరుగా ప్రజలతో కనెక్ట్ అయి ఉంటారు.వారి గ్రీవన్స్‌స్ సలహాలను నేరుగా తెలియజేయవచ్చు,సీఎం జగన్,సీఎంవో ఈ గ్రీవెన్స్‌స్ నిర్దేశిత సమయంలోగా పరిష్కారం అయ్యేలా చూస్తుంది.ఐవీఆర్ఎస్,ఎస్ఎంఎస్‌ల ద్వారా తాము చెప్పిన సమస్యల పరిష్కారంపై ప్రజలకు రెగ్యులర్ అప్‌డేట్స్ అందుతాయి.అంతేకాకుండా ఇదే హెల్ప్ లైన్ ద్వారా సమస్యల పరిష్కారంపై అర్జీదారులు నుంచి ఫీడ్‌బ్యాక్‌కుడా తీసుకుంటుంది.గ్రామ,వార్డు సచివాలయాల్లోని వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి 1902 హెల్ప్‌లైన్ గురించి వివరిస్తారు.ఈ కార్యక్రమం అమలులో మూడు యంత్రాంగాలుంటాయి. సీఎంవో నుంచి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు ఉంటాయి.ఈ కార్యక్రమానికి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రత్యేకాధికారిగా ఉంటారు.ప్రతి పక్షం రోజులకు ఒక సారి వీరు జిల్లాలను సందర్శించి,పర్యవేక్షణ చేస్తా,.జిల్లా కలెక్టర్లుతో కలిసి ఆయా అంశాల పరిష్కారం, కార్యచరణపై సమీక్షను నిర్వహిస్తారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి సంబంధించి సమస్యల పరిష్కారానికి రూ.3కోట్లను తక్షణ నిధిగా కలెక్టర్లుకు ఇస్తోంది.శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో స్పందన కార్యక్రమంపై జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షను నిర్వహించారు.పేదలందరికి ఇళ్ళు,.జగనన్నకు చెబుదాం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు, ఏఎంసీలు, బీఎంసీలు,గృహానిర్మాణం, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం,జగనన్న భూహక్కు,భూరక్ష, ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌లకు భూసేకరణ,నాడు,నేడు కింద అర్జీల పరిష్కారం తదితరంశాలపై సీఎం సమీక్షలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి తన పేరును కలిపారన్నారు,అంటే ఈ కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. స్పందనకు మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం అన్నారు.నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ లక్ష్యమన్నారు.ఇండివిడ్యువల్ గ్రీవెన్స్‌స్‌ను అత్యంత నాణ్యమైన రీతిలో పరిష్కరించడమే దీని ఉద్దేశమన్నారు.హెల్త్‌లైన్‌కు కాల్‌చేసి గ్రీవెన్స్ రిజిస్టర్ చేస్తే దానిని అత్యంత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సీఎంవో,ప్రభుత్వశాఖల అధిపతులు, జిల్లాలు, డివిజన్,మండల స్థాయిలో మానిటరింగ్ యూనిట్లు ఉంటాయన్నారు.ఈ యూనిట్లును కలెక్టర్లు తప్పనిసరిగా మానిటరింగ్ చేయాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కారంలో క్వాలిటీని పెంచడం అన్నది ప్రధాన లక్ష్యం కావాలన్నారు.ప్రాజె ≫2

## అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వరుసగా మూడవ రోజు హైకోర్టులో వాదనలు సాగాయి. బుధవారం నుంచి సాగుతున్న వాదనలు శుక్రవారం మధ్యాహ్నాం గంటపాటు సాగాయి. మొదట వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని, ఇదే విషయాన్ని సిబిఐ కూడా చెబుతోందని తెలిపారు. అయితే దీనిపై అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది విబేధించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది సైతం తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని కోరారు. ఇలా గంటపాటు మూడు పక్షాల వాదనలు సాగాయి. ఈ దశలో జోక్యం చేసుకున్న హైకోర్టు జడ్జి సురేందర్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వాదనలు విన్నా తీర్పు ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. శనివారం నుంచి హైకోర్టుకు వేసవి సెలవులు వున్నందున ఈ సెలవుల తరువాత అంటే జూన్ ఐదవ తేదీన తిరిగి విచారణ చేబడతామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో అత్యవసరం వున్నందున తీర్పు ఈరోజే వెలువడితే మంచిదని మూడు పక్షాలు హైకోర్టును కోరగా జడ్జి అందుకు తిరస్కరించారు. అయితే తమ పని తాము చేసుకోవచ్చా? అని సిబిఐ తరపు న్యాయవాది జడ్జిని కోరారు. ఇందులో తాముకలుగజేసుకోమని ఆయన తెలిపారు. ≫2






శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న రజనీకాంత్

## చంద్రబాబు ఇంటికి తేనీటి విందుకు హాజరైన సూపర్‌స్టార్ రజనీకాంత్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఇంటికి సూపర్‌స్టార్ రజనీకాంత్ తేనీటి విందుకు హాజరయ్యారు.ఆయన శుక్రవారం విజయవాడ (గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ ఘనస్వాగతం పలికారు.తన తండ్రి శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సభకు ఆహ్వానించగానే వచ్చినందుకు బాలకృష్ణ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.అక్కడ నుంచి రజనీకాంత్ నోవోటెల్ హోటల్‌లో విశ్రాంతి తీసుకునే నిమిత్తం వెళ్లారు. మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో రజనీకాంత్ తాడేపల్లి సమీపంలోని కరకట్టపై ఉన్న చంద్రబాబు నివాసానికి వెళ్లారు.చంద్రబాబు ఆయనకు సాదర స్వాగతం పలికారు.ఆయన ఉచితరీతిన సత్కరించారు. రజనీకాంత్‌కు చంద్రబాబు తేనీటి విందును ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ కార్యక్రమాలకు తనకు అతిథిగా పిలవడం సంతోషంగా ఉందని రజనీకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఆయనతో కలిసి టైగర్ అనే చిత్రంలో సహ కథానాయకునిగా నటించే అవకాశం లభించిందన్నారు.బాలకృష్ణ కూడా అంతటి నటుడిగా ఎదిగారన్నారు. అక్కడ నుంచి రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణలతో కలిసి ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ వేడుకలు జరుగుతున్న పోరంకి అనుమోలు గార్డెన్స్‌కు బయలుదేరి వెళ్లారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున ఆయన కుటుంబ సభ్యులు,ఆయన అభిమానులు నిర్వహిస్తున్నారు.ఎన్టీఆర్ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ఓ సావనీర్‌ను ప్రముఖ వడంతో పాటు, ఆయన జీవిత చరిత్రను తెలియ చేయడానికి వీలుగా ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారు. వీటితో పాటు ఎన్టీఆర్ ఆయా సందర్భాల్లో చేసిన ప్రసంగాలతో రెండుపుస్తకాలను ముద్రించారు. వాటిని రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణ, ఎన్టీఆర్‌కుటుంబసభ్యుల సమక్షంలో ఆవిష్కరించేందుకు విజయవాడకు వచ్చారు.

# ఇక 'జగనన్నకు చెబుదాం'

>>ట్ మానిటరింగ్ యూనిట్లు ద్వారా పర్యవేక్షణ చేసేనే సాధ్యమన్నారు.ఈ యూనిట్లను సీఎంవో కూడా పర్యవేక్షిస్తుందన్నారు. గ్రీవెన్సు ఇచ్చిన వ్యక్తికి సంతృప్తి కలిగించడం అన్నది చాలా ముఖ్యమైన విషయం అన్నారు.ఇండివిడ్యువల్,కుటుంబస్థాయిలో గ్రీవెన్సెస్,రిజిస్టర్ అయిన గ్రీవెన్సెస్‌పై ఫాలో చేయడం, ప్రభుత్వ సేవలు,పథకాలపై ఎంక్వైరీ, ముఖ్యమంత్రి సందేశాలను నేరుగా చేరవేయడం అన్నది జగనన్నకు చెబుదాం ప్రధాన కార్యక్రమాలు అన్నారు.స్పందన కార్యక్రమాల ద్వారా వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ పథకంపైనా నిరంతర ప్రక్రియగా జరుగుతాయని విషయంపై అవగాహన కల్పించాలన్నారు.ఆయా సంక్షేమ పథకాలు నిర్దేశిత సమయంల్లో తీసుకోలేక పోయిన వారికి తిరిగి వాటిని అందిస్తామన్నారు.అర్హత వున్నవారికి సంక్షేమ ఉంటుందన్నారు.ప్రతి ఏడాది జూన్,డిసెంబరు నెలల్లో కారణాంతరా వలన అర్హత ఉన్న సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి లబ్ధి కల్పిస్తామన్నారు. సమావేశంలో.సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. ప్రతి కలెక్టరు,ఎస్పీ అవినీతి నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు.సంక్షేమం అందరికి అందించాలన్నారు.రైతులకోసం కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు అందుబాటులో నిలుస్తుందన్నారు.విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసిన పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.

తొలిసారి వాణిజ్య పంటలైన పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాల (నాన్ సబ్సిడీ)ను కూడా ఆర్బీకెల ద్వారా రైతులకు సరఫరా చేసామన్నారు. రైతు ముంగిటికే ఉన్న సేవలు అందించాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించే దిశలో అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సుస్థిరాభివృద్ధి(ఎస్‌డీజీ) అభివృద్ధి లక్ష్యాలు సాధన ఆధారంగా కలెక్టర్లకు మార్కులుంటాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేటాయించిన నిధుల వినియోగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో గడప,గడపకు మన ప్రభుత్వం నిర్వహించిన తరువాత నెల రోజుల్లో ప్రాధాన్యత పనులు మొదలు కావాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ - క్రాపింగ్ జాబితాలు ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలన్నారు.మనం అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా మే నెల కల్లా ఐదు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు వచ్చే నెలలో అందించాలన్నారు.పేదలందరికి ఇళ్ల కార్యక్రమానికి సంబంధించి ఎటువంటినిధుల కొరత లేదన్నారు. 2022-23ఆర్థికసంవత్సరంలో 10,200కోట్లు ఖర్చుచేసామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,810కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రతి కళాశాలలోను ఎస్ఈబీ టోల్ ఫ్రీనంబరు ప్రదర్శించాలని సీఎంజగన్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పౌరసరఫరాల శాఖ ముఖ్యకార్యదర్శి, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి, మహిళా శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాకమిషనర్ సురేష్‌కుమార్, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్,ఏపీడీడీసీఎఫ్ ఎండీ అహ్మద్‌బాబు, పాఠశాల విద్యా కమిషనర్ కాటమనేని భాస్కర్‌చ వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ హరికిరణ్,సెర్ప్ సీఈవో ఏఎండి ఇంతియాజ్,ఆయా శాఖల అధికారులు పీఎస్ ప్రద్యుమ్న,కన్నబాబు, నివాస్,సూర్య కుమారి, శ్రీచక్రధర్‌బాబు,లక్ష్మీషా,డిఐజీ గోపినాథ్‌జెట్టి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శుక్రవారం అమీన్‌పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఒంటిమిట్ట కోదండ రామస్వామి, కడప పెద్దదర్గాను సందర్శించిన గవర్నర్ నజీర్

### అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నా: గవర్నర్

**కడప, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. మొదట ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయం ఎదుట అర్చకులు గవర్నర్‌కు మేళ తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం రంగ మండపంలో అర్చకులు గవర్నర్‌కు ఆశీర్వదించారు. జెఇఓ వీరబ్రహ్మం గవర్నర్‌కు తీర్థ ప్రసాదాలు అందించి ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం రోడ్డు మార్గంలో కడప చేరుకున్నారు. పెద్ద దర్గాకు విచ్చేసిన గవర్నర్‌కు దర్గా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, గవర్నర్ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, కడప మేయర్ సురేష్ బాబు, కలెక్టర్ విజయ్ కుమార్‌తో కలసి ప్రభుత్వ లాంచనాలతో దర్గాలో పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అంతకు ముందు దర్గా ప్రతినిధులు రాష్ట్ర గవర్నర్, అతిథులకు ప్రభుత్వ లాంచనాలతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గా విశిష్టత, చరిత్ర గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమిషనర్ నవీన్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, మిగతా అధికారులు పాల్గొన్నారు.

## కొత్త సిలబస్

>>ప్రశ్నలు వస్తాయి.మెయిన్స్‌లో రెండు పేపర్లు ఉండగా ఒక్కొక్కటి 150మార్కులు (మొత్తం 300) ఉంటుంది పేపర్-1లో ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర,భారత రాజ్యాంగం,పేపర్-2 లో భారతదేశ, ఏపీ ఆర్థిక వ్యవస్థ,సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల నుంచి ప్రశ్నలు అడగనున్నారు. గ్రూప్-2 సిలబస్‌లో మార్పు చేస్తామని గతంలో ఏపీపీఎస్సీ వెల్లడించింది.ప్రభుత్వం కూడా ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.ఈ నేపథ్యంలో గ్రూప్-2 రాత పరీక్షలకు సంబంధించి కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది.ఈ మార్పు వలన అభ్యర్థులు ఇతర పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధకావడానికి వీలుంటుందని అభ్యర్థులు వ్యాఖ్యానిస్తున్నారు.సమగ్ర సిలబస్‌ను ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

>>ఈ విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని, సిబిఐ తన విధులు తాను నిర్వహించుకోవచ్చని ఆయన తెలిపారు. కనీ సం బెయిల్ పిటిషన్ తేలేవరకయినా అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా ఆపాలని, ఆఖరుకు రెండు వారాల సమయం అయినా ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని జడ్జి సురేందర్ స్పష్టం చేశారు. అయితే బెయి ల్ పిటిషన్‌పై తీర్పు ఇన్ని రోజులు రిజర్వ్‌లో వుంచడం బాగుండదని అత్యవసరం అయితే చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను అభ్యర్థించాలని, వెకేషన్ బెంచ్‌కు మార్చుకో వచ్చని ఆయన సూచించారు. చీఫ్ జస్టిస్ ఎదుట కేసు అర్జన్సీ గురించి వివరిస్తే ఆయన నిర్ణయం తీసుకుంటారని జడ్జి సురేందర్ తెలిపారు.దీని తరువాత అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వద్దకు వెళ్లి ముందస్తు బెయిల్‌కోసం తమ అభ్యర్థనలను విన్నవించారు.అయితే చీఫ్‌జస్టిస్ కూడా దీనిపై ఇప్పటికిప్పుడు వాదనలు వినలేనని, ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని వెల్లడించారు.కాగా అవినాష్‌రెడ్డి తరపు న్యాయవాదులు విచారణ వాయిదాపై ఉత్తర్వుల ప్రతికోరడంతో శుక్రవారంరాత్రి లేదా శనివారంఇస్తామని సిజె తెలిపారు.

**నాంపల్లి సిబిఐ కోర్టుకు హాజరైన వివేకా హత్య కేసు నిందితులు...విచారణ జూన్ రెండుకు వాయిదా:** ఇదిలావుండగా వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. దీనిపై విచారించిన కోర్టు తదుపరి విచారణను జూన్ రెండవ తేదీకి వాయిదా వేసింది.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 454275
2nd Prize Rs.7000/- 13419
3rd Prize Rs.3500/-
01654 09381 09426 34695 35339
51153 54277 72855 91259 92374
4th Prize Rs.200/-
0087 3530 3714 3851 4859 5723 7732
8081 8685 9484
5th Prize Rs.100/-
1049 1071 2521 3756 4079 4244 6526
7040 8003 8064
6th Prize Rs.50/-
0060 1727 3352 4755 6755 7955 9212
0206 1756 3364 4756 6781 7975 9350
0234 1937 3453 5024 6970 8159 9406
0302 1975 3510 5289 7261 8175 9529
0405 1984 3589 5634 7391 8213 9638
0432 2123 3815 5675 7468 8270 9676
0563 2300 4234 5855 7482 8552 9801
0589 2331 4249 5950 7484 8609 9814
0697 2570 4267 5954 7592 8620 9867
1014 2981 4314 6019 7686 8794 9940
1117 3049 4359 6089 7696 8923
1141 3061 4409 6309 7699 8940
1243 3220 4429 6418 7779 8962
1253 3244 4565 6524 7795 9154
1254 3315 4683 6642 7829 9184

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 138439
2nd Prize Rs.7000/- 59021
3rd Prize Rs.3500/-
00518 07521 12830 38806 42076
51952 68326 72160 74535 90968
4th Prize Rs.200/-
1456 1460 2375 2761 4241 6490 7128
7610 8309 9582
5th Prize Rs.100/-
0389 0676 4271 5335 5635 6006 6106
6228 6229 9813
6th Prize Rs.50/-
0032 1695 2959 4310 6161 7126 9313
0108 1848 3038 4676 6529 7523 9337
0234 1870 3052 4703 6585 7876 9573
0243 2182 3099 4864 6717 7908 9658
0325 2273 3123 4943 6725 8025 9712
0377 2303 3321 5167 6729 8088 9765
0579 2446 3421 5280 6767 8128 9799
0620 2470 3422 5497 6773 8369 9877
0785 2593 3424 5744 6803 8461 9929
0914 2617 3561 5766 6832 8472 9995
0942 2674 3673 5772 6861 8904
0965 2681 3826 5786 6918 8915
1171 2723 3958 5867 6965 9229
1224 2759 4061 5874 7029 9249
1562 2802 4154 6155 7038 9291

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 697568
2nd Prize Rs.7000/- 43748
3rd Prize Rs.3500/-
18646 24867 30626 35015 35179
47063 57872 66107 66332 74094
4th Prize Rs.200/-
0055 1485 3192 3272 4532 7020 7625
8550 9899 9919
5th Prize Rs.100/-
0122 0183 0286 1731 2360 2755 5651
6265 7508 7756
6th Prize Rs.50/-
0106 1599 2593 4219 5900 7137 8448
0282 1878 2687 4310 5903 7186 8478
0472 1952 2732 4443 5997 7240 8625
0595 2081 2805 4519 6093 7465 8682
0774 2138 2861 4524 6104 7669 8684
0848 2287 3084 4708 6201 7672 8878
0870 2297 3285 4715 6239 7708 9193
0876 2305 3302 4773 6406 7740 9384
0931 2329 3349 4789 6533 7746 9853
1072 2423 3439 5162 6644 7773 9938
1244 2461 3607 5170 6790 7842
1271 2494 3738 5230 7001 8024
1291 2508 3785 5306 7052 8377
1460 2513 3963 5511 7110 8382
1489 2515 4153 5733 7134 8434

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 393541
2nd Prize Rs.7000/- 84286
3rd Prize Rs.3500/-
08933 14965 34868 37598 37860
42199 77396 77843 92882 97802
4th Prize Rs.200/-
0988 1147 1187 2795 4128 4497 5532
7136 7395 8559
5th Prize Rs.100/-
0861 1327 1414 2599 3847 4020 4409
4983 7785 8979
6th Prize Rs.50/-
0153 1523 3003 4194 5428 7256 8662
0247 1694 3026 4247 5932 7282 8686
0384 1822 3040 4303 5957 7283 8938
0450 1917 3046 4379 5971 7363 8970
0619 2089 3060 4606 6016 7391 9078
0642 2385 3322 4706 6231 7555 9140
0668 2393 3436 4763 6258 7564 9225
0770 2465 3542 4769 6291 7738 9589
0814 2595 3631 4816 6329 8005 9861
0825 2712 3741 5006 6334 8153 9890
0914 2744 3897 5126 6399 8209
1208 2847 3901 5282 6473 8269
1338 2922 3988 5340 6555 8467
1502 2924 4005 5376 6581 8548
1512 2991 4158 5410 6910 8560

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 739426
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
16041 25132 35347 45923 50782
52841 55737 63133 74352 82947
4th Prize Rs.200/-
0282 1758 2209 2213 3363 5205 7865
8362 8887 8903
5th Prize Rs.100/-
0388 0492 0783 2605 2654 3326 5908
7254 7973 8116
6th Prize Rs.50/-
0029 1336 2661 4065 6096 7902 8878
0049 1360 2735 4073 6162 7962 8901
0090 1391 2922 4268 6229 7967 9057
0190 1443 3007 4290 6272 8103 9094
0194 1560 3200 4478 6457 8121 9391
0205 1610 3241 4671 6601 8143 9470
0296 1614 3242 4845 6778 8218 9503
0509 1682 3317 5217 6797 8262 9508
0649 1833 3349 5248 6973 8486 9678
0760 1939 3353 5251 6995 8509 9836
0786 2121 3600 5337 7328 8544
1022 2207 3653 5432 7413 8627
1023 2280 3659 5515 7487 8741
1068 2329 3748 5812 7550 8809
1227 2528 3852 6051 7737 8815

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 274694
2nd Prize Rs.7000/- 05954
3rd Prize Rs.3500/-
08957 21824 22669 50196 51436
63419 78733 84102 92729 98526
4th Prize Rs.200/-
0540 1085 1758 3450 3965 4685 5984
6828 7030 7221
5th Prize Rs.100/-
1211 1915 2136 2833 3375 3907 4304
5218 6514 9956
6th Prize Rs.50/-
0226 2429 3808 5182 6888 8397 9618
0305 2842 3852 5331 6901 8511 9708
0368 2849 3858 5390 6912 8518 9792
0401 2997 3862 5452 6942 8611 9830
0755 3035 3897 5608 7006 8632 9846
0785 3037 3911 5717 7021 8813 9906
0795 3108 4007 5758 7035 8816 9907
1136 3268 4134 5856 7051 8878 9913
1205 3327 4523 5930 7055 9001 9932
1329 3342 4644 5965 7461 9090 9977
1526 3439 4761 5994 7834 9178
1622 3534 4877 6510 7962 9182
1888 3571 4992 6662 8096 9192
2190 3708 5027 6794 8105 9413
2223 3773 5147 6881 8322 9577

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 192189
2nd Prize Rs.7000/- 10231
3rd Prize Rs.3500/-
02497 17618 36412 51926 53409
68696 76335 81843 92828 99469
4th Prize Rs.200/-
0573 1358 1552 1773 4013 4391 5598
8035 9122 9512
5th Prize Rs.100/-
0037 0418 0463 0785 1015 1151 2725
3053 8314 9916
6th Prize Rs.50/-
0131 1564 3312 5032 6466 7519 8877
0307 1647 3574 5063 6519 7590 9022
0430 1857 3641 5105 6552 7641 9181
0503 1987 3719 5129 6578 7668 9205
0618 2188 3941 5185 6656 7679 9384
0659 2202 4002 5238 6679 7715 9389
0695 2221 4177 5555 6768 7811 9397
0739 2314 4181 5593 6799 7888 9436
0832 2467 4295 5652 6897 7931 9496
0867 2512 4348 5859 7065 8235 9746
0884 2527 4473 5883 7068 8291
0973 2928 4496 6067 7136 8411
1114 3036 4660 6074 7313 8602
1134 3052 4690 6199 7446 8801
1157 3128 4921 6214 7506 8804

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 479950
2nd Prize Rs.7000/- 99102
3rd Prize Rs.3500/-
05168 15960 26689 32362 38928
50188 61696 81282 96442 97643
4th Prize Rs.200/-
0205 0521 1939 2030 2875 3312 5376
5509 7246 8984
5th Prize Rs.100/-
0004 2594 3910 4108 4489 4659 6245
7434 8569 9005
6th Prize Rs.50/-
0031 1777 3681 4868 6005 7277 8963
0048 1809 3730 4976 6059 7423 9028
0102 2120 3759 5112 6077 7794 9058
0463 2234 3785 5199 6186 7905 9313
0524 2331 3884 5381 6291 8236 9403
0572 2344 4061 5435 6356 8340 9561
0762 2404 4070 5559 6520 8394 9622
1012 2603 4180 5565 6538 8627 9676
1118 2635 4280 5586 6830 8779 9813
1263 2901 4364 5668 6904 8851 9938
1549 2907 4395 5785 6946 8867
1637 2938 4527 5859 7019 8901
1684 2974 4671 5914 7096 8906
1713 3106 4719 5936 7107 8915
1733 3479 4857 5966 7115 8934

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 975645
2nd Prize Rs.7000/- 84784
3rd Prize Rs.3500/-
06264 37175 41069 51495 55118
65897 68298 82687 84257 90343
4th Prize Rs.200/-
0577 2756 2881 3095 3865 4091 4870
8396 9507 9581
5th Prize Rs.100/-
0369 1806 1910 2492 2922 3487 3663
5667 7129 7909
6th Prize Rs.50/-
0077 1576 2814 4750 5704 7534 9182
0081 1656 2822 4832 6070 7712 9221
0183 1663 2853 5008 6079 7735 9236
0203 1709 2959 5038 6229 7771 9411
0439 1842 3126 5069 6356 7789 9473
0488 1923 3324 5183 6396 8004 9573
0514 2021 3563 5249 6418 8179 9857
0569 2085 3701 5270 6539 8187 9912
0622 2124 3709 5273 6563 8402 9965
0653 2248 3814 5345 6674 8445 9986
0934 2326 4223 5516 6792 8551
1241 2353 4285 5518 6956 8571
1328 2360 4374 5539 7358 8675
1330 2628 4586 5543 7390 8732
1361 2777 4605 5607 7533 8820

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 737297
2nd Prize Rs.7000/- 67864
3rd Prize Rs.3500/-
00610 05604 07545 27592 48898
50252 70169 76453 82705 85273
4th Prize Rs.200/-
0345 0959 2392 2966 3116 3471 5392
5771 7067 8676
5th Prize Rs.100/-
0663 2689 2819 2969 5596 6807 8760
8996 9637 9992
6th Prize Rs.50/-
0007 1336 2828 3726 5601 6486 8582
0088 1344 2929 3764 5666 6544 8677
0452 1380 2980 3839 5688 6687 8753
0499 1520 3083 3843 5780 6695 8786
0662 1528 3095 3883 5812 6823 9028
0699 1585 3126 3888 5864 6824 9491
0723 1624 3318 4588 5950 7115 9523
0733 1633 3367 4632 5979 7280 9718
0885 1689 3422 4713 5983 7392 9739
0962 1933 3423 5095 6101 7684 9985
0985 2027 3461 5232 6152 7872
1005 2059 3479 5271 6174 7937
1039 2222 3605 5294 6226 8106
1085 2379 3610 5367 6309 8272
1317 2672 3669 5497 6350 8560

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 625904
2nd Prize Rs.7000/- 36447
3rd Prize Rs.3500/-
14548 25303 36208 47197 58401
58734 69419 71824 82725 93330
4th Prize Rs.200/-
0474 1348 2019 3321 3706 5576 6855
6858 6936 6986
5th Prize Rs.100/-
1217 3859 4342 5332 5686 5738 6813
6999 7932 8190
6th Prize Rs.50/-
0009 1372 3188 4104 5368 7223 9130
0069 1422 3191 4134 5507 7237 9227
0338 1543 3258 4138 5541 7376 9262
0343 1683 3401 4199 5711 7419 9348
0365 1831 3477 4235 5757 7507 9376
0525 2109 3479 4318 5782 7516 9458
0701 2169 3522 4367 5854 7568 9657
0740 2213 3682 4639 5935 7577 9723
0986 2314 3725 4657 6197 7791 9747
1016 2400 3766 4978 6296 8067 9979
1025 2479 3822 5097 6371 8126
1033 2516 3874 5189 6510 8341
1167 2568 3883 5243 6603 8443
1285 2631 3895 5302 6958 8461
1369 3051 4005 5340 7096 8494

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 357504
2nd Prize Rs.7000/- 92810
3rd Prize Rs.3500/-
13403 24612 35114 46315 57216
57673 68528 79429 81578 92250
4th Prize Rs.200/-
0027 2076 4338 5537 6864 7581 8342
8798 8881 9045
5th Prize Rs.100/-
1987 2669 3342 4232 4883 4961 5235
6053 7489 7491
6th Prize Rs.50/-
0023 0964 2777 4106 5372 7644 8927
0104 0969 2831 4230 5441 7670 8956
0118 1155 2939 4234 6033 7690 9009
0189 1272 3040 4271 6097 7695 9148
0303 1662 3072 4334 6214 7766 9227
0362 1698 3084 4441 6228 7812 9275
0558 1737 3123 4445 6235 7929 9336
0606 1844 3137 4596 6322 8081 9366
0648 1866 3190 4671 6469 8103 9636
0743 1898 3199 4695 6482 8365 9754
0751 2579 3356 4845 6812 8563
0766 2586 3387 5046 6848 8603
0837 2614 3457 5138 6965 8712
0918 2623 3718 5168 7208 8835
0929 2665 4043 5279 7313 8861

# కృషి, పట్టుదల,ధైర్యం పోతపోసిన ఎన్టీఆర్

>>చేసిన ప్రసంగాలు ఒక పుస్తకంగా, ఆయన ప్రజలను చైతన్య పరుస్తూ చేసిన ప్రసంగాలతో మరో పుస్తకాన్ని తీసుకుని వచ్చారు.ఈ రెండు పుస్తకాలను సూపర్ స్టార్ రజనీకాంత్ ఆవిష్కరించారు.తొలి ప్రతిని బాలకృష్ణకు,మలి ప్రతిని చంద్రబాబుకు అందజేసారు.ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహానేత ఎన్టీఆర్ అన్నారు.ఆయన నటజీవితంలోను, రాజకీయ జీవితంలోను అద్భుతాలను సాధించారన్నారు.ప్రజలచేత నటుడుగా నిజమైన కథానాయకునిగా అన్పించుకున్న ఎన్టీఆర్ రాజకీయాల్లో, పరిపాలనా రంగంలో తీసుకుని వచ్చిన మార్పులు అపూర్వమైన్నారు.ఎన్టీఆర్ వంటి మహానీయుడు, యుగపురుషుని శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సభలకు తనను ముఖ్య అతిథిగా తనను ఆహ్వానించిన నందమూరి బాలకృష్ణకు, చంద్రబాబు నాయుడికి ఇతర కుటుంబసభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో ఈ సభకు భారీగా అభిమానులు రావడం సంతోషంగా ఉందన్నారు.ఇంత పెద్ద సభను చూస్తుంటే రాజకీయం గురించి మాట్లాడాలని ఉందన్నారు.అయితే అనుభవం వద్దని ఆపుతోందన్నారు. ఇటువంటి పెద్దవేడుకల్లో తాను తెలుగు మాట్లాడి చాలా రోజులందన్నారు.ఏదైనా తప్పుగా మాట్లాడితే క్షమించాలన్నారు. ఎలామాట్లాడాలో జ్ఞానం చెబుతుందన్నారు.ఎంత సేపు మాట్లాడాలనేది సభ చెబుతుందన్నారు.ఏం మాట్లాడకూడదో అనుభవం చెబుతుందన్నారు. రాజకీయాలకు సంబంధించి చెవిటి కప్ప పిట్టకథను ఆయన చెప్పారు. పేదల పక్షనా నిలిచిన ఎన్టీఆర్ వారి సంక్షేమానికి అనేకపథకాలను అమలు చేసారన్నారు. ఒడిదుడుకుల్లోను ఆయన నిల్రదొక్కుని అనేక విజయాలను సాధించారన్నారు.కృషిపట్టుదల ఆయనలో ఉందన్నారు.ఎన్టీఆర్ పాతాళ భైరవి తనకు ప్రేరణ అన్నారు.అందుకే భైరవి అనేచిత్రం తొలి దశలో నటించాన్నారు.శ్రీకృష్ణ పాండవీయలో ఎన్టీఆర్ దుర్యోధన పాత్ర తనను ప్రభావితం చేసిందన్నారు. చంద్రబాబుతో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు.తన మిత్రుడు మోహన్ బాబు ఆయనను పరిచయం చేస్తూ భవిష్యత్తులో మంచి నేతగా చంద్రబాబుగా ఎదుగుతారని చెప్పాడన్నారు.తాము భావించినట్లుగానే ఆయన జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అవగాహనతో రాణించగల సమర్థుడన్నారు.ఆయన ఎంతో ముందుచూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసారన్నారు. హైదరాబాద్‌లో ఆయన ఐటి రంగానికి బీజం వేసారన్నారు.బిల్‌గ్రేట్స్ వంటి వారి కలిసి రాష్ట్రంలోఐటి పరిశ్రమలు స్థాపించినందునే చంద్రబాబును ఇతర రాష్ట్రాలు గుర్తించాయన్నారు. తాను రాజకీయాలు మాట్లాడటం లేదన్నారు.తన మిత్రుడు చంద్రబాబు గురించి ప్రస్తావించాలంటే నాలుగు మాటలు చెప్పాలన్నారు విజన్ ఉన్న చంద్రబాబుకు మంచి భవిష్యత్తు ఉం దన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి నడయాడిన ప్రాంతంలో ఈ వేడుక నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయనకు కొడుకుగా పుట్టడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నానన్నారు.ఆయన నటన గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదన్నారు. పౌరాణిక, సాంఘిక, సామాజిక చిత్రాల్లో ఆయన నటనకు కళామతల్లి సంతోషించిందన్నారు.రాష్ట్రంలో రాజకీయాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడుతెలుగుదేశం పార్టీ స్థాపించి రాజకీయ చైతన్యం తీసుకుని వచ్చార న్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు.దేశంలోనే మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారన్నారు.కిలో బియ్యం రూ.రెండుకు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావుదన్నారు.పలు కుటుంబాలు కల్పిస్తూ, జనతా వస్త్రాలు పంపిణీ చేసారన్నారు. వృద్ధులకు పెన్షన్ ,పక్కా,ఇళ్ళు, వారికి రూ.50కే విద్యుత్తు అందించారన్నారు.భూమిశిస్తు రద్దు చేసారన్నారు. తాలుకా వ్యవస్థను తీసివేసి,మండల వ్యవస్థను ఏర్పాటు చేసి,ప్రజల వద్దకు పాలనను తీసుకుని వెళ్ళినఘనుడన్నారు.విపక్షనేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంస్కరణలకు ఆద్యుడు ఎన్టీఆర్ అన్నారు.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తంగా నిలిపిన ఘనత ఆయనదన్నారు.ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలనే ఇతరులు అనుసరిస్తున్నారన్నారు.చంద్రబాబు కేంద్రం భారతరత్నను ప్రకటించాలన్నారు. రజనీ కాంత్ మానవత్వం ఉన్న వ్యక్తి అన్నారు.మంచికి అండగా నిలుస్తారన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో మళ్ళీప్రజాపాలన వస్తుందన్నారు. ఎన్టీఆర్ కుమార్తె నారా లోకేశ్వరి మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిన సంస్కర్త తన తండ్రి అన్నారు.ఆయన కుమార్తెగా పుట్టడం ఎంతోసంతోషంగా ఉందన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు,ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీనాయకుడు తొండెపు దశరద్ జనా ర్దన్,ఎన్టీఆర్‌ను తనరచనల ద్వారా ఉత్తరాదికి పరిచయంచేసి సీనియర్‌పాత్రికేయుడు వెంకటనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ పేపర్ లీక్

>>రాస్తే... కష్టపడి చదువుకున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని చెప్తున్నారు. ఈ విషయాన్ని హెల్త్‌వర్సిటీ విచారణ కమిటీని వేసి విషయం బయటకు రాకుండా సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది. ఈ విషయానికి సంబంధించి పూర్వపరాల్లోకివెళితే రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి ఎంబిబిఎస్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అందులో 25వ తేదీ అనాటమీ పేపర్-1 పరీక్ష జరగగా, 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష నిర్వహించారు. రెండు ప్రైవేటు కళాశాలలతో పాటు కర్నూలు మెడికల్ కళాశాలకు సంబంధించి కర్నూలు నగరంలో ఎగ్జామినేషన్ సెంటర్ ఇచ్చారు. దీంతో 135 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్ష రాస్తున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వచ్చిన డా.చక్రపాణి పేపర్లు లీక్ చేశారు. 25వ తేదీ ఇన్విజిలేటర్‌గా వెళ్లిన ఆయన తన మొబైల్ ఫోన్లో ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసుకున్నాడు. ఆ ఫోటోను ఆన్‌లైన్‌లో పంపించాడా? లేక బ్లూటూత్, స్క్రీన్ షాట్‌ల ద్వారా ఆఫ్‌లైన్‌లో పంపించాడా? తెలియదు మొత్తానికి అనాటమీ పేపర్ వన్ దిగ్విజయంగా బయటకు వెళ్లిపోయింది. అదే పరిస్థితి 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష రోజున కూడా జరిగింది. అప్పుడు దొరికిపోయాడు.

అతను సెల్ ఫోన్ ఎగ్జామ్ హాల్లోకి వెళ్లే ముందు డిపాజిట్ చేయకుండా ఎగ్జామ్ ప్రారంభమైన తర్వాత కొద్దిసేపటికి వచ్చి సెల్‌ఫోన్ డిపాజిట్ చేసే ప్రయత్నం చేశాడు. దీంతో అక్కడి సూపర్వైజర్లు ఆయన ఫోన్ తీసుకొని చెక్ చేశారు. అందులో అనాటమీ పేపర్-1, పేపర్-2 పరీక్ష పేపర్ల ఫోటోలు ఉన్నాయి. విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్, అబ్జర్వర్ అక్కడికి చేరుకొని మొబైల్ ఫోన్ను తీసేసుకుని సదరు డాక్టర్ చక్రపాణిని పంపించి వేశారు.అనంతరం విషయం హెల్త్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్లతో పాటు ఇతర అధికారులకు తెలిపారు. అయితే విషయం బయటకు రాకుండా 27వ తేదీ మూసేశారు. అయితే విషయం మీడియాకు తెలిసిపోయింది.దీంతో గురువారం మీడియా ప్రతినిధులు కర్నూలు మెడికల్ కళాశాలకు చేరుకున్నారు. అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు.చివరకు కొందరువిలేకరులు ప్రిన్సిపల్ రూమ్‌లోకి దూసుకువెళ్ళగా స్పందించిన చిన్నపాటి ప్రెస్‌మీట్ నిర్వహించారు. పేపర్ లీక్ అయిందన్న విషయంపై వారు స్పష్టత ఇవ్వలేదు. కానీ ఎగ్జామ్ సెంటర్లో డ్యూటీ చేసిన చక్రపాణి అందరితోపాటు పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు సెల్‌ఫోన్ డిపాజిట్ చేయలేదని,ఆయన సెల్‌ఫోన్‌ను పరిశీలించగా అందులో అనాటమీ పేపం-1, పేపర్-2 ఫోటోలు ఉన్నాయని చెప్పారు.ఈ విషయంపై హెల్త్‌యూనివర్సిటీ అధికారులకు తెలియజేయగా వారు ఒక కమిటీ వేశారని, కమిటీ విచారణ జరుపుతుందని, నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్ మీడియాకు వివరణఇచ్చారు. కాగా ఎగ్జామినేషన్ సెంటర్లో ఫోటో తీసిన ఫోటో ఆధారంగా పరీక్ష సమయంలోనే జవాబులు విద్యార్థులకు చేరిపోయి ఉంటాయని దాంతో కాపీయింగ్‌చేసి ఉండవచ్చునని విద్యార్థులు అనుమానిస్తున్నారు.వర్సిటీఅధికారులు ప్రతిష్టకు పోకుండా వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని సదరుపరీక్షలు రెండు మళ్లీనిర్వహించాలని కొందరు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## తెలంగాణలో కొత్తగా 46 కరోనా కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:**రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 46 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,562పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5732 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,88,047మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,101 మంది కోలుకోగా (99.47శాతం) శుక్రవారం 55 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 350కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

### వారం - వర్జ్యం

29-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
నవమి సా.04-50; ఆశ్లేష ఉ.11-37
వర్జ్యం రా.12-53 ల 02-39
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ఖర్చులు అధికం. సహనం అలవరచుకోండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అధికంగా ఖర్చు చేస్తారు. వ్యాపారులకు లాభం.

**సింహం:** దంపతుల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. అకారణంగా చింతిస్తారు.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం మీదే. కళాకారులకు సన్మాన యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ఆర్థికంగా సంతృప్తికరం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సిఎం పర్యటనకు విస్తృత బందోబస్తు

## భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ దీపిక

**విజయనగరం, ఏప్రిల్28 ప్రభాతవార్త :** జిల్లాలోని భోగాపురంలో మే 3న నూతనంగా నిర్మించనున్న విమానాశ్రయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక శుక్రవారం తెలిపారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టనున్న బందోబస్తు, భద్రతా ఏర్పాట్లును సమీక్షించి, అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో హెలిప్యాడ్, మీటింగు స్థలం ఉన్నందున జాతీయ రహదారిపై వాహనాల రాక, పోకలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, పార్కింగు స్థలాల వద్ద ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని, అధికారులను నియమించడంతో పాటు, పర్యవేక్షించేందుకు ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనేందుకు



శుక్రవారం జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ ఎం.దీపిక

వచ్చే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, ప్రజలకు వేరు, వేరుగా పార్కింగు స్థలాలను కేటాయించామన్నారు. ముఖ్యమైన వ్యక్తుల వాహనాలకు కేటాయించిన పార్కింగు స్థలాల్లో వారి వాహనాలను మాత్రమే అనుమతించాలని అధికారులను ఆదేశించారు. సభా స్థలం వద్ద బ్యారికేడింగు పటిష్టంగా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది నిర్వహించాల్సిన విధులను, చేపట్టాల్సిన భద్రతా చర్యలను సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించాల్సిన ప్రాంతాలను, సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగు స్థలాలను సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా సందర్శించాలని, నిర్వహించాల్సిన భద్రతా విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎస్బీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మో హనరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు విజయనాథ్, జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, జె.మురళి, బి.వెంకటరావు, సి.హెచ్.లక్ష్మణరావు, టి.వి.తిరుపతిరావు, రాజశేఖర్, జి.సంజీవరావు,ఎం.నాగేశ్వరరావు, ఎస్.తిరుమలరావు, సింహాద్రి నాయుడు, ఎల్.అప్పలనాయుడు, కె.రవికుమార్, హెచ్.ఉపేంద్ర,ఎం.బుచ్చిరాజు, బి.నాగేశ్వరరావు, ఎస్.బాల సూర్యారావు, ఆర్ఐ రమణమూర్తి, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహించడం దురదృష్టకరం: మంత్రి రోజా




**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహించడం దురదృష్టకరమని పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా దరణతో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటుపొడిచి అధికారంలోకి వచ్చిన ఘనుడు చంద్ర బాబు అన్నారు.ఏకంగా ఆయనను పార్టీ నుంచి పంపించేసారన్నారు. ఇప్పుడు అదే చంద్రబాబు ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించడం చూస్తుంటే ఆయన ఎం తకైనా దిగజారుతాడన్పిస్తుందన్నారు. తడిగుడ్డతో గొంతు కోసే నైజం చంద్ర బాబుదన్నారు. చంద్రబాబు చేష్టలకు ఎన్టీఆర్ ఆత్మ ఎంత క్షోభిస్తోందోన న్నారు. అవ సరానికి ఎలాంటి నీచానికైనా దిగజారే వ్యక్తి రాజకీయాల్లో చంద్రబాబు ఒక్కరేనన్నారు.ప్రస్తుతం చం ద్రబాబు ప్రధాని మోడీపై కపట ప్రేమను చూపిస్తు న్నారన్నారు. భార్యని కుడా చూసుకోలేనోడు దేశాన్ని ఏం ఉద్దరిస్తాడని ప్రధాన మంత్రి నరేంద్రమోడీని చంద్ర బాబు తిట్టారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేకుండా ప్యాకేజీకి ఒప్పుకుని వచ్చిన చంద్రబాబు ఇప్పుడు ప్రత్యేక హోదా కోసం ప్రధానితో విభేదించినట్లు మాట మార్చడం చోద్యంగా ఉందన్నారు. జాతీయ మీడియాలో మోడీ విజన్ సూపర్ అని మాట్లాడుతున్నారన్నారు. నాలుక మడవడంలో చంద్రబాబు మంచి దిట్టన్నారు. చంద్రబాబు ఇప్పుడు ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళల పట్ల కపటప్రేమ చూపిస్తున్నాడన్నారు.ఆయన ఆయా వర్గాలను మోసగించిన తీరు వారుఎప్పటికి మరిచిపోరన్నారు.సిఎం జగన్ పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారన్న విషయం మొన్నటి మెగా సర్వేలో స్పష్టమైందన్నారు.



## సిఎం సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్

**విజయనగరం (భోగాపురం) ఏప్రిల్ 28ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జెడ్పీ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఈ పర్యటన జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమని, ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్పీ దీపిక, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సీఎం సభాస్థలిని శుక్రవారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్, అక్కడి నుంచి సభాస్థలికి చేరుకొనే మార్గాన్ని, శిలాఫలకాలు, భూమిపూజ, జీఎమ్మార్ ఎక్స్పీరియన్స్ సెంటర్, వేదిక, బారికెడింగ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సంభందిత అధికారులతో చర్చించారు. పలు సూచనలు చేశారు.రాష్ట్రానికే తలమానికమైన భోగాపురం విమానాశ్రయం, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపే ఫిష్ లాండింగ్ సెంటర్, సాగు త్రాగు నీటి అవసరాలను తీర్చే ప్రతిష్టాత్మక తారకరామ తీర్థసాగర్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నందున, వాటి విశిష్టతలు తెలిపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పర్యటనలో జడ్పీ సిఈఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, ఆర్డీవో ఎం.వి.సూర్యకళ, ట్రాన్స్ కో ఎస్ఈ నాగేశ్వరావు, మత్స్య శాఖ డిడి నిర్మలకుమారి, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, డిపివో శ్రీధర్, మున్సి పల్ కమిషనర్ శ్రీరాములనాయుడు, డిఆర్‌డిఎ పిడి కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడిసుధాకర రావు, ఎస్‌డిసిలు పద్మలత, సుదర్శన దొర, వెంకటేశ్వరరావు, ఐవిడీస్ పిడి శాంతకుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.



చిరుధాన్యాల వంటకాన్ని కలెక్టర్‌కు తినిపిస్తున్న దృశ్యం

## చిరుధాన్యాలతో ఆరోగ్యం: కలెక్టర్ గౌతమి

### వారానికి ఒక రోజు మిల్లెట్ డే ప్రకటించుకోండి

### బిపి, షుగర్ వాళ్లకు మిల్లెట్స్ ఎంతో ఉపయోగం

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన పోషకాలు అందించే చిరు ధాన్యాలు చిరుధాన్యాలు అని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అన్నారు. స్థానిక పంగల్ రోడ్డు వద్దనున్న టిటిడిసిలో నిర్వహించిన మిల్లెట్ మహోత్సవ్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశం చిరుధాన్యాల పుట్టినిల్లు అన్నారు. అయితే చిరుధాన్యాలకు ప్రజలు దూరం కావడం వల్ల ప్రతి పది మందిలో నలుగురు బిపి, షుగర్‌లతో బాధపడే పరిస్థితి వచ్చిందని, గతంలో కంటే ఎక్కువగారక్తహీనత నేడు మహిళల్లో కనిపిస్తోందని అన్నారు. ఈ సమస్యలకు చిరుధాన్యాలే పరిష్కారమన్నారు. ప్రజలు వారంలో ఒకరోజు మిల్లెట్ డే గా కేటాయించుకుని కేవలం చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మాత్రమే తినడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిరుధాన్యాలను పండించడం ఆర్థికంగా రైతులకు, ఆరోగ్యపరంగా ప్రజలకు, ప్రకృతికి కూడా మంచిదన్నారు. మిల్లెట్ మహోత్సవ్‌లోని స్టాళ్లలో చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మూడున్నర ఎకరాలలో 8 క్వింటాళ్ల అండుకొర్రలు పండించిన రైతు రాజశేఖర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డిపిఎం లక్ష్మానాయక్, ఎల్డీఎం నాగరాజరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, శాస్త్రవేత్తలు సహాదేవరెడ్డి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్‌యు కీర్తి విశ్వవ్యాప్తం కావాలి

### జెఎన్‌టియు హెచ్, పూర్వ విసి ఆచార్య డి.ఎన్.రెడ్డి

### వర్సిటీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం


పూర్వ డిఆర్‌డిఓ చైర్మన్ ఆచార్య డి.ఎన్.రెడ్డిని సన్మానిస్తున్న ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్28, ప్రభాత వార్త:** వర్సిటీ దినదినాభివృద్ధి ద్వారా వస్తున్న కీర్తిప్రతిష్టలు విశ్వవ్యాప్తం కావాలని జెఎన్‌టియు మాజీ వీసి, డిఆర్‌డిఓ పూర్వ చైర్మన్, పూర్వ యూజిసి సభ్యులు ఆచార్య డి.ఎన్.రెడ్డి సూచించారు. శుక్రవారం వర్సిటీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆచార్యడి. ఎన్.రెడ్డి మాట్లాడుతూ వర్సిటీ పురోగతి నిరంతరం కొనసాగాలని అన్నారు. జాతీయ నూతన విద్యావిధానం ద్వారా వేగంగా విద్యా విషయక అంశాలపై కొత్త అంశాలు బోదనలోకి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా డిజిటలైజేషన్ వినియోగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కేంద్ర విద్యాశాఖ అందించే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకును ఏవిధంగా మెరుగుపర్చుకోవాలి, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) నుంచి మంచి గ్రేడును పొందడం, అలాగే యూనివర్సిటీ సాధిస్తున్న ప్రపంచస్థాయి ర్యాంకులను ఏవిధంగా మెరుగుపర్చుకోవాలి అనే అంశాలపై చర్చించారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ నుంచి నిధుల సమీకరణకు ఉన్న అవకాశాలను వివరిస్తూ విలువైన సూచనలు చేశారు. ఆయన సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకుని వర్సిటీ ఉన్నతికి, విశ్వవ్యాప్త కీర్తికి నిరంతరం కృషిచేస్తామని వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు.

ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డి నేటర్ ఉదయకుమార్, పాలకమండలి సభ్యురాలు సరస్వతీ రాజు అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శివయ్యకు చిన్నకొటాయ్ ఉత్సవం

### మే 4 నుంచి ధారాపాత్ర



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలు,సేవలు భిన్నంగా ఉంటాయి. ఈ నేపధ్యంలో ఈ నెల 29నుంచి స్వామి అమ్మవార్లకు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు శుక్రవారం వివరించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లతోపాటు అనుబంధంగా ఉన్న పరివార దేవతలకు కూడా నిత్యం ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో పెద్దకొటాయ్ ఉత్సవాలను పది రోజుల పాటు నిర్వహిస్తారు. వేసవిలో స్వామి అమ్మవార్లకు వారం రోజుల పాటు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహిస్తారు.ఈ ఏడాది శోభాకృత్ నామ సంవత్సరం చిన్న కొటాయ్ ఉత్సవం ఈ నెల 29 నుంచి మే 5వరకు నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం ప్రతి రోజూ 5.30గంటలకు ఈ ఉత్సవం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి గ్రామోత్సవంగా ఆలయ ఆవరణలోని పొగడ చెట్టు కిందకు తీసుకువస్తారు.అక్కడ వట్టివేళ్ళతో పందిళ్ళు, పరదాలు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్వామి అమ్మవార్లకు సేవలందించి అభిషేకాలు, అనంతరం మూడు ప్రదక్షిణలు జరిపి దీపా రాధన,హారతులు అందించి ఆల యానికి చేర్చబడుతుంద న్నారు.మే 5న గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు.

**4 నుంచి డొల్లు కత్తెర :శివయ్యకు ధారా పాత్ర:** సంప్రదాయాలు, సంస్కతికి నిదర్శనమైన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మే నెల 4 నుంచి డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారి సాగర్‌బాబు తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరం వైశాఖ చిత్త శుద్ధి చవితి బుధవారం రాత్రి 12.23 గంటలకు డొల్లు కత్తిర ప్రారంభం కానున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని మూల విరాట్టుకు పై భాగాన ధారా పాత్ర నెలకొల్పబడుతుందని వివరించారు.ఇదే ప్రత్యేకతరహా అన్నారు. ఈ నెల 4నరెండవ కాలాభిషేకం తరువాత దారా పాత్ర ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 11నుంచి నిజ కత్తెర ప్రారంభమౌతుందన్నారు. ఈ నిజ కత్తెర మే నెల 29 వరకు కొనసాగుతుందన్నారు. 29నఉదయం 7.14గంలకు కత్తెర త్యాగం జరుగుతుం దని ఆలయ ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్‌అంజూరు శ్రీనివాసులు వివరించారు. ఈ సమ యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## మే 13న ఉమ్మడి జిల్లాలో లోక్ అదాలత్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** మే 13న నిర్వహించనున్న లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని అనంతపురం, సత్యసాయిజిల్లా కలెక్టర్లు ఎం.గౌతమి, అరుణ్‌బాబు, ఎస్పీలు కంచి శ్రీనివాస రావు, ఎస్‌వి మాధవ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అండర్ ట్రయల్స్‌గా ఉంటూ జైళ్లలో ఉంటున్న బాధజతుల కేసులకు సంబంధించిన చార్జిషీటు త్వరగా ఫైల్ చేయాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఎస్పీలను కోరారు. ఈ సమావేశంలో అత్యాచారానికి గురైన ఓ బాధితురాలికి పరిహారంగా రూ.7లక్షలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు.

## విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తాం

### కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో :** పెనుకొండ పరిసర ప్రాంతాల్లో విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ అన్నారు. పట్టణంలోని శ్రీపరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో కియా లైబ్రెరీ బ్లాక్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కబ్డాంగ్ లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త అధ్యాయాన్ని నెలకొల్పుతూ కియా లైబ్రెరీ బ్లాక్‌ను ప్రారంభించడం పట్ల కియా ఇండియా ఆనందంగా ఉందన్నారు. ఈ కళాశాలలో చదువుతున్న పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి, కొత్తచెరువు మండలాల్లోని 83 గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఈ సదుపాయం లెర్నింగ్ హబ్‌గా మారనుందన్నారు.

కియా లైబ్రేరీ బ్లాక్ అనేక కార్యక్రమాల ద్వారా పొరుగు ప్రాంతాలను మెరుగు పర్చడంలో మా అంకితభావానికి నిదర్శనమన్నారు. సమాజంలోని అన్ని విధాలుగా సహాయం చేయడానికి సిఎస్ఆర్ కార్యకలాపాలను కొనసాగిస్తామని ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో కియా లైబ్రేరీ బ్లాక్ ప్రారం భోత్సవం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ డిజిటల్ లైబ్రేరీ ద్వారా విద్యార్థులు మ రింతగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో కియా ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం పబ్లిక్ నోటీసు

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్: ముంబై - పూణే రోడ్, అకుర్డి, పూణే – 411035**

సంబంధిత ఋణగ్రహీతలకు మరియు సాధారణ పజలకు BFL ద్వారా తెలియజేయబడునది ఏమనగా, పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఋణం తీర్చవలసిన సమయానికి ఋణగ్రహీతలు ఆ ఋణానికి సంబంధించి తీర్చవలసిన ఋణాన్ని తీర్చకపోవడం వల్ల లేదా అవసరమైన మార్జిన్ అందించాలేకపోవడం వల్ల ఋణం తీసుకొనే సమయంలో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు "యథాతథంగా" వేలం వేయబడతాయి. బిడ్డర్‌లు క్రి ఈ కింది నిబంధనలకు కట్టుబడి ఉండాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ఈ పబ్లిక్ నోటీసు (లోన్, ఆభరణాలు, స్థూల బరువు, స్థలం, వేలం తేదీ) యొక్క పూర్తి వివరాలను యాక్సెస్ చేయడానికి ఈ పక్కన ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయండి

(b) ఈ పబ్లిక్ వేలానికి సంబంధించిన పూర్తి బిడ్డర్ నిబంధనలను, షరతులను ("T&CS") చదవడానికి, ఈ వెబ్‌లింక్‌ను యాక్సెస్ చేయండి - https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf;

(c) షరతులను అర్థం చేసుకోవడానికి వేలం తేదీకి ముందు లేదా ముందు ఫ్రండ్ టాన్స్‌ఫర్ (NEFT/RTGS) ద్వారా 25,000/- ఆర్నెస్ట్ మనీ డిపాజిట్ పంపించాలి.

(d) ఉదయం 10 గంటలకు వేలం జరిగే వేదిక వద్ద స్వయంగా హాజరు కావాలి;

(e) వేలం జరిగే వేదిక వద్దకు చెల్లుబాటయ్యే ఐడి కార్డ్ లేదా పాన్ కార్డ్ తీసుకువెళ్ళాలి

నన్ను స్కాన్ చేయండి

వేలం జరిగే వేదిక మరియు తేదీలో ఏదైనా మార్పు ఉంటే, వేలం క్రేందంలో తెలుస్తుంది. పైన పేర్కొన్న నిబంధనలకు మీ బిడ్ సమర్పణ డీమ్డ్ యాక్సెప్టెన్స్ గా పరిగణించబడుతుంది. పబ్లిక్ వ్రేలం విక్రయాన్ని నిలిపివేసినా లేదా రద్దు చేసిన సందర్భంలో, BFL మే, ఋణగ్రహీత (లు) అక్కడే ఉన్న సందర్భంలో కూడా ఆభరణాలను వేలం ద్వారా విక్రయించే హక్కును కలిగి ఉంటుంది. ఏవైనా విచారణల కోసం, మీరు ఈ ఇమెయిల్ ID వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు – gold.auction@bajajfinserv.in

అడోని (12-05-23): P4J4GOL4040674, 4193165, 4052129 అక్కయ్యపాలెం GI (12-05-23): PI90GOL3957149, 4102584, 4055262, 4161504, 3836480, 4160844, 3900034 అమలాపురం (12-05-23): P5T2GOL4029591, 4170208, 4010180, 4144423, 4136424, 4144481, 4046605, 4028978, 4036914, 4036674, 4039339, 4043300, 4043552, 4020661 అనకాపల్లి (12-05-23): P570GOL4036382, 3957725, 3957605, 3964427, 4139675, 4124652, 4124567, 4105601, 3870771, 4036430, 4009817, 4010003, 4010167, 4122038, 4052388, 4052285, 4036116, 4036149, 4171745, 3901115 అనంతపూర్ (12-05-23): P567GOL4060204, 4060105, 3965140, 4046470, 4078574, 4106473 భీమవరం (12-05-23): P519GOL4109972 చీరలు (12-05-23): P6R9GOL4032149, 3928269, 3857854, 3929011, 4195136, 4144082, 3965326, 3965223, 4022984, 4043353, 4177479, 4060866, 4192690, 4061026, 3877223, 3877116, 4010121, 4086864, 4086906 కడపా (12-05-23): P583GOL4112893, 4036342 డాబాగార్డెన్స్ GL (12-05-23): PI55GOL4113914, 4135721 ధర్మవరం (12-05-23): P6Z7GOL4040020 ద్వారకా నగర్ GL (12-05-23): PI52GOL4090673, 4130516, 4029886, 4110786, 4114766, 4191847, 4102757, 4037122, 4151669, 4131429, 4007410, 4160912 ఏలూరు (12-05-23): P566GOL4044084, 4143669, 4051991, 4036611, 4036633, 4121981, 4121926, 4027620, 4170710 గిద్దలూరు (12-05-23): PU35GOL4036126 గుడివాడ (12-05-23): P563GOL4103503, 4177030, 4144184, 4061447, 4136199, 4145314, 4013779, 4136680, 4136750, 4044574, 4045032, 4144541, 4121566, 4043198, 4036294, 4037080, 4037119 గూడూరు (13-05-23): P5N7GOL4125132, 4130383, 4124962, 3929997, 3929906, 3929857, 4067770 గుంటూరు (13-05-23): P443GOL4105092, 4105205, 4152194, 4038722 HB కాలనీ GL (13-05-23): PI58GOL3861334, 4063476, 4193042, 4113780 హిందూపూర్ (13-05-23): P4J6GOL4192998, 4137114, 4027978 జంగారెడ్డిగూడెం (13-05-23): PU29GOL4078628, 4079049, 4129077, 4146762, 4110801, 4043467, 4136662, 4171932, 4170410, 4170348, 4170237, 4177982 కాకినాడ (13-05-23): P469GOL4110395, 4172423, 4172353, 3914837, 3914853, 4186500, 4122931 కంచర పాలెం GL (13-05-23): PI54GOL4001717, 4155077, 4097878, 4147157, 4088619, 3900108 కావలి (13-05-23): P6L6GOL4036870, 4037013, 4053779, 4053945, 4070150, 4095278 కొత్తపేట గుంటూరు (13-05-23): P73FGOL4087661, 4046883, 4153142, 4003296, 4110199, 4020830, 4045155 కూర్మన్నపాలెం GL (13-05-23): PI57GOL3862145, 4022626, 4131741, 3874513, 3848086, 4056236, 4091075, 4090967, 4083561, 4083722, 4083128, 4184988, 4185052, 4160942, 4112176, 4158479, 3849004, 4103345, 3899007, 4160039, 4145514, 4124692, 4139749, 3934880, 4000074, 4122533, 3927989 కర్నూలు (13-05-23): P482GOL4139130, 4139174, 4177721, 4028493, 4139087, 4139057, 4138972, 3878452, 4106193, 4088093, 4027611, 3915634, 4009470, 4139015, 3919675, 4087284, 4046218, 4006725, 4006802 మచిలీపట్నం (13-05-23): P5L7GOL4165460 మదనపల్లె (13-05-23): P6Q8GOL4014910, 4086810, 4086786 మధురవాడ GL (15-05-23): PI93GOL4154500, 3307668, 4090564, 4194936, 4195007, 4185113, 4010123, 4113879, 3940733, 4110699 మార్కాపూర్ (15-05-23): PW03GOL4044034, 4028101, 3890258, 3890214, 4053056, 4185393, 4143852, 4145327, 4081614 మర్రిపాలెం GL (15-05-23): PI94GOL4194835, 4053498, 4110570 నంద్యాల (15-05-23): P4J5GOL4138869, 4052117, 4103714, 4103654, 4103836, 4154174 నరసరావుపేట (15-05-23): P6W7GOL4177822, 4145254, 4145142, 3993876 నెల్లూరు (15-05-23): P468GOL4145037, 4107019, 3871161, 4192639, 4192682, 4192967, 3952476, 3952550, 3952571, 3952632, 4078558, 4043724, 4053084, 3899542, 4192139, 4112550, 3949417, 4139576, 4159549, 4159736, 4110131, 4110143, 3951234, 4003913, 4015750, 4015682, 4110196, 4162218, 3848217 నెల్లూరు GI (15-05-23): P19IGOL4052286, 4052372, 4052515, 4052559, 4052447, 4052219, 4121727, 3877685, 3871349, 3882694, 3935469, 3935600, 3935556, 3935415, 3935489, 4091254, 4103284, 3950861, 4153697, 3913876, 4111730, 3907262, 3907467, 3844124, 3948373, 3950942, 3964348, 3964256, 4071067, 4138297, 4054392, 3965215, 4098408, 3979893, 4105799 కొత్త గాజువాక GL (15-05-23): PI53GOL4083133, 4146719, 4158627, 4007386, 4172538, 4082861, 4089372, 4166807, 4166616, 4166698, 4166767, 4166889, 4095380, 4067692, 4187596 పాతది గాజువాక GL (15-05-23): PB47GOL4144035, 4009309, 4009736, 4124738, 4184671, 4110082, 4144244, 4111921, 4137666 ఒంగోలు (15-05-23): P564GOL4132074, 4153586, 4161684, 4187263, 4187328, 4110459, 4110463, 4165421, 4020785, 4177857, 4002098 పాలకొల్లు (15-05-23): P6Y1GOL4192581 పెదవాల్తైర్ GL (15-05-23): PI56GOL4186750 పెందుర్తి GL (16-05-23): PI92GOL3863745, 3901348, 4158761, 3928024, 4069691, 4032470, 4030295, 4135737, 4165207, 3480671, 4045755, 3999785, 4102460, 4177206, 4061166, 4128822, 4059978, 4022440, 4081692, 4097715, 4071142, 4154575, 3836890, 4105645, 4099077, 4045256, 3868021, 4082890, 4001316, 3848317 పిడుగురాళ్ల (16-05-23): PT59GOL4029120, 3867887 పీలేరు (16-05-23): P6U9GOL4121233, 3985920, 3959935 ప్రొద్దుటూరు (16-05-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (16-05-23): PW04GOL3707820, 4078290, 3951543, 3948650, 3858083, 3958794 రాజమండ్రి (16-05-23): P467GOL4088613, 4060997, 4154403, 4139324, 4147470, 4032925, 3856472, 4130343, 4040422, 4063230 రాజం (16-05-23): PU36GOL4180310, 4051088, 4078571 రవీంద్ర నగర్ GL (16-05-23): PI95GOL4129185, 4138896, 4006971, 4173400, 4129544, 3899262 రాయచోటి (16-05-23): P6Y3GOL3912759, 4096081, 4095959, 3830950, 4008238, 4008323, 3831329, 4196228, 3980592, 3980690, 4169985, 4031155, 3964236, 3830741, 4114331 శ్రీకాకుళం (16-05-23): P525GOL4170436, 4122505, 4122425, 4170487, 4170325 శ్రీకాళహస్తి (16-05-23): PX96GOL4135608, 3914375, 3971951 శృంగవరపు కోట (16-05-23): P25WGOL3958943, 4043711, 4078435, 4016236, 4171836, 4112310, 4090147, 4137300, 4114578, 4137478 సూళ్లూరుపేట (16-05-23): PT47GOL3862375, 4159068, 3914634, 3836644, 3890423, 4177041, 4152091, 4082971, 4192874, 3981981 తాడేపల్లిగూడెం (17-05-23): P6I5GOL4161778 తాడిపత్రి (17-05-23): P6F5GOL4129074, 4129699, 3964097 తణుకు (17-05-23): P6I4GOL4131921, 3897439, 4143730, 4001356, 4123330, 4122228, 4123096, 4152442, 3982303, 4185598, 3844317, 3981720, 3981836, 4098226, 3845505, 3966127, 3966240, 3966019, 4062851, 3956831, 3956667, 3951172, 4110189 తెనాలి (17-05-23): P5L0GOL3829448, 4131571, 4171710, 3979307 తిరుపతి (17-05-23): P442GOL4138561, 4138366, 4139065, 4139241, 4138641, 4138685, 3981550, 4139034, 4137714, 4180539, 3899583, 3899353, 3963439, 4138809, 3854993, 3963991, 3963964, 4154275, 4062792, 3989575, 4079471, 4031072, 4130798, 4121065, 4095674, 4135585, 3978428, 3957526, 4071618, 3980747, 3982702, 3967111, 3972037, 3971932, 3935662, 3973721, 3973563, 3973861, 4044682, 4170794, 4082644, 3982533, 3974640, 3974757, 3971456, 4146465 తుని (17-05-23): P6I3GOL4122846, 4122706, 4130876, 4131051, 4136658 విజయవాడ (17-05-23): P409GOL4123710, 4124785, 4110286, 4139615, 4020660, 4081089, 4139716, 4138830, 4139778, 4139740, 4078535, 3959384, 3904629, 3904621, 3966781, 4031341, 3913115, 4138864, 4171951, 4122597, 4061642, 3967349, 3967037, 3967104, 4028779, 4131551, 4131568, 4137196, 3855064, 3935136, 3935003, 4029054, 4029093 విజయవాడ అడిషనల్ (17-05-23): PA76GOL4046105, 4130299, 4124714, 4124781, 4178410, 4147909, 4147876, 4068468, 4144916 వైజాగ్ (17-05-23): P408GOL4078619, 4043957, 4104392, 4158981, 4002037, 3980569, 3849360, 4112639, 4146578, 4021526, 4146905, 4080360, 4061991, 3843755, 4129956, 4029681, 4106880, 4061683, 4044756, 4160695, 4020499, 4195072, 4037152 వైజాగ్ గోపాలపట్నం GL (17-05-23): PB91GOL3985237, 4032758, 4110114, 4070006, 4194824, 4054152, 4054892, 4043563, 4017137, 4110144, 4120762, 4046054, 4043623, 4172129, 4098063, 4089540, 3645979, 4144500, 4070501, 4194688, 4014228, 4051490 విజయనగరం (17-05-23): P470GOL3932839, 4106816, 3924587, 3933095, 3933237, 3705484, 3978936, 4082405, 4082511, 4099026, 4195867, 4196080, 4160326, 4187753, 4170150, 3924659, 4173121, 4173200, 3885548, 3899410, 3898970, 4138061, 4064081, 3673016

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను నేర్పుతుంది.
-జార్జి బెర్నార్డ్ షా

# ఆరోగ్యాన్ని కాటువేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగునీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుండి వృద్ధులవరకు సేవించే పాలల్లోకల్తీ. అదీఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగామారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లోకల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్న, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి కల్తీకి అవినాభావ సంబంధఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలోకల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేక పోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవజీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటిరసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైనపాలు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. అయితే ప్రపంచ దేశాల్లో అక్కడక్కడ పాలల్లో కల్తీ బయటపడితే పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. చేసినవారిపై తిరుగులేని శిక్షలు వేస్తున్నారు. ప్రపంచ పాలవ్యాపారాన్నే శాసించే న్యూజిలాండ్ దేశపు ప్రధాన కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెరపోయారు. ఆ దేశ ప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించ గలిగింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసార్లు కల్తీ పాలు బయటపడినా నిర్దిష్టమైన చర్యలులేవనే చెప్పొచ్చు. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించేపాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రత ప్రమాణ మండలి ఏనాడోవెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలునిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై ఏం చేస్తున్నారని పాలకులను నిగ్గతీసి అడిగింది. ఈ దుర్ఘాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడాఉన్నాయి. వాస్తవంగా చూస్తే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్ఫైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేసేందుకు కల్తీపాలను మార్కెట్లోకి తెస్తున్నారు. ముఖ్యంగా హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీపాలను కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు అధికారులకు చిక్కారు. ఒకపాల వ్యాపారిపై ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేస్తున్న కృత్రిమ పాలను కనుగొన్నారు. ఇక గ్రామాల నుంచి వచ్చేపాల అమ్మకందారులు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లుఅంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతుందో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు ఆ పాడిపశువులనుఅమ్ముకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉందంటే గతంలో గ్రామాల నుంచి నగరాలకు పాలు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల నుంచే గ్రామాలకు ప్యాకెట్ పాలు వెళ్తున్నాయంటే పాల ఉత్పత్తి ఎంతగా పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. పాడిపశువుల నిర్వహణ ఆర్థికభారంగా మారి వాటిని వదిలించుకునే రైతులసంఖ్య పెరిగిపోతున్నది. గ్రామాల్లోని చిన్నపాటి డెయిరీలు మూతవేసే బాట పడుతున్నాయి. ఖర్చులకు తగినట్లుగా పాలధరగిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. పెద్ద డెయిరీల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఒకనాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశవ్యాప్తంగా పేరున్న విజయ్‌డెయిరీ ఇప్పుడు ఏదో నామమాత్రంగా నడుస్తూ ఉనికిని కాపాడుకుంటున్నది. ఇప్పటికైనా పాలకులు పాడిరైతుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పాడిపరిశ్రమఅభివృద్ధికిచేయూతనివ్వాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింత పెరిగి కల్తీ సామ్రాట్లు విజృంభించి ప్రజారోగ్యాన్ని కాటువేసే ప్రమాదముంది.

అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.



మార్టిన్ లూథర్ కింగ్

ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

# రైతు బతుకుతో రాజకీయ క్రీడలెన్నాళ్లు?

**అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి.**

డామెర్ల సాయిబాబు

'ఉత్తమ్ ఖేతి, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగ్' అన్నారు వెనుకటికి పెద్దలు. ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండూ పనులు చేతకాని వాడిని ఉద్యోగానికి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరోదారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్య్రం సాధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంపూని వరుణుడు దెబ్బ మీదదెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఫిబ్రవరి, మార్చిల్లో వర్షాలు ఏమిటి? అకాల వర్షాలతో వేల కోట్ల రూపాయల పంటలు దెబ్బతినడం ఏమిటి? కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టికాలాలు, అందుకనుగుణంగా సాగుచేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగ్గట్టుగా తయారుచేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇటీవల కాలంలో ఫిబ్రవరి నెలలోనే వర్షాలు ఆరంభంకావడం రైతాంగానికి సరికొత్త అనుభవాన్ని కలిగిస్తున్నాయి. గతవారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లతో కోట్లాది రూపాయల విలువైన అన్నదాతల కష్టం వర్షార్పణం అయింది. రైతులు రాత్రనక పగలనక నెలలతరబడి శ్రమించి పండించిన పంట చేతికి అందకుండాపోయింది. పొలాల్లో వరి పంట నీటమునిగి కొందరు, పంట నూర్పిడి పూర్తి చేసుకొని మార్కెట్లో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన మరికొందరు వద్ద తడిసి ముద్దయి నీటిపాలైపోతే ఆ రైతుల వేదన వర్ణనాతీతంగా ఉంది. వాస్తవంగా ఫిబ్రవరిలో పూతదశలోనే పడిన వర్షాలకు చాలావరకు పూతరాలిపోయింది. ఇప్పుడు ఈ వడగండ్ల వానలతో కాయలే కాదు కొన్ని ప్రాంతాల్లో ఆకులుకూడా లేకుండా చెట్లు మిగిలాయి. మొత్తం మీద మరో వారం పదిరోజుల్లో చేతికి అందివస్తుందన్న పంటలు అకాల వర్షాలతో తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అంతుచిక్కక ఆందోళనతో కుదేలైపోతున్నారు. ఇంకొకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి రైతుల పట్ల ఎంతో ఆవేదనతో స్పందించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలరూపాయలు నష్టపరిహారాన్ని ప్రకటించారు. మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆయాప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన అన్నదాతలను ఓదార్చుతున్నారు. అండగా ఉంటాం, ధైర్యం కోల్పోవద్దని ఓదార్చుతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా రైతులకు నమ్మకం కలగడం లేదు. ఇక ఎంతమంది మంత్రులు వచ్చినా ఎన్ని బృందాలు వచ్చినా చూసిపోయేవారే తప్ప తమను ఆదుకునేవారు లేరని నష్టాలబారిన పడిన రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు ఇలాంటి అనుభవాలు ఎదురైనాయంటున్నారు. కొన్ని సందర్భాల్లో సహాయం అందించినా నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది గోరంత అనేది వారివాదన. ఎన్ని రాయితీలిస్తున్నట్లు ప్రకటించినా మరెంతో చేస్తున్నామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరు నేతలు ఆలోచించాల్సిన విషయమిది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం కొంతలో కొంత రైతులకు ఊరట కలిగిస్తుంది. అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులకు పెట్టుబడి కింద ఇస్తున్న ఆర్థిక సహాయంఅంతో ఇంతో చేయూతనిస్తున్నది. రైతులకునేరుగా అందే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరంఉంది. వరదలు, కరవులు లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా అందులో అవేవీ రైతులకు నేరుగా చేయూతనివ్వడం లేదు.

## ఒక్క మాట

ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో ఏమో కానీ రైతుల పాలిటి శాపంగా పరిణమిస్తున్నది. కూలీల కొరత తీవ్రరూపం దాల్చింది. కూలీలు దొరకక, దొరికినా వారు డిమాండ్ చేసిన రేట్లు చెల్లించలేక 'కాడి కిందపెట్టిన రైతులెందరో ఉన్నారు. ఎవరు అడగని జనాకర్షణ పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయి. ఇందుకు కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఆ పథకాలు కావాలని ఎవరూ అడగలేదు. ఉద్యమించలేదు. ప్రభుత్వాలే తమంతటతామే ప్రకటించి అమలు చేస్తున్నారు. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. రైతుల విషయంలో ఆ శ్రద్ధ చూపకపోడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ముఖ్యంగా కేంద్రపెద్దలు రైతుల విషయంలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విమర్శలు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పిడికెడు మంది లక్ష్మీపుత్రుల విషయంలో చూపే ఆసక్తి, శ్రద్ధలో పదోవంతు కూడా కోట్లాది మంది రైతుల విషయంలో చూపలేకపోవడం బాధాకరం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పెద్దలు ఐదేళ్లు దాటిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పెట్టుబడి రెండింతలు పెంచారు. మరొకపక్క వ్యవసాయానికి మూలమైన నకిలీ, నాసిరకం విత్తనాల సరఫరాను నిరోధించేందుకు, పటిష్టమైన చట్టం తీసుకురావాలనే రైతుల విజ్ఞప్తులను ఏనాడో అటకెక్కించారు. మొత్తం మీద ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటి మానవుడు చేస్తున్న దగా కారణంగానే రైతులకు ఈపరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. ప్రభుత్వ వైఫల్యాలను స్వామినాథన్ కమిషన్ ఏనాడో ఎండకట్టింది. నిజమైన భారతదేశంగ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్య్రఫలాలు అందినట్లు అవుతుందని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి మన ఆర్థిక విధానాల రూపకల్పనచేస్తేనే వాస్తవికమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. వ్యవసాయరంగంపై చిన్నచూపు చూడడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త వంగడాలతో దిగుబడులు పెంచుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకొంటూ పురోభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి రెండు మూడు దశాబ్దాల నాటి కాలం చెల్లిన వంగడాలతో కాలం గడుపుతున్నాం. మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలు లేవు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో మెలుకువలు కనిపెట్టలేదు, కనిపెట్టినా అధికశాతం రైతులకు వాటి పట్ల అవగాహన కల్పించడంలేదు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణలేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు, శీతలగిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు ఏ ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాగం లేదు. ఇక పంటల బీమాపథకం ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి ఎన్నోలోపాలతో మన దేశంలో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. ఇలా ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న అన్నదాతలకు ఈ అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి. ఆ కోణంలో ఎన్నో మాటలు, హామీలు ఎంతోకాలంగా ఇస్తున్నారు. కానీ అవి ఆచరణ రూపం ఎప్పుడు దాలుస్తాయో ఏమో. ఆరున్నర దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా... అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ పల్లెటూళ్లల్లో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయని అరిచేవాళ్లు ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు. పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు నీవేదిక్కని ఒత్తురు పదవోయ్ రోజులు మారాయి అంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆరోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ●

# కేంద్ర విధానాలతో కుంటుపడుతున్న పారిశ్రామిక రంగం!

మోటె చిరంజీవి

కరోనా సంక్షోభం ముగిసి రెండేళ్లు అవుతున్నా గాని దేశంలో పారిశ్రామిక రంగం అభి వృద్ధికి నోచుకోలేక బలహీనంగా నడుస్తున్నది. 2021 అక్టోబరుతో చూస్తే 2022 అక్టోబరులో పారిశ్రా మికోత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతం లోకి జారుకోవడమే ఇందుకు నిదర్శనం. నిజానికి పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడడానికి కరోనా లాక్‌డౌన్ కారణం అని అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రం పారిశ్రామిక విధానంలో ముందుకు సాగుతున్నది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం టిఎస్ ఐపాస్‌ను ఏర్పాటుచేసి యువ వ్యాపారులను ప్రోత్సహిస్తుంది. 2011-2012 నుంచి 2019-2020 మధ్య పారిశ్రామికోత్పత్తి సూచి ప్రకారం సగటు వార్షిక పెరుగుదల 3.2శాతం. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే చాలా తక్కువ అని చెప్పొచ్చు. 1956 ఆధారిత సూచి ప్రకారం పారిశ్రామికోత్పత్తి యేటా ఏడు శాతం కంటే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇక 2004-2005 నుండి 2014-2015 మధ్య కూడా సగటు వార్షిక వృద్ధి రేటు 5.87శాతం నమోదయింది. కానీ ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడిందని, దీనికే కేంద్రంలోని బిజెపి ఆర్థిక విధానాలే కారణంగా చెప్పవచ్చని ఆర్థిక రంగ నిపు ణులు చెబుతున్నారు. పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత చిన్న, మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి దిగుమతులు పెరగడం కారణాలుగా చెప్పవచ్చు. పెరుగుతున్న ఆర్థిక అసమానతల వల్ల మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణంగా తెలుస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తిని విశ్లేషిస్తే మూలధన వస్తువులు వినియోగ వస్తువులుగా చెప్పుకోవచ్చు. రెండు కేటగిరిల్లో వినియోగ వస్తువుల సూచిక 2011-2012 సగటు కంటే గణనీయంగా తగ్గింది. అలాగే ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతూ ఉండడం కూడా పరిస్థితులను దిగజార్చుతున్నది. ఇక నిర్మాణ ఉత్పత్తి, సేవా రంగాలు కూడా మంద గిస్తుండడంతో లక్షలమంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షలకు పైగా ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది అర్హులైన జనాభాకు 16మంది మాత్రమే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నారు. 85కోట్ల శ్రామిక వర్గంలో 93 శాతం ఉద్యోగులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2016లో నోట్ల రద్దు కూడా ఒక పెద్ద సమస్యగా చెప్పవచ్చు. మోడీ సర్కారు నిర్ణయం సమాజంలో పెద్ద అలజడిని రేపింది. నోట్లరద్దుతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులు కుదేలవుతున్నారు. అలాగే జిఎస్టీ కూడా దెబ్బ తీసింది. మరోవైపు బడా వ్యాపారులు దీన్నే అదునుగా చేసుకొని విపరీతంగా లాభం గడిస్తున్నారు. నరేంద్రమోడీ దేశంలో పారిశ్రామికాభివృద్ధి కోసం మేకిన్‌ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించి నిర్దేశించుకున్న లక్ష్యాలు మాత్రం ఉత్తమాటలే అయ్యాయి. పాలకుల విధానాలే కారణం అన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నప్పుడు ఆశ్రిత పక్షపాతంతో కొంత మంది కార్పొరేట్లకు పన్ను రాయితీలు, ఉద్దీపనలు, రుణమాఫీలు కల్పించడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది తప్ప దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పుంజుకోలేదు. దీంతో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు సేకరించాలన్న తపనలో పదోవంతు జిడిపి బలోపేతం చేయాలని కేంద్రానికి ఉన్నా భారత్ వృద్ధిపథంలో నడిచేది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపాదన అమ్మేస్తూ దేశాన్ని పేదరికంలోకి నడుపుతున్నారని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో గడిచిన 8 ఏళ్లలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమాచారం కేంద్ర ప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ నివేదిక బయటపెట్టింది. మరోవైపు గడచిన ఎనిమిది ఏళ్లలో నిత్యావసర ధరలు ఏకంగా 300శాతం పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం పడింది. గృహోపకరణాలు ఇతరత్రా వస్తువుల కొనుగోలు తగ్గడంతో డిమాండ్ క్షీణించి పారిశ్రామిక అభివృద్ధి ఇదే ప్రధానమైనదని పరిశ్రమల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

# ఆధిపత్యపోరులో సతమతమవుతున్న సూడాన్



పిన్నింటి బాలాజీరావు

సూడాన్‌లో సైన్యం, పారామిలటరీ బలగాలమధ్య జరుగుతున్న పోరు ఉధృతంగా సాగుతోంది. సుడాన్‌లో అంతర్యుద్ధంతో ప్రపంచమే ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితులు దాపురించాయి. సాయుధ బలగాలు సెంట్రల్ పబ్లిక్ ల్యాబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆ ల్యాబ్‌లో పోలియో, మీజిల్స్ సహా ఎన్నో రకరకాల వ్యాధులకు సంబంధించిన నమూనాలున్నాయి. జరగకూడనిది ఏదైనా జరిగి బయటకు లీక్ అయితే జీవ వినాశనానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఆహారం, నీరు, నిత్యావసరాలు కరవై ప్రజలు అలమటిస్తున్నారు. ప్రాణభయంతో ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సూడాన్‌లో ఎక్కడ చూసినా బీతావాతా దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆర్మీ, పారామిలిటరీ మధ్య జరుగుతున్న ఫైటింగ్‌లో వందలాది సాధారణ పౌరులు మరణించారు. చాలామంది మృతదేహాలు రోడ్లపైనే పడి ఉన్నాయి. కొద్ది రోజులుగా సూడాన్‌లో తుపాకుల మోత మోగుతోంది. రెండు వర్గాలుగా విడిపోయిన సైనిక కమాండర్లు అధికారం కోసం ఒకరి మీద మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఏప్రిల్15న తాజా ఘర్షణలు మొదలయ్యాయి. దేశ రాజధాని ఖార్తుమ్‌తోపాటు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ సాధారణ మిలిటరీ, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ అని పిలిచే పారామిలిటరీ బలగాల మధ్య ఆధిపత్యం కోసం పోరాటం నడుస్తోంది. 2021లో సూడాన్ సైన్యం తిరుగుబాటు చేసింది. నాటి నుంచి అక్కడ సైనిక ప్రభుత్వమే పాలన సాగిస్తోంది. సూడాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్ కనుసన్నలలో మిలిటరీ కౌన్సిల్ నడుస్తోంది. సూడాన్‌కు ఒకరకంగా ఆయనే దేశాధినేత. ఇప్పుడు సైన్యంలోని మరొక టాప్ కమాండర్ జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దాగలూ తిరుగుబాటు చేశారు. ఆయననుఅందరూ హమేటీ అని పిలుస్తుంటారు. దేశంలో అత్యంత బలమైనదిగా చెప్పే ఆర్‌ఎస్‌ఎఫ్ బలగాలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, హమేటీల మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. సూడాన్ ఆరోగ్యవ్యవస్థ దెబ్బ తింటోందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్ నుండి



భారీగా వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. వేలాది మంది సరిహద్దు దేశాలైన చాడ్, సౌత్ సూడాన్‌లకు వలసపోతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 20వేలమంది సూడాన్ పౌరులు సరిహద్దుల్లోని చాడ్‌కు శరణార్థులుగా వెళ్లినట్లు తెలిపిన ఐరాస సూడాన్‌లోని నాలుగువేల మంది సౌత్ సూడాన్ ప్రజలు తిరిగి తమ స్వదేశం వెళ్లినట్టు వివరించింది. ఈ సంఖ్యభారీగా పెరుగుతుందని తెలిపింది. ఇప్పటివరకు సూడాన్‌లో 8 లక్షల మంది సౌత్ సూడాన్ ప్రజలు ఉన్నట్లు ఐరాస వెల్లడించింది. ఈ క్రమంలో సౌత్ సూడాన్ నుంచి వెళ్లి సూడాన్‌లో బతుకుతున్న తమ పౌరులను స్వదేశం తీసుకొచ్చేందుకు ఆ దేశం ప్రణాళికలు రచిస్తోందని ఐరాస పేర్కొంది. సూడాన్ దేశం గురించి ఇప్పుడు ప్రపంచమంతా మాట్లాడుకుంటోంది. సూడాన్ అనేది ఆఫ్రికా ఖండంలోని ఒకదేశం. ఈజిప్టుకు దక్షిణాన ఉండే ఈ దేశం జనాభా సుమారు 4.79 కోట్లు. ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో సూడాన్ కూడా ఒకటి. సూడాన్‌లో మెజార్టీ ప్రజలు ముస్లింలే. ఆ దేశంలోని 4.60 కోట్లమంది ఏడాదికి సగటున రూ. 61వేలు మాత్రమే సంపాదిస్తారు. అంటే సగటు రోజువారీ సంపాదన రూ.167. యుద్ధం పేరు వింటేనే చాలు ప్రపంచ దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. 1914 నాటి మొదటి ప్రపంచ యుద్ధం మొదలు నేటివరకు జరిగిన, జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. జీవన భృతి కోసం సూడాన్ దేశానికి వెళ్లిన భారతీయులు చాలా మంది ఆ దేశంలో చిక్కుపడి ఉన్నారు. వారి క్షేమాన్ని గూర్చి ఇక్కడ వేల కుటుంబాలు బెంబేలు పడుతున్నాయి. స్వదేశానికి ప్రాణాలతో తిరిగి వెళతామా అని ఒకటే భయం. అలాంటి స్వదేశ వాసులకు అండగా ఉంటున్నాయి భారతీయ సైనిక దళాలు. ఆ దేశంలో చిక్కుకున్న భారతీయులను ప్రత్యేక విమానాలు, రక్షణ శాఖకు చెందిన నౌకల ద్వారా స్వదేశానికి తరలిస్తున్న భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పేరు ఆపరేషన్ కావేరి. సూడాన్ నుంచి సురక్షితంగా బయటపడ్డ భారతీయులు అక్కడ తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. సూడాన్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కట్టుబట్టలతో దేశాన్ని వీడామని, మళ్లీ ఆ దేశానికి వెళ్లే ప్రసక్తే లేదని కూడా తేల్చి చెప్పారు. ఇరుగు పొరుగు ఇళ్లపై బాంబుదాడులు, గాల్లో మిస్సైళ్లు ఎగురుతున్న దృశ్యాలు, గన్నుతో బెదిరిస్తూ అమాయకులను దోపిడీ చేస్తున్న ఘటనలను ప్రత్యక్షంగా చూశామని చెప్పొకొచ్చారు. సూడాన్‌లోని భారతీయులందరూ దాదాపుగా తమకు ఇవే అనుభవాలు ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. అక్కడ సుమారు నాలుగువేల మంది భారతీయులు ఉంటారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 1100 మంది భారతీయులను కేంద్రం తరలించింది. ●

# ప్రజావాక్కు

## అన్నదాతలను ఆదుకోవాలి

రాష్ట్రంలో మంగళవారం రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో కొన్ని వేల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. కల్లాల్లోని ధాన్యం వాన నీటిలో కొట్టుకుపోయింది. ఈఅకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. కూరగాయలు, పండ్లు, తదితర పంటల కర్షకులకు వడగండ్ల వాన కన్నీటిని మిగిల్చింది. దాదాపు లక్షల ఎకరాల్లో నష్టంజరిగింది. ఇలాంటి తరుణంలో అన్నదాతకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 10వేల ఆర్థిక సాయం అందిస్తామని రైతులను మంత్రి హరీష్‌రావు ఓదార్చారు. సర్కారు ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం సరైన సమయంలో అందించాలి. పరిహారంతక్షణం వారిఖాతాల్లో జమయ్యేలా లేదా చేతికి అందేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలి. ఇందులో సర్వేలో పేరుతో జాప్యం జరగకుండా చూడాలి. ఏదేమైనా ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకొని ఆదరించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలి

ఉద్యోగులు, పింఛనుదారులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాన్ని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ట్రస్టులేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపిస్తోంది. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తాము ఒక శాతం వరకూ వాటా చెల్లిస్తామనిచాన్నాళ్లుగా ఉద్యోగస్తులు ప్రభుత్వానికి విన్నవిస్తూ వస్తున్నారు. తాజా బడ్జెట్‌లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ట్రస్టు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలంగాణప్రభుత్వంప్రకటించింది. ఇందులో ఉద్యోగులను భాగస్వాములను చేసి విధి విధానాలను వెంటనే ఖరారు చేయాలి. అన్ని వ్యాధులకు నగదు రహిత చికిత్స వెంటనే అందించాలి.

- బాలాజీ, హనుమకొండ

## జనగణన సర్వే నిర్వహించాలి

దేశంలోబిసి జనగణన సర్వేనిర్వహించాలి. ఎవరికుల జనాభాలెక్కల ప్రకారం వారు హక్కులు పొందటమే ప్రజాస్వామిక సామాజిక న్యాయం. ఇది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన కూడా. దేశంలో బిసి జనాభా 70కోట్లు. మొత్తం జనాభాలో ఇది 56శాతం. 90ఏళ్ల నాటి డేటా ఆధారంగానేఇప్పటికీ అవే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. దీంతో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వాలు వెంటనే సర్వే నిర్వహించాలి.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

## నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు విద్యార్థులు, మహిళలను బలవంతంగా తరలిస్తున్నారు. మండువేసవిలో ఎండకు తట్టుకోలేక సభ ప్రారంభం కావడంతోనేవారు వెనుదిరగడం, మీడియాలో అవే ప్రసారం కావడం చూస్తున్నాం. ఇలా నిర్బంధంగా తరలించడం వల్ల సాధించిందేమిటి? ఎవరు ఆదేశిస్తున్నారు. ఒక సభ నిర్వహణకు కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు పెడుతున్నారు. ఇందులో కూడా భారీ అవినీతి చోటు చేసుకుంటుంది. అయినా సభకు తీసుకువచ్చిన జనానికి కనీసం మంచి నీరు కూడా ఇవ్వనిదుస్థితి. మరోవైపు సభజరుగుతున్న ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు అనేక ఆంక్షలు పెట్టి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు. ఏమి ఆశించి ఇలా చేస్తున్నారో పాలకులు సమీక్షించుకోవాలి. ఈ అపసవ్యపోకడలతో ప్రజావ్యతిరేకత మరింత పెరగడం తప్ప ప్రయోజనం శూన్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పరిష్కారం చూపాలి!

అయిదు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి పేదల ఇళ్ల స్థలాల కోసం దఖలుపరిచిన భూమికి రైతులకు పరిహారం అందక ముఖ్యమంత్రికి మొర పెట్టుకుందామని రైతులు శ్రీ సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి కాన్వాయికి అడ్డుపడితే వారి మొర ఆలకించకుండా వెళ్లిపోయారు. కనీసం ఆ తర్వాత అయినా జిల్లా కలెక్టర్‌కు సమస్యపరిష్కరించమని అయినాఆదేశించవచ్చు. అదీ జరగలేదు. ప్రజల వద్దకు పాలన అంటారు. ప్రజలే మీ వద్దకు వస్తే మొహంచాటేస్తారా! ఒక్క అమరావతి రైతులేకాదు, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులంతా సంఘటితం అయితేనే పాలకులు దిగి వస్తారు. అప్పుడే తమ సమస్యలకు న్యాయబద్ధ పరిష్కారం దొరుకుతుంది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా


## మిషన్ వాత్సల్య గడువు పెంచాలి

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం గడువు ఏప్రిల్ 30వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉంది. ఈ పథకం కోసం దరకాస్తులు చేసుకోవాలంటే విద్యార్థుల స్టడీకి సంబంధించిన బోనోఫైడ్ సర్టిఫికేట్ అవసరం ఉంది. కానీ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగింది. బ్యాంకు అకౌంటు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు సంబంధిత సర్టిఫికెట్ల కోసం కుల, ఆదాయం, నివాసం, ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు ప్రతిరోజు తిరిగినా సకాలంలో పనులు జరగడం లేదు. కావున మిషన్ వాత్సల్య పథకం గడువును పెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్‌లో సిఎం సభా వేదికకు నిప్పు పెట్టిన ఆదివాసీ సంఘం



**ఇంఫాల్,ఏప్రిల్ 28:** మణిపూర్‌లో నిరసనకారులు ముఖ్యమంత్రి పాల్గొనాల్సిన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన సభా వేదికను దహనం చేశారు. శుక్రవారం చురాచాంద్‌పూర్‌లో సిఎం బీరెన్‌సింగ్ పర్యటించాల్సి ఉండగా..గురువారం రాత్రి అక్కడి సభా వేదికకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దాంతో, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. జనం గుమికూడకుండా 144 సెక్షన్ విధించారు. ఇంటర్‌నెట్ సేవల్ని నిలిపివేశారు. బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తడి నేలలతోపాటు రిజర్వ్ రక్షిత అటవీప్రాంతాలపై సర్వే నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆదివాసీ గిరిజన నాయకుల వేదిక అనే సంస్థ ఈ ఘటనలకు పాల్పడిందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రార్థనా స్థలాలను కూల్చివేస్తోందని గిరిజన నేతలు ఆరోపించారు. శుక్రవారం సిఎం బీరెన్‌సింగ్..చురాచాంద్‌పూర్ జిల్లాలో కొత్తగా నిర్మించిన జిమ్, క్రీడాసదుపాయాల కేంద్రాన్ని ప్రారంభించాల్సి ఉంది. అందుకోసం ఏర్పాటు చేసిన సభావేదికతోపాటు క్రీడాసదుపాయాల కోసం తెచ్చిన క్రీడా పరికరాలు, ఇతర వస్తువులను గిరిజనులు ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఈ ఘటన గురించి తెలియగానే పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

## బీహార్ జెడియు నేత దారుణ హత్య

**పాట్నా, ఏప్రిల్ 28:** బీహార్‌లోని జెడియు సీనియర్‌నాయకుడు కైలాష్‌మహతో హత్యకు గురయ్యారు. ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తు తెలియని దుండగులు ముందురోజు రాత్రి పొద్దుపోయాక ఆయన్ను కాల్చిచంపేసారు. కటిహార్ జిల్లాలో బరారీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయన ఇంటికి సమీపంలో ఈ సంఘటన జరిగింది. 70 ఏళ్ల కైలాష్‌పై దుండగులు అతిసమీపంనుంచి పలుమార్లు కాల్పులుజరిపారు. ఆయన పొట్ట తలలోకి తూటాలు చొచ్చుకుపోయాయి. భూతగాదాయే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, భద్రత కల్పించాలని కైలాష్ కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదులుచేసేవారు. అంతలోనే ఈ హత్యజరగడం గమనార్హం. 70 ఏళ్ల జెడియునేత గత కొంతకాలంగా ప్రాణహాని హెచ్చరికలు అందుకుంటున్నారు. దీనితో పోలీసుల దృష్టికి సైతం తీసుకెళ్లాడు. కైలాష్ హత్యపై కేసునమోదుచేసామని, నిందితులను పట్టుకుంటామని కటిహార్ ఎస్‌డిపిఒ ఓంప్రకాష్ తెలిపారు. నిందితులు ఆయనపై నాలుగైదు రౌండ్లు కాల్పులుజరిపినట్లు చెప్పారు.

## గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ముఖ్తార్ అన్సారికి ఐటి నోటీసు

**లక్నో,ఏప్రిల్ 28:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం మోపుతున్న తరుణంలో వారిని ఆర్థిక మూలాలను మొత్తం కూడా ధ్వంసంచేస్తోంది. అక్రమంగా కూడబెట్టిన సంపదపై ఫోకస్‌పెట్టిన యుపి ప్రభుత్వానికి తోడు ఇప్పుడు ఆదాయపు పన్నుశాఖ కూడా గాంగ్‌స్టర్ రాజకీయ నాయకుడు ముఖ్తార్ అన్సారీకి నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం ముఖ్తార్ బందా జైలులో ఉంటే జైలుకుతీసుకువెళ్లి మరీ నోటీసులు అందచేసారు. 0.207 హెక్టార్ల భూమి 12కోట్లకు ముఖ్తార్ అన్సారి కొనుగోలుచేసారు. గజేశంకర్ మిశ్రాపేరిట రిజిస్ట్రేషన్‌చేసారు. ఈ మిశ్రా అన్సారి కంపెనీలో ఉద్యోగిగా ఉన్నాడు. ఐటిశాఖ ఇందుకు సంబంధించి నోటీసులు జారీచేస్తూ మిశ్రా తో ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలని కోరింది. 23కోట్లపైగా బినామీ ఆస్తులు ముఖ్తార్ అన్సారికి చెందిన వాటిని ఐటిశాఖ గుర్తించింది. మౌజా కపూర్‌పూర్ ప్రాంతంలో ఈ ఆస్తిని రిజిస్టరుచేసినట్లు తేలింది.



రికార్డులు స్కానింగ్‌ద్వారా అధికారులు ఈ భూమి వివరాలను గుర్తించారు. మిశ్రాపేరిట అన్సారి సుప్తా, గీతారాయ్‌లనుంచి ఈ భూమిని 3.71 కోట్లకు కొనుగోలుచేసినట్లు ఉంది. అన్సారి భార్య అప్సన్ అన్సారిపేరిట ఉన్న నిర్మాణ కంపెనీపైనా ఐటిశాఖ ఫోకస్‌పెట్టింది. అన్సారి మామకు 1500 వాటాలు ఉన్నట్లు తేలింది. జెమ్‌షెరీజాకు 3425 షేర్లు, ఆయన కుమారుడు అబ్బాస్ అన్సారికి 19,170 షేర్లు ఉన్నట్లు వెల్లడించింది. కంపెనీ ఇప్పటివరకూ 1.06 కోట్ల రూపాయల రుణాన్ని మిశ్రాపేరిట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణం తీసుకుంది. 90 లక్షల విలువైన స్థిరాస్తిని తనఖాకింద చూపించారు. వీటన్నింటిపై కూడా అన్సారికి సంబంధించి వివరాలుకోరినట్లు ఐటి అధికారులుత ఎలిపారు. అన్సారి ఆతడి భార్యపైనా కేసులు నమోదఅయిన తర్వాత ఐటిశాఖ కూడా దర్యాప్తును ముమ్మరంచేసింది. మనీలాండరింగ్ చట్టంపరిధిలో 2021లోనే అన్సారి, భార్యలపై కేసులునమోదయ్యాయి. మిశ్రాపేరిట అన్సారి అనేకస్థిరాస్తులను కొనుగోలుచేసారు. సుమారు 290 కోట్ల విలువైన ఆస్తులను యుపి ప్రభుత్వం స్వాధీనంచేసుకుంది. అలాగే 282 కోట్ల విలువైన అన్సారి స్థిరాస్తులను కూడా పోలీసులు ఖాళీచేయించారు.



## తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య

**చెన్నై, ఏప్రిల్ 28:** తమిళనాడులో దారుణ ఘటన చోటు చేసుకుంది. సినీ ఫక్కీలో బిజెపి నేత దారుణ హత్యకు గురయ్యాడు. రాజకీయ ప్రత్యర్థులు కారుపై నాటు బాంబులతో దాడిచేసి నడిరోడ్డుపైనే హత్య చేశారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కాగా ఈ హత్య ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, బిజెపి నేత పిపిజి శంకర్, శ్రీపెరంబుదూరు పక్కనున్న వరకపురం పంచాయతీ కౌన్సిల్ అధ్యక్షుడిగా, బిజెపి ఎస్సీ, ఎస్టీ విభాగం రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్నారు. అయితే పార్టీ విధులు ముగించుకుని శంకర్ గురువారం రాత్రి చెన్నై నుంచి కారులో బెంగళూరు జాతీయ రహదారి మీదుగా తన ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో శంకర్, పూనమలీ సమీపంలోని నజరత్‌పేట జంక్షన్ వద్దకు కారు రాగానే ఓ ముఠా కారుపై నాటు బాంబు విసిరింది. దీంతో శంకర్ కారు దిగి పరుగు తీశాడు. దీంతో ప్రత్యర్థి ముఠా శంకరను వెంబడించింది. అనంతరం శంకర్‌ను వారు దారుణంగా హత్యచేశారు. ఇక ఈ హత్య సమాచార అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సిసిటివిలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే శంకర్ హత్యకు ఎన్నికల సమయంలో జరిగిన గొడవలేకారణమా? లేరియల్ఎస్టేట్‌కు సంబంధించిన వ్యవహారమే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## బిజెపిలో చేరిన బీహార్ జెడియు మాజీనేత అలోక్


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** జెడియు మాజీ నేత అజయ్ అలోక్ శుక్రవారం రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపిలోకి రావడం తన కుటుంబంలోకి చేరినట్లుగానే భావిస్తున్నట్లు అలోక్ చెప్పాడు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో ఇపుడు మోడి మిషన్ అమలవుతోందని, బిజెపి సిద్ధాంతాలను తాను బలంగా నమ్ముతున్నానని అందువల్లనే తాను బిజెపిలోకి వచ్చినట్లు తెలిపారు. బీహార్ అధికార పార్టీ జెడియు అలోక్‌పై బహిష్కరణ వేటువేసింది. పార్టీ మాజీ అధ్యక్షుడు ఆర్సీపిసింగ్‌కు అత్యంత సన్నిహితంగా వెళుతున్నాడన్న భావనతో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అలోక్‌పై వేటువేసారు. అలోక్ మంచి విశ్లేషకులని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని చెపుతూ ఆయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శాంతిభద్రతలపై రాజీపడిన నితీష్‌కుమార్ తాను రూపకల్పన చేసిన సొంత పార్టీకి ఆయనే తూట్లు పొడుచుకుంటున్నారని ఆయన అన్నారు. శాంతి భద్రతలు, అవినీతి, మతపరమైన విద్వేషాలపరంగా రాజీపడిపోతున్నారని ఎద్దేవాచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7517, మృతులు 28
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,32,344

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7517 కేసులు నమోదయ్యాయి. మృతి 28 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,32,344కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,47,024మంది కోలుకోగా 53,852మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,468 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,64,380కి చేరగా,80,10,995మంది వరకు కోలుకున్నారు.1,48,511మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,92,022కి చేరింది.అందులో 68,07,602మంది కోలుకున్నారు. 71, 800మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,85,838కి చేరింది.అందులో 40,43,869 మంది కోలుకున్నారు. 40,345మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,657కి చేరింది. అందులో 35,66,279మంది కోలుకున్నారు. 38,066 మంది మరణించారు.

## ఇంటర్‌లో 90% మార్కులు లేవని ఇల్లు అద్దెకివ్వనన్న ఓనర్

**బెంగళూరు, ఏప్రిల్ 28:** బెంగళూరులో అద్దె ఇళ్లల్లో ఉండే వారి కష్టాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! బాధితులు తమ వెతలను నిత్యం నెట్టింట్లో పంచుకుంటూ ఉంటారు. ఇలాంటి ఓ ఘటన ప్రస్తుతం వైరల్‌గా మారింది. తన బంధువుకు ఇంటర్‌లో 90శాతానికిపైగా మార్కులు రాని కారణంగా ఇంటి యజమాని అద్దెకు ఫ్లాట్ ఇవ్వలేదంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టుపై ప్రస్తుతం పెద్ద చర్చనే జరుగుతోంది. ఇందుకు సంబంధించి తన బంధువు, ఇళ్ల బ్రోకర్‌తో జరిపిన వాట్సాప్ సంభాషణ షేర్ చేశాడు. తన కజిన్ ఓ ఫ్లాట్ యజమానిని సంప్రదించినట్లు అతడు పేర్కొన్నాడు. ఆ తర్వాత ఫ్లాట్ యజమాని కోరిక మేరకు లింక్డ్ఇన్ ప్రొఫైల్, జాబ్ జాయినింగ్ లెటర్, విద్యార్హతలు, పాన్, ఆధార్ కార్డులతో పాటూ తన గురించి వివరిస్తూ ఓ 300పదాల వ్యాసం కూడా తన బంధువు రాసి పంపించాడని తెలిపాడు. రెండు రోజుల తర్వాత మధ్యవర్తి నుంచి తన కజిన్‌కు మేసేజ్ వచ్చిందని పేర్కొన్నాడు. ఫ్లాట్ యజమాని ఇల్లు అద్దెకు ఇవ్వనన్నాడని మధ్యవర్తి తన బంధువుతో చెప్పినట్లు వెల్లడించాడు. ఇంటర్‌లో 90శాతం మార్కులు రాకపోవడంతోనే ఫ్లాట్ అద్దెకు ఇవ్వనని యజమాని చెప్పినట్లు మధ్యవర్తి పేర్కొనడంతో తన బంధువుకు దిమ్మతిరిగినంత పనైందని వాపోయాడు.



## పవార్, ఉద్ధవ్‌కు షాక్!

### పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్ సంచలన వ్యాఖ్యలు

**ముంబై, ఏప్రిల్ 28:** మహారాష్ట్రలో మరోసారి పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ సంచలన కామెంట్స్ చేశారు. ఉద్ధవ్ వర్గం శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి చెందిన 33 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బాంబు పేల్చారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు పొలిటికల్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే గ్రూప్‌లో ఉన్న 13 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు షిండే గ్రూప్‌తో టచ్‌లో ఉన్నారని మంత్రి ఉదయ్ సమంత్ పేర్కొన్నారు. అలాగే మహాబలేశ్వర్‌లోని సిఎం షిండేతో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే రహస్యంగా సమావేశమయ్యారని అన్నారు. కాగా ఉదయ్ సమంత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. సిఎంకు మద్దతు తెలిపేందుకు రెడీగా ఉన్నారని స్పష్టం చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గం అప్రమత్తమైనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ఖర్ఘర్ ఘటన తర్వాత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను ఆ పదవి నుంచి తప్పిస్తారనే చర్చలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. కాగా షిండే వ్యవహార శైలి వల్ల బిజెపి మంత్రులు, నాయకుల్లో ఆగ్రహం పెరుగుతోందని, సిఎం పలు ఫైళ్లను క్లియర్ చేయడం లేదని తెలిసింది. బిజెపి రాష్ట్ర నేతలు హైకమాండ్‌కు సమాచారం అందించినప్పటికీ, కర్ణాటక ఎన్నికల వరకు వేచి ఉండాలని రాష్ట్ర నాయకత్వానికి చెప్పినట్లు వర్గాలు తెలిపాయి.

ఇదే సమయంలో ఎన్సీపి నేత అజిత్ పవార్, బిజెపి నేతలతో టచ్‌లోకి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. దీంతో అజిత్ పవార్ మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి అని ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ స్పందించి తన చివరి శ్వాస వరకు ఎన్సీపిలోనే ఉంటానని స్పష్టం చేశారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో బాంబు కలకలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబు ఉందంటూ ఓ యువకుడు పోలీసులకు తప్పుడు సమాచారం ఇవ్వడం కలకలం రేపింది. మొదట బాంబు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. చివరికి అదంతా బూటకని తేలడంతో వారు కంగుతిన్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఇందిరా గాంధీ విమానాశ్రయంలో బాంబు పెట్టారు..వెంటనే అప్రమత్తం కావాలి అని ఓ యువకుడు పోలీసులకు కాల్ చేసి చెప్పాడు. దీంతో తక్షణమే ప్రత్యేక బృందాలు ఎయిర్‌పోర్టుకు చేరుకొన్నాయి. బాంబు కోసం గాలింపు చేపట్టాయి. అయినా బాంబు జాడ లభించలేదు. దీంతో అధికారులు సదరు యువకుడికి తిరిగి ఫోన్ చేశారు. కానీ అప్పటికే ఆ యువకుడు ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో ఇదంతా బూటకమని తేలింది. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు అతని ఫోన్ లొకేషన్ తెలుసుకొన్నారు. అతను ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాపూర్ చెందిన 20యేళ్ల జాకీర్‌గా పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# జార్ఖండ్ రాజ్‌భవన్‌లో మన్‌కీబాత్ వీక్షణకు ఏర్పాట్లు

## వంద మంది విభిన్న రంగాల అతిథులకు ఆహ్వానం

**రాంచి, ఏప్రిల్ 28:** ప్రధాని నరేంద్రమోడీ నెలవారీ నిర్వహిస్తున్న మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమానికి 100 మంది అతిథులతో వీక్షించే ఏర్పాట్లుచేసినట్లు జార్ఖండ్ రాజభవన్ వర్గాలు తెలిపాయి. ప్రధానిమోడీ ఆరోజు ఇచ్చే మన్‌కీ బాత్ ప్రసంగం వీక్షించేందుకు వందమంది ప్రత్యేక అతిథులను కూడా ఆహ్వానించారు. వీరిలో పద్మా అవార్డీలు, క్రీడాకారులు, ఉపకులపతులు, పౌర సమాజానికి చెందిన పలువురిని ఆహ్వానించినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. మోడీ కీలక ప్రసంగం వినేందుకు వీలుగా రాజ్‌భవన్ దర్బార్ హాలులో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. 2014 అక్టోబరు మూడవ తేదీ మొట్టమొదటి మన్‌కీబాత్ ప్రసారం అయిన సంగతి తెలిసిందే. వందవ ఎపిసోడ్‌ను వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని ప్రముఖులందరి సమక్షంలో వందవ ఎపిసోడ్ వీక్షించనున్నట్లు గవర్నర్ సిపిరాధాకృష్ణన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని ప్రసంగం ముగిసిన తర్వాత అహూతులందరికీ విందును కూడా ఏర్పాటు చేసారు. పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 81 నియోజక వర్గాల్లో ప్రతి చోటా కనీసం 100 మంది వ్యక్తులతో వంద కేంద్రాల్లో మన్‌కీబాత్ వీక్షించే కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. పార్టీ నాయకులు కూడా ప్రధాని ప్రసంగం వినాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతి పోలింగ్ బూత్‌నుంచి బిజెపి నేతలు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, మన్‌కీబాత్ యాప్‌పై తాముచేసిన కార్యక్రమాల వివరాలను అప్‌లోడ్ చేయాలని కోరారు. గత ఏడాది నవంబరు 27వ తేదీ ప్రసారం అయిన మన్‌కీబాత్‌లో జార్ఖండ్‌కు చెందిన లైబ్రరీమాన్‌గా పిలుచుకునే సంజయ్ కచ్చప్‌ను ప్రస్తావించారు. మారుమూల ప్రాంతాల వారికిసైతం విద్యాబోధన మద్దతు అందించారని, జార్ఖండ్‌లోని కోల్హన్ డివిజన్‌లోని 18 ప్రాంతాల్లో 18 లైబ్రరీలు సొంతంగా ఏర్పాటుచేసారని ప్రధాని ప్రస్తావించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి రామేశ్వర్ ఓరాన్ కచ్చప్‌ను సత్కరించి లైబ్రరీమాన్‌గా టైటిల్ అందించారు.

## రూ.360 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్వాధీనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తాజాగా 360 కోట్లరూపాయల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఒకగ్రూపు కంపెనీల నుంచి స్వాధీనంచేసుకున్నారు. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెట్టినాడ్‌గ్రూప్‌పై నిర్వహించిన దాడుల అనంతరం ఈమొత్తాలను గుర్తించ స్వాధీనం చేసుకున్నట్లు తేలింది. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న టాన్‌జెడ్‌కోపైనా ఇడి అధికారులు దాడులునిర్వహించారు. ఈనెల 24వ తేదీ పది ప్రాంతాల్లో సోదాలు దాడులు నిర్వహించారు. తమిళనాడు విద్యుత్‌పంపిణీసంస్థ ఆద్వర్యంలోజరిగిన మోసం కుంభకోణానికి సంబంధించి ఈ సోదాలునిర్వహించారు. విశాఖ పట్టణం పోర్టునుంచి బొగ్గురవాణాకు సంబంధించి అధికమొత్తాలు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వందలకోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులు అందాయి. ఇడి కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. తమిళనాడు డైరెక్టరేట్ విజిలెన్స్ అవినీతినిరోధక శాఖపరిధిలో ఈ సోదాలునిర్వహించారు. చెట్టినాడ్ గ్రూపునకు అనుబంధంగా ఉన్న సౌత్ ఇండియా కార్పొరేషన్ కార్యాలయాల్లోను, టాన్‌జెడ్‌కో మాజీ డైరెక్టర్, టాన్‌జెడ్కో ఇతర అధికారులు, మరికొందరు కీలక అధికారులపైనా దాడులునిర్వహించారు. మద్రాస్‌లోని వెస్ట్రన్ ఏజెన్సీస్ కార్యాలయంలోకూడా ఈ సోదాలు నిర్వహించారు. 360 కోట్ల విలువైన డిపాజిట్లను సౌత్ ఇండియా కార్పొరేషన్‌నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వరంగ సంస్థఅయిన టాన్‌జెడ్కోలోని కొందరు అధికారులు కుమ్మక్కు కావడం వల్లన 2001: 2019మధ్యకాలంలో టాన్‌జెడ్కోకు విపరీత నష్టాలు సంభవించాయని ఇడి అధికారులు తేల్చారు.

ప్రాథమికంగా ఆరునెలలపాటు బిడ్‌ను కేటాయించారని, తర్వాత 19 ఏళ్ల పాటు పొడిగించారని, సంబంధిత పార్టీలు ఇన్‌జెక్షన్ ఉత్తర్వులు తెచ్చుకోవడంతో టెండరును పొడిగిస్తూ వెళ్లారని తేలింది. 100 ఏళ్లనాటి చెట్టినాడ్‌గ్రూప్ విభిన్నరంగాల్లో విస్తరించింది. సిమెంట్ ఉత్పత్తి, లాజిస్టిక్స్, నిర్మాణరంగాల్లో బలీయంగా ఉంది. ఆదాయపు పన్నుశాఖ కూడా కంపెనీగ్రూప్ కార్యాలయాల్లో సోదాలునిర్వహించి 700 కోట్ల రూపాయలమేర పన్ను ఎగవేతకు పాల్పడినట్లు గుర్తించింది. సిబిడిటి విభాగంకూడా ఇందుకు సంబంధించి జరిపిన ఐటి సోదాల్లో 23 కోట్లరూపాయలు స్వాధీనంచేసుకుంది.



## సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు

**ముంబై, ఏప్రిల్ 28:** 2013 జూన్‌లో సంచలనం సృష్టించిన బాలీవుడ్ నటి జియా ఖాన్ మృతి కేసులో ముంబై సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. నటుడు సూరజ్ పంచోలీ దోషిగా నిరూపించే సాక్ష్యాలు లభ్యం కాకపోవడంతో కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించింది. అంతకుముందు సూరజ్ తన ఇంటి నుంచి కోర్టుకు బయలుదేరుతున్న సమయంలో మీడియాతో మాట్లాడలేదు. చాలా ముభావంగా కనిపించారు. తల్లి జరీనా వహాబ్‌తో సూరజ్ కోర్టుకు బయలుదేరి వెళ్లాడు. సూరజ్ పంచోలీ కడిగిన ముత్యంలా బయటపడతారని అతని కుటుంబసభ్యులు చెప్పారు. 2013 జూన్ 3వ తేదీన బాలీవుడ్ నటి జియాఖాన్ ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. అయితే తాను రాసిన లేఖ ఆధారంగా జియా ఖాన్ ఆత్మహత్యకు సూరజ్ పంచోలీ కారణమని పేర్కొంటూ సెక్షన్ 306 కింద అరెస్టు చేయడం జరిగింది. జియో ఖాన్ రాసినట్లుగా చెబుతున్న లేఖను పోలీసులు జూన్ 10వ తేదీన స్వాధీనం చేసుకున్నారు. నటులు ఆదిత్య పంచోలీ జరీనా వహాబ్‌ల కుమారుడైన సూరజ్ పంచోలీ మృతురాలు జియాఖాన్‌తో సంబంధం నెరిపేవాడు. జియా ఖాన్ మృతికి కారణం ప్రియుడు సూరజ్ పంజోలీ అని జియా తల్లి రబియా ఖాన్ ఆరోపించారు. 2013 అక్టోబరులో సిబిఐ విచారణ కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. అంతేకాకుండా తన కూతురిది ఆత్మహత్యకాదని హత్యని ఆమె ఆరోపించారు. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు జులై 2014లో మహారాష్ట్ర పోలీసుల నుంచి కేసు సిబిఐకి బదలీ అయింది. తన కూతురు జియా ఖాన్ సూరజ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉండేదని చెప్పింది. 2012 నుంచే సూరజ్ జియా ఖాన్‌లు డేటింగ్‌లో ఉండేవారని చెప్పుకొచ్చింది.

## యోగి ప్రభుత్వాన్ని స్టేటస్ రిపోర్ట్ కోరిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** గ్యాంగ్‌స్టర్, సమాజ్‌వాదీ పార్టీ లోక్‌సభ మాజీ సభ్యుడు అతిక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రాఫ్ అహ్మద్ దారుణ హత్యోదంతంపై దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజక వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. శుక్రవారం నుంచి విచారణ మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన ఈ జంట హత్యలపై సమగ్రంగా విచారణ చేపట్టనుంది. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ విశాల్ తివారీ ఈ పిల్‌ను దాఖలుచేసిన విషయం విదితమే. ఇటీవలే అతిక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అతని అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన అతిక్ అహ్మద్, అష్రాఫ్ అహ్మద్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయాగ్ రాజ్‌లోని ఓ ఆసుపత్రి వద్ద అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో చోటు చేసుకున్న ఈ హత్యోదంతం ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతల వైఫల్యాన్ని చాటుతోందంటూ అడ్వొకేట్ విశాల్ తివారీ వ్యాఖ్యానించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర్యంగా పనిచేసే ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటు కావాలని కోరారు. విచారణ సందర్భంగా విశాల్ తివారీ తన వాదనలను వినిపించారు. 2017 నుంచి ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్‌లో 183 ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయని, అందులో ఫేక్ ఎన్‌కౌంటర్లే అధికంగా ఉన్నాయని విశాల్ తివారీ తెలిపారు. వాటన్నింటిపైనా సిబిఐ అధికారులు కూడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహాత్గీ తన వాదనలను వినిపించారు. వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలను లేవనెత్తింది. వాటన్నింటికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమాధానాలను ఇవ్వాలని ఆదేశించింది. అతిక్ అహ్మద్-అష్రాఫ్ అహ్మద్‌లను తరలించడానికి వినియోగించిన పోలీసు వాహనాన్ని నేరుగా ఆసుపత్రిలోకి ఎందుకు తీసుకెళ్లలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారించింది. ఆసుపత్రి ఆవరణ బయట వాహనాన్ని నిలిపివేసి అక్కడి నుంచి వారిని ఎందుకు లోనికి నడిపించుకుంటూ తీసుకెళ్లాల్సి వచ్చిందో వివరించాలని యోగి ప్రభుత్వాన్ని ఆదేశించింది ధర్మాసనం. పోలీసులు వారిని అలా తీసుకెళ్లడం వల్లే నిందితులు వారిపై కాల్పులు జరిపినట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. దీనిపై ఓ సమగ్రమైన స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని సూచించింది. అసద్ ఎన్‌కౌంటర్‌పైనా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గతంలో వికాస్ దూబె ఎన్‌కౌంటర్‌పై ఏర్పాటు చేసిన జస్టిస్ బిఎస్ చౌహాన్ కమిటీ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. దీనికి ముకుల్ రోహాత్గీ సమాధానాలను ఇచ్చారు. దీనిపై విచారణను జరిపించడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని అన్నారు.

## ప్రపంచదేశాల్లో 68.69 కోట్లకు చేరిన వైరస్ కేసులు
## 68.62 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 28:** ప్రపంచదేశాల్లోకరోనా రోజురోజుకూ కొత్త కేసులతో బెంబేలెత్తిస్తోంది. చిన్నదేశాల్లో అయితే మరింతగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.62 లక్షలమందిచనిపోయారు. మరో 39,355 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.87 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లమందికికరోనాసోకి 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.15లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.64 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,593 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,623 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,717మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 27,125 మందిచనిపోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,054 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు ప్రకటించిన హెల్త్‌బులిటెన్ల వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

## వివాదాల కేంద్ర బిందువు రెజ్లింగ్‌సమాఖ్యచీఫ్

### నిస్సత్తువ జీవితంకంటే చనిపోవడమే మేలు

### తొలిసారి వీడియో విడుదల చేసిన బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్

**లక్నో, ఏప్రిల్ 28:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ ఎంపి బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై కేసునమోదుచేయాలన్న డిమాండ్‌తో నిరవధిక ఆందోళనచేసిన రెజ్లర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు ఢిల్లీపోలీసులు చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టంచేసారు. ఈ మేరకు శుక్రవారం సుప్రీం బెంచ్‌కు అఫిడవిట్ దాఖలు చేసారు. ఆరు సార్లు ఎంపి అయిన 66 ఏళ్ల బ్రిజ్‌భూషణ్‌శరణ్ సింగ్ తరచూ వివాదాల్లోనే కొనసాగారు. ఒక రెజ్లర్‌ను వేదికపైనే కొట్టిన సంగతి తెలిసిందే. తన స్నేహితుడి హత్యను కెమేరాసాక్షిగా వెల్లడించి మరోసారి వివాదాల్లో ఇరుక్కున్న శరణ్‌సింగ్ ఇపుడు తాజాగా రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌గా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సమాఖ్యకు గడచిన 12 ఏళ్లుగా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఏసియా సమాఖ్యకు ఉపాధ్యక్షుడుగా కూడా ఉన్నారు. లోక్‌సభలో కైసర్‌గంజ్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌ను అందరూ శక్తిశాలి అని పిలుచుకుంటారు. యువకునిగా ఎక్కువకాలం అయోధ్యలోని అఖాడాల్లోనే గడిపాడు. ఐదుసార్లు బిజెపి ఎంపిగా ఎన్నికయ్యాడు. 2009లో ఎస్‌పి అభ్యర్థిగా కూడా ఎన్నికయ్యాడు. గతంలో గోండా, బలరామ్‌పూర్‌లనుంచి ఎన్నికయితే ఇపుడు కైసర్‌గంజ్ నుంచి ఎన్నికయ్యారు. హిందూత్వ సిద్ధాంతాలను బలంగా నమ్మే శరణ్‌సింగ్ ఆర్ఎస్ఎస్, విహెచ్‌పిలతో మంచి సంబంధాలున్న వ్యక్తి. 1989లో అయోధ్యమసీదు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. కర్‌సేవకునిగా చెప్పుకునే బ్రిజ్‌భూషణ్ బాబ్రీ మసీదు ఉద్యమంలోకూడా పాల్గొన్నాడు. ఎల్‌కె అద్వాని, ఎంఎంజోషి, ఉమాభారతి, కల్యాణ్ సింగ్‌లతో పాటు బ్రిజ్‌భూషణ్‌పేరు కుడా ఆనాడు పోలీసులు నమోదు చేసారు. అదేసమయంలో దావూద్ ఇబ్రహీం గ్యాంగ్ సభ్యులకు సహకరించాడన్న ఆరోపణలున్నాయి. అరుణ్‌గావ్లి అనుచరుడి కాల్చివేతలో నిందితుడిగా కూడా ఉన్నాడు. సుభాష్ ఠాకూర్, జయేంద్ర ఠాకూర్, పరేశ్‌దేశాయ్‌లు అరుణ్‌గావ్లి హత్యకేసులో నిందితుడు. టాడా చట్టం కింద కూడా డికంపెనీతో లింకులున్నాయని కేసులునమోదయ్యాయి. ప్రస్తుతం ఆయనపై హత్యాయత్నం, దాడులు, దోపిడీ కేసులున్నాయి. సుమారు 50కిపైగా విద్యాసంస్థలు నడుపుతున్నాడు. ఫార్మసీ, లా, వ్యవసాయం ఇతర కోర్సులు ఆయన సంస్థల్లో అభ్యసిస్తున్న విద్యార్థులు లక్షమందికిపైగా ఉన్నారు. ప్రతి ఏటా పలువురు విద్యార్థులకు ఫీజులు రాయితీ కూడా ఇస్తుంటాడని తేలింది. ఆతని కుమారుడు ప్రతీక్‌భూషణ్ గోండానుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెజ్లింగ్ సమాఖ్యలో పెద్దకుమారుడు కరణ్‌సింగ్ పాలకవర్గసభ్యుడు



# అట్టహాసంగా టిడ్కో గృహాల ప్రారంభోత్సవం



పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**కావలి(నెల్లూరు), ఏప్రిల్ 28 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో శుక్రవారం టిడ్కో జగనన్న నగర్ గృహాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ శాఖా మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సియం జగన్ భారీ ఫ్లెక్స్‌కు మహిళలు పాలాభిషేకం చేశారు. టిడ్కో గృహాల్లోకి లబ్దిదారుల ప్రవేశం చేయించారు. కొంతమంది లబ్దిదారులు నూతన గృహాలలో పాలు పొంగించి పూజలు నిర్వహించారు. దివంగత మాజీ సియం రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి సురేష్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్‌లతో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి గృహ సముదాయాన్ని, అభివృద్ధి పనులను చూపించారు. అనంతరం జరిగిన సభలో జ్యోతిప్రజ్వలన గావించారు.

ఈ కార్యక్రమాలలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, కావలి వైసిపి నేతలు ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, వేముల చెన్నకేశవనాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్,గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, పొనుగోటి అనూరాధ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, షాహుల్ హమీద్, కుందుర్తి సోదరులు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, జంపాని రాఘ వులు, బిల్డర్ కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వడ్లమూడి వెంక టేశ్వర్లు, కనపర్తి రాజశేఖర్, పందిటి కామరాజు, తిరివీధి ప్రసాద్, రావులకొల్లు బాలకృష్ణ, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి భారతి రాజ్యాంగం వచ్చినట్లుంది: ప్రత్తిపాటి ధ్వజం

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిన్నటివరకు రాజారెడ్డి రాజ్యాంగం నడిస్తే ఇప్పుడు భారతి రాజ్యాంగం నడుస్తున్నట్లు కనపడుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినాష్‌రెడ్డి అరెస్ట్ విషయంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తే రకరకాల అనుమానాలు కలుగుతున్నాయని ప్రత్తి_పాటి అన్నారు. రాష్ట్రంలో అంబేద ్కర్ రాసిన రాజ్యాంగం, చట్టాలు అమలు కావటంలేదనే అభిప్రాయం బలంగా వినిపిస్తుందన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసును సిబిఐ ఒక కొలిక్కి తీసుకురావటానికి ప్రయత్నం చేస్తుంటే, దానికి అధికారపార్టీ అనేక ఆటంకాలు సృష్టిస్తుందని ప్రత్తి_పాటి అన్నారు. ఒకప్పుడు బీహార్‌లో ఇలాంటి అరాచకాలు జరిగేవని ఇప్పుడు మన రాష్ట్రంలో కూడా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రజలకు వ్యవస్థలమీద నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. డబ్బులు, అధికారం ఉంటే ఈ రాష్ట్రంలో ఏదైనా సాధించవచ్చనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. రెండు చేతులతో ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రత్తిపాటి వివరించారు. అధికారంలోకి వస్తే ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తానని మేనిఫెస్టోలో పెట్టి తీరా అదికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా వారిని అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. హామీలు అమలుచేయాలనే డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటువేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇదే ఉపాధ్యాయులను బార్‌షాపుల దగ్గర, మరుగుదొడ్ల దగ్గర డ్యూటీలు వేసి అవమానించారన్నారు. ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికలలో కూడా వారిని బెదిరించి ఓట్లు వేయించుకొని చావుతప్పి కన్నులొట్టపోయినట్లు గెలిచారన్నారు. ప్రతిపక్ష నేతల ఆస్తులపై దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేశారని ప్రత్తిపాటి విమర్శించారు. ఇప్పుడు ఉపాధ్యాయులను కూడ అలాగే ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందని ఈ సందర్భంగా వివరించారు. ఉద్యోగస్తులపై వేదింపులకు పాల్పడటం అనేది వారి పతనానికి నాంది అన్నారు. ప్రజలు ఎలాగు మీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారు. వాళ్లల్లో తీవ్రమైన అసంతృప్తి ఇప్పుడు ఉద్యోగస్తులలో కూడా వచ్చిందని, వారు తిరిగుబాటు చేస్తే మీరు ఎక్కడ ఉంటారో ఆలోచించుకోవాలన్నారు.



చంద్రబాబు సభలకు జనం లేరని మాట్లాడుతున్న చిలకలూరిపేట, సత్తెనపల్లి మంత్రులకు చూపు సరిగాలేదేమో కళ్లు చూపించుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. చంద్రబాబు సభలకు జనం తండోపతండాలుగా రావటంతో 4 నుంచి5గంటల వరకు సభ ప్రారంభం ఆలస్యమైనా ఆయనకోసం వేచిచూసి ప్రజలు సభలను విజయవంతం చేస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. బహిరంగసభలో చంద్రబాబునాయుడు చెప్పే ప్రతి మాట పూర్తిగా విని ప్రజలు వాటినుంచి విశేషమైన స్పందన చూపిస్తున్నారన్నారు. జగన్ పరిపాలన ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నామని మీరనుకుంటే ఇంటింటికి స్టిక్కర్లు అంటించాల్సిన అవసరం ఏముందన్నారు. మీరిచ్చిన పధకాలు రద్దువుతాయనే భయంతో ఆ స్టిక్కర్లు అంటిస్తున్నా ఉరుకొని మీరు అటు వెళ్లగానే ఆ స్టిక్కర్లను ప్రజలు తీసివేస్తున్నారంటే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్ధమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు.

# పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ జయంతి ఉత్సవాలు
## ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ

**సచివాలయం. ఏ ప్రిల్ 28. ప్రభాతవార్త.** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి వారు పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ గారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ నృత్య దినోత్సవ కార్యక్రమాన్ని ఏప్రిల్ 29. 2023 సాయంత్రం 5 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి నేతృత్వంలో ఘనంగా నిర్వహించబోతున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి రజత్ భార్గవ తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పర్యవేక్షణలో శ్రీమతి వంగపండు ఉష, ఛైర్‌పర్సన్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి మరియు ఎల్. జోగి నాయుడు, క్రియేటివ్ హెడ్, ఏపీ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి నేతృత్వంలో నిర్వహించడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, జనవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీ ప్లానింగ్ బోర్డు మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, ఇతర మంత్రులు, శాసనసభ్యులు అధికారులు, అతిధులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఆంధ్రనాట్య కళాకారులు మరియు కేంద్ర సంగీత నాటక అకాడెమీ పురస్కార గ్రహీత కళాకృష్ణ గారిచే ప్రత్యేక నృత్య ప్రదర్శనతో పాటు ప్రఖ్యాత నృత్యకళాకారులు పద్మభూషణ్ వెంపటి చిన్న సత్యం కుటుంబ సభ్యులు, వెంపటి శ్రీమోయి, వెంపటి లక్ష్మీ కామేశ్వరి మరియు సంప్రదాయ శిక్షణాలయం వ్యవస్థాపకురాలు మరియు ప్రముఖ నర్తకి స్వాతీ సోమనాథ్ నృత్యం ఏర్పాటు చేయబడిందన్నారు. అలాగే వందలాది శాస్త్రీయ నృత్య కళాకారులు వారి గురువులతో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి రజత్ భార్గవ కోరారు.

# వేదవిద్యార్థులే సమాజానికి దశ దిశ నిర్దేశం
## వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం
## ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్





**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** వేదవిద్యలో ఉత్తీర్ణులైన విద్యార్థులు సమాజానికి దశ దిశ నిర్దేశం చేయాలని రాష్ట్రగవర్నర్,ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. వేలాదిసంవత్సరాల క్రితమే గణిత,వైజ్ఞానిక, ఆర్థిక, సాంకేతిక,జ్యోతిష్య శాస్త్రాలను మన పూర్వీకులు వేదాల్లోని వైదిక అంశాలను మేళవించి ప్రపంచానికి తెలియజెప్పారన్నారు. వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉందన్నారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో శుక్రవారం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం 7వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్ జస్టిస్ నజీర్ వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వీటిలోని అంశాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఉద్ఘాటించారు. భారతీయులకు పూర్వీకుల నుండి వారసత్వంగా వేదాలు అందాయని, ప్రపంచవ్యాప్తంగా వీటిని వ్యాప్తిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేదపరిరక్షణ ప్రచారానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతగానో కృషి చేస్తోందని అభినందించారు. భాస్కరుని గణితశాస్త్రం, ధన్వంతరి వైద్యశాస్త్రం, విరాట సంహిత, భరద్వాజ విమానశాస్త్రం, కౌటిల్యుని అర్థశాస్త్రాలు వీటికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అంతటి గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలను వేదవిద్య అందించిందని తెలిపారు. ప్రాచీన తాళపత్ర గ్రంధాలను డిజిటైజ్డ్ చేయడం ద్వారా మన విజ్ఞాన సంపదను భావి తరాలకు అందించడానికి టిటిడి విశేష కృషి చేస్తోందన్నారు. దాదాపు మూడువేల తాళపత్రాలను డిజటైజ్ చేయడం గొప్పవిషయమన్నారు. ప్రపంచానికి భారతదేశం విజ్ఞాన సూచికగా నిలవడానికి మన సనాతమైన వేద విద్యేకారణమన్నారు. భాషజ్ఞానాన్ని ఒక తరంనుండి మరొక తరానికి అందించే అపారమైన సాధనఅన్నారు. సంస్కృతం భారతీయ భాషలన్నింటికీ తల్లిలాంటిదన్నారు. ప్రపంచంలోని ఇతర భాషలపైకూడా సంస్కృత భాషా ప్రభావం ఉన్నట్లు గుర్తించారన్నారు. మనదేశంలో ఇప్పటికీ కొన్ని గ్రామాలు సంస్కృతంలోనే మాట్లాడుతూ విద్యాబోధన జరుగుతోందన్నారు.

-పురస్కారాల ప్రదానం: ఎస్వీవేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో భాగంగా వేదవిద్యకు విశేష కృషి చేసిన హైదరాబాద్‌కు చెందిన వేదపండితుడు బ్రహ్మశ్రీ వి,సుబ్రమణ్యం శాస్త్రి సలక్షణ ఘనాపాటి ,చెన్నైకి చెందిన బ్రహ్మశ్రీ ఆర్. మణిద్రావిడ శాస్త్రికి మహామహోపాధ్యాయ పురస్కారాలను గవర్నర్, ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అన్నవరంకు చెందిన బ్రహ్మశ్రీ కె, రామస్వామయాజి శాస్త్రి, మైసూరుకు చెందిన బ్రహ్మశ్రీ వంశీకృష్ణఘనాపాటికి వాచస్పతి పురస్కారాలను అందజేశారు. 390మందికి బ్యాచలర్స్ డిగ్రీ, 125మందికి మాస్టర్‌డిగ్రీలు, 8మందికి ఎంఫిల్‌లు, 16మందికి పిహెచ్‌డి పట్టాలు ప్రదానం చేశారు. జాతీయస్థాయిలో క్రీడలు, సాంస్కృతిక అంశాలు పరిశోధకా పత్రాలు పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ నజీర్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి జెఇఒ సదాభార్గవి, డిఇఒ భాస్కర్‌రెడ్డి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి అధికారుల దృష్టి
## వరుసగా మూడు సార్లు దాడులు
## సబ్ రిజిస్ట్రార్‌ను విచారించిన ఎసిబి అధికారులు

**బద్వేలు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందా? కాకపోతే జిల్లాలోనే ఏ కార్యాలయంపై దాడి చేయని ఏసీబి అధికారులు బద్వేలునే టార్గెట్ చేస్తున్నారంటే ఇక్కడ ఏం జరుగుతోంది? అవినీతిలో జిల్లాలోనే మొదటి స్థానమా? ఏసీబి అధికారులు గత కొద్ది రోజులుగా బద్వేలు కార్యాలయంపై ప్రత్యేక దృష్టి పెట్టి అవినీతి జరుగుతున్న తీరును క్షుణ్ణంగా నిఘా పెట్టి ఒక్కసారిగా దాడి చేశారంటే ఇక్కడ జరుగుతున్న వ్యవహారం పూర్తిగా అవినీతి అని స్పష్టంగా బట్టబయలైంది. బద్వేలులో భూములు, స్థలాల క్రయ విక్రయాలు ఎక్కువగా జరగడమేగాక 8 మండలాలకు బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా ఉండడంతో అవినీతిలో నిలువు దోపిడీ జరుగుతున్నట్లు సమాచారం. గతంలో కూడా వరుసగా మూడు సార్లు ఏసీబి అధికారులు దాడులు చేశారు. అప్పుడు కూడా కఠినమైన చర్యలు తీసుకున్నారు. ఏసీబి అధికారుల నిఘాలో ఎక్కువగా బయపడేది ఎక్కువగా మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు కనపడుతుంది. బద్వేలులో 20 శాతం రిజిస్ట్రేషన్ భూములు ఉండగా పోరుమామిళ్ళ ప్రాంతంలో ఎక్కువగా రిజిష్టర్ భూములు క్రయ విక్రయాలు జరుగుతుంటాయి. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు కూడా పోరుమామిళ్ళ ప్రాంతం నుండి మరియు బద్వేలు ప్రాంతం నుండి కూడా ఎక్కువగా జరుగుతుంటాయి. నిత్యం కొనుగోలు, అమ్మకాలు జరుగుతుండడం వలనే రోజూ ప్రజలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిటలాడుతుంది. ముఖ్యంగా సమయపాలన కూడా పాటించకుండా అధికారులు పనులు చేస్తూ వచ్చిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యాలయంలో ఎక్కువగా అవినీతి జరుగుతుందని వరుస ఏసీబి దాడులతోనే బట్టబయలవుతుంది. రాష్ట్రంలో ఏసీబి దాడులు కార్యాలయాలపై ఒక్కసారి చేపడితే జిల్లాలో బద్వేలు ఎస్ఆర్వో కార్యాలయాన్నే టార్గెట్ చేశారంటే అర్థమవుతుంది. ఇదిలా ఉంటే ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో రాజ్యమేలుతున్నారని పలువురిలో చర్చనీయాంశంగా మారింది. వారు చెప్పిందే వేదం, ఆడిందే ఆట, పాడిందే పాటగా మారిందనే ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా ఈసీలు, ఏవైనా ముఖ్యమైన పత్రాలు కావాలంటే వారు ఎంత అడిగితే అంత ఇవ్వాల్సిందే. దీంతో సబ్ రిజిస్ట్రార్‌కు, ప్రైవేట్ వ్యక్తుల మధ్య లావాదేవీలు ఎక్కువ జరుగుతుంటాయి. ఉదయం 6 నుండే కార్యాలయంలో ఆ ప్రైవేట్ వ్యక్తులు పనులు చేయడమే గాక రికార్డులు కూడా వారి ఆధీనంలో పెట్టుకొని పనులు చేస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో పని చేయకూడదనే నిబంధన ఉన్నప్పటికీ నలుగురు వ్యక్తులను నియమించడం, ముగ్గురు వ్యక్తులు ఏసీబి అధికారులకు దొరకడం, వీరందరికీ జీత భత్యాలు ఎవరిస్తున్నారనే విషయంతోనే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. రిజిస్ట్రేషన్ చేయాలంటే ముడుపులు ముట్టచెప్పనిదే కాగితంపైన పెన్ను పెట్టరు ఆ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది. క్రింది స్థాయి నుండి సబ్ రిజిస్ట్రార్ వరకూ ప్రతి ఒక్కరికీ మామూళ్లు ముట్టచెప్పనిదే పనులు జరగవనే విమర్శలున్నాయి. ఎవరైనా అడ్డం తిరిగితే వారి పనులు ఆలస్యంగా నిర్వహిస్తారు. మనకెందుకులే అని అడిగినకాడికి మామూళ్లు ఇచ్చి పనులు చేయించుకొని వెళ్తుంటారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రి 7, 8 గంటలైనా కూడా ప్రజలతో కిటకిటలాడడమేగాక లావాదేవీలు కూడా అప్పుడే నిర్వహిస్తారు. బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందని దీనిని బట్టి అర్థమవ్వడమేగాక ఏ సబ్ రిజిస్ట్రార్ వచ్చినా మామూళ్లు ముట్టచెప్పనిదే పనిచేయరనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు అధిక మొత్తంలో నగదు వసూలు చేస్తుంటారు. గతంలో ఇలాంటి సంఘటన జరిగి ఆర్డీవో కూడా సిబ్బందిని, అధికారులను హెచ్చరించారు. అయినా వారి పంథాలో మార్పు ఉండదు. వారు అనుకున్నది మాత్రం చేస్తూ పోతుంటారు. ఇలా బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరుపై ఏసీబి అధికారులు ఎప్పటికీ దాడులు చేస్తూనే ఉంటారని దీనిని బట్టి అర్థమవుతుంది. దీనికి తోడు ఫిర్యాదులు కూడా ఎక్కువగా వెళ్ళడం వల్లే ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.



బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

# దేశాన్ని ఒక్కటిగా ఉంచేది హిందూసాంప్రదాయమే
## -జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో వివిధ సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నా భారతదేశాన్ని ఒక్కటిగా ఉంచేది హిందూ సాంప్రదాయమేనని జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్ తెలిపారు. దేశప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవదేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ రాధాకృష్ణన్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలోనికి చేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దేశంలోనే ఆదర్శ సిఎంగా జగన్
## -ఎంపి మార్గాని భరత్

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలలో ఇతర రాష్ట్రాలకంటే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని ఎంపి మార్గాని భరత్ అన్నారు. సంక్షేమం పేరుతో గుర్తుకు వచ్చే ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. తిరుమలలో ఆరునెలలకాలంలోనే శుభ్రత, పచ్చదనం చాలా మెరుగుపడిందని అన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టడానికి టిటిడి ఇఒ ధర్మారెడ్డి చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయన్నారు. శుక్రవారం ఉదయం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి భరత్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# రైతుల అభ్యున్నతికి సిఎం శ్రీకారం
## రైతుల సంతోషాన్ని ఓర్వలేని ప్రతిపక్షాలు - ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** రాష్ట్రంలోని రైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రతిరైతు సుఖసంతోషాలతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట ఉద్యానకళాశాల ఆవరణంలో పలు భవనాలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో సెనెట్ హాలు నందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి పంటలకు రైల్వేకోడూరు ప్రసిద్ధి చెందిందని, అదేవిధంగా పాడిపంటలకు వచ్చే చీడపీడలను అణచివేయడంలో ఈ కళాశాల నందు శాస్త్రవేత్తలు అద్భుతంగా పని చేస్తున్నారని ఆయన ఉద్యాన కళాశాల సిబ్బందికి కితాబును ఇచ్చారు. అదేకోవలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ వాతావరణాన్ని చూసి ఇక్కడ ఉద్యాన కళాశాల యూనివర్శిటీని ఏర్పాటు చేయడం ఆయన రైతుబిడ్డ అనడానికి ఒక ఉదాహరణ అని అన్నారు. ముఖ్యంగా అరటి, బొప్పాయ, మామిడి పంటలకు ఈ ప్రాంతం ఎంతో అనువైన ప్రాంతమని ఈ ప్రాంతంలోని రైతులు చక్కటి పంటలతో సమృద్ధిగా పాడి పంటలను ప్రేరేపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మనుషులోని మాటగా తాను వ్యవసాయ మంత్రి అయినా తన మిత్రుడు కొరముట్ల శ్రీనివాసులు రాబోయే రోజుల్లో వ్యవసాయశాఖ మంత్రిగా ఉండాలని ఈ విషయాన్ని అందరితో పంచుకోవాలని మంత్రి అనడంతో పాల్గొన్న విద్యార్థులు, ఉద్యానకళాశాల అధ్యాపకబృందం చప్పట్లతో మారుమ్రోగించారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుభరోసా కేంద్రాలు, రైతులకు ఉపయోగపడే ప్రతి గ్రామ సచివాలయంలో ఉద్యానశాఖ, అగ్రికల్చర్ తదితర శాఖలను ఏర్పాటు చేసి రైతులు వేరే ప్రాంతానికి వెళ్లకుండా వారి గ్రామాల్లో ఉండే సచివాలయంలోని సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుబిడ్డగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడపడుతున్నారని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. అదేకోవలో ఈ ప్రాంతంలో ఉన్న ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు అందరూ చక్కటి విద్య ద్వారా విద్యార్థులకు చక్కటి బోధనను అందజేసి రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ఈ కళాశాలలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, వైస్‌ఛాన్సలర్ జానకిరామ్, డాక్టర్ కె.గోపాల్, సిహెచ్ రూట్, స్వరాజ్యలక్ష్మి, సదరున్నీసా, శ్యామ్‌సుందర్‌రెడ్డి, యువరాజు, బాలక్రిష్ణ, శివరామక్రిష్ణ, కోడూరు అగ్రికల్చర్ ఎడి కవిత, ఎఒ సుధాకర్, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అధికారులు నియంతలుగా వ్యవహారిస్తున్నారు
## - ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించవద్దు - తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫైర్

**యల్లనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఉపాధి పనుల విషయంలో ఇరువర్గాల వారు ఘర్షణ పడ్డారు. దీంతో ఒక వర్గానికి చెందిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయగా మరొక వర్గంపై బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేయడంపై శుక్రవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యల్లనూరు మండలంలో వైఎస్ఆర్ పార్టీ రావడానికి కార్యకర్తలు సాయశక్తులా పనిచేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత యల్లనూరు మండలంలో కొంత మంది నాయకులు వైఎస్ఆర్ పార్టీ స్థాపించినప్పటి నుండి పనిచేసిన వారిని పట్టించుకోవడంలేదన్నారు. మండలంలోని దంతపల్లి నుండే గతంలో ఫ్యాక్షన్ మొదలైందన్నారు. యల్లనూరు మండలంలో దాదాపు 30 గ్రామాలు వుండగా వాటిలో 18 గ్రామాల్లో ఫ్యాక్షన్ వుండేదన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వారన్నారు. కక్షలు, కార ్పణ్యాల కోసం తమ జీవితాలను బలి చేసుకోవద్దని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరారు. దళిత మహిళ ఎంపిపి అయినా మండల అధికారులు సరైన గౌరవం ఇవ్వడంలేదన్నారు.


# చంద్రబాబు పగటి కలలు కనడం మానాలి
## - రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయం ఖాయం
## - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో: తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు పగటికలలు కంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సిపి పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని, కేవలం కేడర్‌ను కాపాడుకోవడం కోసమే చంద్రబాబు తంటాలు పడుతున్నారని తెలిపారు. నగరంలోని 40వ డివిజన్‌లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు ఏడాది కాలంగా గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రజల గడప వద్దకు వెళ్తున్నామని, జగన్ నాయకత్వం పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు తోడు సచివాలయ వ్యవస్థ పనితీరు బాగుందని ప్రజలు చెబుతున్నారన్నారు. జనం సంతోషంగా ఉంటే చంద్రబాబు మాత్రం బాధపడుతున్నారని అన్నారు. అధికారం రాదన్న ఫ్రస్టేషన్‌లో సీఎం జగన్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏకంగా రూ.2 లక్షల కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. చంద్రబాబుకు ప్రజా సంక్షేమం పట్ల విజన్ లేదని, కేవలం అధికారంలోకి రావడం మాత్రమే ఆయన విజన్ అన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు చంద్రబాబు ఎప్పుడూ వ్యతిరేకమేనని అన్నారు. గతంలో వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఇస్తామంటే అవహేళన చేశారని గుర్తు చేశారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తిగా వైఎస్ జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రజల్లో వైసీపీకి ఆదరణ పెరిగిందని, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, కార్పోరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, వైసీపీ నాయకులు ఖాదర్, షరీఫ్, సందీప్, ఇసాక్, నల్లప్ప, గజ్జల లక్ష్మణ్, గౌతమి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# టిటిడికి స్మార్టుమీటర్లు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో టిటిడి అవసరాలకు ఉపయోగించడం కోసం ఐబాట్ ఎనర్జీ ఇండియా సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ టిటిడికి స్మార్టుమీటర్లు విరాళంగా అందించింది.

టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలకు 2,500 స్మార్టుమీటర్లను సంస్థ సిఇఒ కర్నూలుకు చెందిన శ్రీధర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ స్మార్టు మీటర్లు విలువ సుమారు 2కోట్లు రూపాయలు ఉంటుం దన్నారు.

# ఎమ్మిగనూరు నియోజక వర్గంలో యువగళం

## - స్వాగతం పలికిన బివి.జయనాగేశ్వర రెడ్డి - యువగళంలో జనహోరు



**ఎమ్మిగనూరు, ఏ ప్రిల్ 28 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్నోళ్లకు అండగా నిలబడాలనుకుంటున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి ఏపిలో యువగళం పాదయాత్ర చేపట్టి నుంచి అధికార పార్టీ బెదిరింపులు, హెచ్చరికలు, అంతకుమించిన అవరోధాలు ఎదురవుతున్నా అయితే యువనేత లోకేష్ ఇవేమీ లెక్కచేయడం లేదు. జనం ఎక్కడ ఆపద, హానీలో ఉన్నా అక్కడికి వెళ్లి కష్టా కన్నీళ్లు తుడిచి భరోసా ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ వైసిపి ఆరాచకాలను ప్రజలకు వివరిస్తూ సైకో పాలన పోవాలి..సైకిల్ రావాలనే సంకల్పంతో చేపట్టిన యాత్ర యువగళం పాదయాత్ర. బాధితులకు పరామర్శ, భరోసా విషయంలో వెనక్కి తగ్గేదేలేదన్నట్టు లోకేష్ పాదయా త్రలో ముందుకెళ్లుతున్నారు." యువగళం పేరిట పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఘన స్వాగతం లభించింది. మంత్రాలయం నియోజక వర్గం దాటి ఇబ్రాహీంపురం నుంచి ఎమ్మిగనూరు నియోజక వర్గంలోకి నారా లోకేశ్ అడుగు పెట్టాడు. దీంతో ఎమ్మిగనూరు మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి అపూర్వస్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలిరావడంతో రహదారి జనసంద్రంగా మారింది. నారా లోకేశ్ రాకకోసం టిడిపి శ్రేణులు మండుటెండను లెక్కచేయకుండా రహదారిపై ప్రజలు వేచి చూశారు. యువ నేత రాగానే పూలవర్షం కురిపించారు. బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో హోరెత్తించారు. వేలాదిగా తరలివచ్చిన జనం నారా లోకేశ్ ను చూడగానే కేరింతలు కొడుతూ, విజయసంకేతాలు చూపిస్తూ నినాదాలు చేశారు. నారా లోకేశ్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తూ ఆయన ముందుకు సాగారు. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రతీచోటా సక్సెస్ అవుతుండటంతో అధికార పార్టీ నాయకుల్లో భయం మొదలైందని మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. నారా లోకేశ్ పాదయాత్రతో అవినీతి ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయన్నారు. పాదయాత్రలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ లోకేశ్ ఆప్యాయంగా పలకరిస్తూ..వారి సమస్యలను వింటూ..భరోసా ఇస్తూ ముందుకు సాగారు. అదేవిధంగా అకాల వర్షంతో నష్టపోయిన మిరప రైతులను పరామర్శించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 30వ తేదిన ఎమ్మిగనూరు వీవర్స్‌కాలనీ క్రీడా మైదానంలో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. కావున ఈ సభను టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జీన్స్ రాజధానిగా బళ్లారిని చేస్తాం

## - రోడ్ షో సభలో కాంగ్రెస్ అగ్రనేత

**బళ్లారి, ఏప్రిల్28, ప్రభాతవార్త ;** బళ్లారి గురించి నాకు తెలుసు... బళ్లారి జనం గురించి నాకు తెలుసు. బళ్లారి ప్రజల్లో స్నేహభావం చూశా. మతసామరస్యం చూశా. సౌమ్యులైన బళ్లారి ప్రజలంటే నాకెంతో ఇష్టం. ముఖ్యంగా బళ్లారి జీన్స్ దుస్తులంటే మరింత ఇష్టం ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ అన్నమాటలివి. శుక్రవారంనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా బళ్లారికి వచ్చిన రాహుల్‌గాంధీ తొలుత టీబీ శానిటోరియం నుంచి ప్రత్యేక వాహనంలో రోడ్డు షో ర్యాలీలో పాల్గొన్నారు. దారి పొడుగునా ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ కాంగ్రెస్ అభ్యర్థులు నారా భరత్‌రెడ్డి, బి.నాగేంద్రలను పక్కన పెట్టుకుని వారికి ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ కనిపించారు. రోడ్‌షో కౌల్‌బజార్ మొదటి రైల్వే గేటు వరకు కొనసాగింది. అనంతరం ఆయన మోతీ సర్కిల్ ప్రాంతంలో వేదిక వద్దకు చేరుకున్నారు. వేలాది సంఖ్యలో పాల్గొన్న జనసమూహాన్ని చూసి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజలకు చేతులు ఊపి నమస్కరించారు. అనంతరం వేదికపై ప్రసంగం ప్రారంభించారు. బళ్లారి జీన్స్ పరిశ్రమను తాను జోడో పాదయాత్ర సందర్భంలో చూశానని తెలిపారు. జీన్స్ దుస్తుల పరిశ్రమలో ఉన్న కార్మికుల సమస్యలు, కష్టనష్టాలు తెలుసుకున్నట్లు తెలిపిన రాహుల్‌గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే వచ్చే ఐదేళ్లలో రూ.5 వేల కోట్లతో జీన్స్ ఇండస్ట్రీస్ పార్కును ఏర్పాటు చేసి, మేడ్ ఇన్ బళ్లారి జీన్స్ అనే ఖ్యాతిని బళ్లారికి తీసుకొచ్చేలా కృషి చేస్తానని, బళ్లారిని జీన్స్ రాజధానిగా చేసే సంకల్పం తనదని, వేలాది జనం కరతాళ ధ్వనుల మధ్య తెలిపారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో బళ్లారి జీన్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా కానున్నదని తెలిపిన ఆయన, కర్ణాటకలో ఏ ప్రభుత్వం ఏర్పడాలి అనేది మీరు నిర్ణయించాల్సి ఉన్నదని తెలిపిన ఆయన, రాష్ట్రంలో బీజేపీ అవినీతి, అక్రమాల ద్వారా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వం ఏర్పరిచిందని, 40 శాతం కమీషన్, ఇతరత్రా లంచాలకు దిగజారింది. కావునా ఈ ప్రభుత్వంపై మీకు ఎటువంటి అభిప్రాయం ఉన్నదో... దానిని ఈ ఎన్నికల్లో ఓటు ఆయుధంతో నిర్ణయం చెప్పాలని పిలుపునిచ్చారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గృహలక్ష్మితో పాటు పలు గ్యారెంటీ యోజనలను జారీలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తామని, కాంగ్రెస్ గ్యారెంటీ యోజనలను కూడా తక్షణమే జారీలోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఇంతకముందు అవినీతికి కేంద్రంగా బళ్లారిని చేసుకున్న వ్యక్తులు దేశంలో అధికంగా బళ్లారి జిల్లాలో ఉన్న ప్రకృతిని కొల్లగొట్టారని, కావునా బళ్లారిలో మార్పు కోరి ఎన్నికల్లో తమ తీర్పు ప్రకటించాలని చెప్పారు. ప్రధాని మోదీ వెళ్లిన ప్రతిచోట అబద్ధాలు చెబుతున్నారు. రూ.15 వేలు ప్రజల ఖాతాలకు ఇంతవరకు పడలేదని, బ్లాక్ మనీ నియంత్రణకు నోట్ల బ్యాండ్ చేశారు. ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో ఆర్టికల్ 371జే జారీలోకి తీసుకొచ్చింది తమ కాంగ్రెస్ అని తెలిపిన ఆయన, దీనికి గతంలో బీజేపీ నాయకులు వాజ్‌పేయి, అధ్వానా వ్యతిరేకించారని, ఆర్టికల్ 371జే జారీతో 50 వేల ఈ ప్రాంతపు నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయని, లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం, ప్రయోజనం లభించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో బీజేపీ హింసను ప్రేరేపిస్తున్నదని ఆరోపించిన ఆయన, సంఘ సంస్కర్త, మహాదార్శనికుడు బసవన్నలాంటి మహాపురుషుల అడుగుజాడల్లో, ఆయన తత్వ సిద్ధాంతాలతో కాంగ్రెస్ రాష్ట్రంలో అడుగులు వేస్తుందని చెప్పారు. ఇదే సందర్భంలో బళ్లారి సిటీ క్షేత్రం అభ్యర్థి నారా భరత్‌రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చేసిన పుణ్యమేమో ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ గెలిచిన క్షేత్రంలో తాను పోటీ చేస్తుండడం ఆనందంగా ఉన్నదని, అఖండ బళ్లారి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలిచి తీరుతుందని చెప్పారు. అవినీతిరహిత బళ్లారిని నిర్మించేందుకు తనకు ఆశీర్వాదం ఇవ్వాలని హాజరైన ప్రజల కరతాళ ధ్వనుల మధ్య



మోతీ సర్కిల్‌లో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తున్న

చెప్పారు. రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బి.నాగేంద్ర మాట్లాడుతూ బీజేపీ ఈసారి ఎందుకో గజగజ వణికిపోతున్నదని, అవినీతి ప్రభుత్వాన్ని పీకి పారేసేందుకు మీరంతా పణంగా పెట్టాలన్నారు. 1999 మాదిరిగా జిల్లాలోని అన్ని క్షేత్రాల్లో గెలుపు సాధించి తీరుతుందని చెప్పారు. పార్టీ నాయకులు రణజీత్‌సుర్జీవాలా, అల్లం వీరభద్రప్ప, మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప, అల్లం ప్రశాంత్, ఆంజనేయులు, విష్ణుబోయపాటి, కాంగ్రెస్ కార్పొరేటర్లు, పదాధికారులు,

జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్‌నాసీర్ హుసేన్ వేదికపై అతిథులకు స్వాగతం పలికి రాహుల్‌గాంధీ హిందీ ప్రసంగాన్ని కన్నడభాషలోకి తర్జూమా చేసి ప్రజలకు వినిపించారు.

రాహుల్ ప్రసంగం జరుగుతుండగా, వర్షం కురవడంతో ప్రజలు కొంతసేపు ఉక్కిరిబిక్కిరి అయినా రాహుల్‌గాంధీ వర్షం తగ్గుతుంది, నా ప్రసంగం వినాలని చెప్పగా, వారంతా అలాగే కూర్చుండిపోయారు. అనంతరం వర్షం తగ్గుముఖం పట్టడంతో రాహుల్‌గాంధీ ప్రసంగం కొనసాగింది.

# ఉపాధ్యాయులకు కుటుంబ సంక్షేమ నిధి

## కొత్త పథకాన్ని ప్రారంభించనున్న టిఎస్ యుటిఎఫ్

## మే 2న నల్గొండలో ప్రారంభించనున్న నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అకాల మరణం చెందుతున్న ఉపాధ్యాయుల కుటుం బాలను ఆదుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) సరికొత్త పథకాన్ని ప్రారంభిం చనుంది. అ ర్థాంతరంగా మరణించిన ఉపాధ్యాయుల కు టుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి స్వాంతన చేకూర్చాలనే ఉద్దేశంతో కుటుంబ సంక్షేమ నిధి(ఎఫ్‌డబ్ల్యూఎఫ్) పథకానికి శ్రీకారం చుట్టింది. నల్గొండ జిల్లా టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం కేంద్రంగా సంఘ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఈ పథకం అమలు జరగనుంది. ఈ పథకాన్ని మే 2న నల్గొండలో ప్రారంభిం చనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఒక్కరి కోసం అందరూ.. అందరి కోసం ప్రతి ఒక్కరూ అనే నినాధంతో పరస్పర సంఘీబావం ప్రాతిపదికన జూన్ 30లోపు ఈ పథకంలో చేరి.. జులై 1 తరువాత నుంచి మరణించిన టీఎస్ యూటీఎఫ్ సభ్యుల కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందజేయ నున్నట్టు తెలిపారు. కనీసంగా 5వేల మందిని ఇందులో సభ్యులుగా చేర్పించి.. ప్రతి ఒక్కరి నుంచి రూ. 100 చొప్పున విరాళం వసూలు చేసి మరణించిన ఉపాధ్యా యుడి కుటుంబానికి 15 రోజుల్లో రూ. 5 లక్షలు అందించాలని లక్ష్యంగా నిర్ణయిం చుకున్నట్టు తెలిపారు. ఈ పథకం నిర్వహణ కోసం జనరల్ కౌన్సిల్, కార్యవర్గం, బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ అనే మూడు దొంతరల పాలకవర్గం ఎన్నుకోబడు తుందన్నారు. పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పడే వారకు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీనే ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యవర్గంగా రాష్ట్ర ఆఫీస్ బేరర్లుగా వ్యవహారిస్తారని చావ రవి తెలిపారు. ప్రస్తుతం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయం మేరకు చావ రవి ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా కె జంగయ్య, కార్యదర్శిగా ఎం రాజశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా టి లక్ష్మారెడ్డి, కోశాధికారిగా జి నాగమణి వ్యవహారిస్తారని తెలిపారు.

### మే 2న రాజీవ్ స్వగృహ ప్లాట్లకు లాటరీ: హెచ్‌ఎండిఎ

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ బండ్లగూడ, పోచారంలలో మిగిలిన ప్లాట్లకు సంబంధించిన లాటరీని మే 2వ తేదీన తీయనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు టోకెన్ మొత్తాన్ని చెల్లించిన వారు మాత్రమే అర్హులు. వచ్చిన దరఖాస్తులను అన్నింటికి సంబంధించి మే 2వ తేదిన ఉదయం 11గంటలకు లాటరీ నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

# చంద్రబాబు బతుకంతా అబద్ధాలే

## -అధికారంలో ఉంటే పెత్తందార్లు - అధికారంపోతే పేదలు, దళితులు బాబుకు గుర్తొస్తారు - రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగు నాగార్జున

**విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** వైజాగ్ వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు కొత్తరాగం రాష్ట్రంలో చంద్రబాబు లోకేష్‌ల పర్యటనలకు ప్రజల నుంచి స్పందన రాకపోవడంతో పాపం ఆ తండ్రీకొడుకుల ఆరాటం చూస్తున్నాం పేదరికం దళితులు అంటూ కొత్త కొత్త మాటలు... సరికొత్త రాగాలు పలుకుతున్న చంద్రబాబు మాటలను చూస్తే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. ఎన్నికలు ఓట్లు అవసరం అనుకున్నప్పడల్లా చంద్రబాబుకు కొత్తకొత్త మాటలు కొత్త హామీలు గుర్తుకొస్తున్నాయని అన్నారు. అందుకే ప్రజలు అమాయకులు తాను ఏం చెప్పినా నమ్ముతారనే భ్రమలో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు అని తెలిపారు. దళితుల పుట్టుకను అవమానించింది నువ్వు కాదా బాబూ ? గతంలో ఎవరైతే దళితుల్ని కించపరిచి అవమానపరిచారో నేడు వారే దళితులంటే ఎనలేని ప్రేమ ఉందంటూ మాయమాటలు చెబుతూ మభ్యపెట్టాలని చూస్తున్నారు. చంద్రబాబు దళితులిన ఉద్దేశించి గతంలో ఏమన్నాడో..అప్పట్లో దళితుల నుంచి చంద్రబాబు ఎంత బలమైన దళిత వ్యతిరేకి అనేది దళిత ద్రోహి అనేది అర్థమవడానికి ఈ వీడియోలు చూస్తే అర్థమవుతోంది. ఈ సందర్భంగా గతంలో దళితుల్ని ఉద్దేశించి హేళనగా అవమానకరంగా మాట్లాడిన చంద్రబాబు మాటల్ని టీవీస్క్రీన్‌పై ప్రసారం చేశారు. దళితుల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని ఆనాడు చంద్రబాబు మాట్లాడిన మాటలు రికార్డుల్లో ఇప్పటికీ భద్రంగా ఉంటాయి కదా... మరి ఈరోజు మాత్రం తాను అలా అనలేదు ఇలా అన్నానని నాలుక మడతేయడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను అని అన్నారు.నువ్వు దళితుల్ని చులకనగా మాట్లాడినప్పుడు వాళ్ళు నిన్ను ఛీత్కరించుకుంది నిజం కాదా..? అని చంద్రబాబుని ప్రశ్నిస్తున్నాను. అదే చంద్రబాబు కొడుకు లోకేష్...దళితులు ఏం పీకారు..ఎం పొడిచారు... అనిమాట్లాడిన మాటలు నిజం కాదా..? ఈ వీడియో, ఆడియో సాక్ష్యాలు కాదా..? వీడియో ఆడియో సాక్ష్యాలు ఉన్నా చంద్రబాబు దొరికిన దొంగలా తప్పించుకోవాలని చూస్తున్నాడు. బాబు బతుకంతా అబద్ధాలే.. 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా వెలగబెట్టి ఫార్టీ ఇయర్స్ పొలిటికల్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు బతుకంతా అబద్ధాలతోనే నడిచింది అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పెత్తందార్లుకు వత్తాసు పలికి..అధికారంలో లేనప్పుడు పేదల పేరుతో ఓట్లు దండుకోవాలని చూసే నయవంచకుడు ఈ చంద్రబాబు అని అన్నారు. స్కీముల పేరుతో ప్రతిదీ స్కాము చేసిన వ్యక్తి చంద్రబాబు పేదలపేరుతో సంక్షేమ పథకాలుపెట్టి, వాటి ముసుగులో తన పార్టీ కార్యకర్తలకు ఇష్టానుసారంగా దోచి పెట్టిన వ్యక్తి తద్వారా రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టిన పెద్ద గజదొంగ ఈ చంద్రబాబు ఇతను ఈ రాష్ట్ర రాజకీయాల్లో ఉండటం ఎంత దురదృష్టమో అందరూ ఆలోచించాలి చంద్రబాబు ఎంత అబద్ధాలకోరనేది అతను గతంలో మాట్లాడిన మాటలు చూస్తే తెలుస్తుంది వ్యవసాయం దండగన్నది ఈ ప్రభుద్ధుడే కానీ నా మాటల్ని వక్రీకరించారంటూ రైతుల దగ్గర మొసలికన్నీరు



కారుస్తాడు బీసీల తోకలు కత్తిరిస్తానన్నది చంద్రబాబు కాదా..? కానీ తానున్న సందర్భం వాతావరణం వేరు అంటూ ఈ రోజు కొత్తకొత్తగా మాట్లాడుతున్నారు. ఏనాడైనా బాబు అధికారంలో ఉన్నప్పుడు దళితులు గానీ ఆయన పార్టీలో పనిచేసిన దళిత నేతలు గానీ తలెత్తుకుని తిరిగారా..? అని అడుగుతున్నాను ఇందుకు చంద్రబాబు నుంచి సమాధానంరావలని నిలదీస్తున్నాను.

# తెలుగుభాష ఔన్నత్యంపై సమాలోచన సదస్సు

## తెలుగు విశ్వవిద్యాలయంలో వైభవంగా సాగుతున్న ఎన్టీరామారావు శతజయంతి ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గత మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్న డా. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో శుక్రవారం మూడవరోజు విశ్వ విద్యాలయంలోని సమావేశ మందిరంలో విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠం ఆధ్వర్యంలో తెలుగుభాషా ఔన్నత్యంపై సమాలోచన సదస్సు ఎంతో ఆసక్తికరంగా, ఉపయుక్తం జరిగింది. ఆచార్య జి.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య టి.కిషన్‌రావు, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ భట్టురమేష్ హాజరయ్యారు. సదస్సులో భాషాభివృద్ధిలో పత్రికల పాత్ర అనే అంశంపై సీనియర్ సంపాదకుడు డా. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రికలకు భాషే ఇంధనమని, ప్రాంతీయ భాషల అభివృద్ధితోనే పత్రికలు వర్ధిల్లుతాయని స్పష్టం చేశారు. తొలినాళ్లలో పత్రికల ద్వారా నార్ల వెంకటేశ్వరరావు, గోరాశాస్త్రి తదితరులు తెలుగుభాషకు చేసిన కృషి అనితరసాధ్యమన్నారు. నేటికీ తమిళ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రాంతీయ భాషాభిమానం తెలుగురాష్ట్రాల్లో ఎన్టీరామారావు తర్వాత కనసాగడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. భాష ఔన్నత్యం అంశంపై ఆచార్య వెన్నెలకంటి ప్రకాశం ప్రసంగిస్తూ భాషలన్నీ మానవ సంపర్క సాధనాలేనని, అన్నింటికీ భాషే ఆధారంగా నిలుస్తుందని, మనిషి మనుగడకు, కల్పనాశక్తికి భాషేమూలమని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఆచార్య పి.వారిజారాణి తెలుగు చలనచిత్రాలలో ఎన్టీఆర్ భాషా ప్రయోగాలనే అంశంపై మాట్లాడుతూ ఎన్టీరామారావుని దృష్టిలో పెట్టుకొని సినీరచయితలు సినిమాకు ఎంతో సందర్భోచితంగా సంభాషణలు, గీతాలను వ్రాసేవారని, తద్వారా ఆయన నటనా కౌశలం ప్రేక్షకుల మదిని అమితంగా దోచుకునేదని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో భాషా ప్రాధాన్యతపై ఆచార్య గారపాటి ఉమామహేశ్వరి మాట్లాడుతూ జాతీయ స్థూల ఉత్పత్తిలో 85శాతం వరకు మాతృభాషల ద్వారానే సమకూరుతుందని అభిప్రాయపడ్డారు. భాషలన్నీ గొప్పవేనని, వాటిని వాడుకుంటేనే విస్తృతమవుతాయని, వాడకం తగ్గితే ఆర్థికాభివృద్ధి కుంచించుకుపోతుందని స్పష్టం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంతాచార్యులు ఆచార్య వడ్డా సుబ్రహ్మణ్యం తెలుగు భాషకు ఎన్టీఆర్ చేసిన సేవ అనే అంశంపై ప్రసంగిస్తూ తెలుగు భాషాభిమానులలో డా. నందమూరి తారక రామారావు అగ్రగణ్యుడు, హిమశిఖరం లాంటివారని కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధం, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సదస్సుకు తెలుగు విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠాధిపతి డా. వై.రెడ్డిశ్యామల సమన్వయకర్తగా వ్యవహారించారు.



సదస్సులో పాల్గొన్న వక్తలు

### తెలంగాణ రచయితల పుస్తకాల ముద్రణకు విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయం

తెలంగాణ తెలుగు రచయితలకు తమ రచనలను ముద్రించుకోవడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయం అందజేస్తుందని రిజిస్ట్రార్ తెలిపారు. తెలుగుభాష, సాహిత్యం, కళలు, చరిత్ర, సంస్కృతికి సంబంధించిన సృజనాత్మక, పరిశోధనాత్మక, విమర్శ నాత్మక రచనల్లిన ఆర్థిక సహాయం కోసం పంపవచ్చాన్నారు. రచయితలు తమ దరఖాస్తును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని విస్తరణ సేవావిభాగం నుండి లేదా విశ్వ విద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సిటీ.ఏసి.ఇన్ నుండి పొంద వచ్చునని, దరఖాస్తును పూర్తిచేసి ఏదేని ముద్రణా సంస్థ నుండి పొందిన ఒక కొటేషన్‌ను తీసుకొని దరఖాస్తుకు జతపరచాలని సూచించారు. దరఖాస్తును 31-05-2023 తేదీలోగా ఇన్‌చార్జ్, విస్తరణ సేవావిభాగం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ పక్కన, హైదరాబాద్-500004 చిరునామాకు పంపాలని విశ్వవిద్యాలయం కోరింది.

# ఔటర్ రింగ్ రోడ్డు టోల్ లీజు భారీ కుంభకోణం

## బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్‌రోడ్డు టోల్ లీజు ఒక భారీ కుంభకోణం అని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 158 కిలోమీటర్ల హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ వసూలుకు 30 సంవత్సరాల సుదర్ఘీ కాలం పాటు ఐఆర్‌వి ఇన్‌ఫ్రా లిమిటెడ్ కంపెనీకి లీజులు ఇవ్వడం అన్యాయం అని, అక్రమం అని, ఇది చట్ట విరుద్ధం అన్నారు. 30 సంవత్సరాల లీజు మొత్తం రూ.7380 కోట్లు ఒకే సారి వసూలు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నించడం దుర్మార్గం అన్నారు. ఒక పక్క గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం ఓఆర్ఆర్ నిర్వహణను గాలికి వదిలేసి, లీజు డబ్బులు మాత్రం ఏ మాత్రం ఔచిత్యం లేదన్నారు.

# పంట నష్టం తెలుసుకునేందుకు నాలుగు బృందాల నియామకం

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వడగళ్లతో నష్టపోయిన పంటల వివరాలు తెలుసుకుని రైతులను పరామర్శించేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో నాలుగు బృందాలను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియమించారని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో మాట్లాడి, ప్రత్యక్షంగా పరిస్థితులు పరిశీలించి, పంట నష్టం వివరాలు, పంటల కొనుగోల్లు, జరుగుతున్న ఆలస్యం, తదితర అంశాలపై నివేదికలు ఇవ్వాలని సూచించారన్నారు.

బృందం 1లో మెదక్, రంగారెడ్డి జిల్లాలకు ఛైర్మన్‌గా గడ్డ ప్రసాద్‌కుమార్, సభ్యులుగా రామోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి బృందం 2లో కరీంనగర్, ఖమ్మం జిల్లాలు ఛైర్మన్‌గా బలరాం నాయక్, సభ్యులుగా కొండా సురేఖబృందం 3లో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు ఛైర్మన్‌గా జీవన్‌రెడ్డి, సభ్యులుగా పుష్పలీల, సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని, బృందం 4లోల వరంగల్ జిల్లా ఛైర్మన్‌గా అనిల్‌కుమార్, సభ్యులుగా పద్మావతిరెడ్డి, రాములు నాయక్‌లు ఉన్నారు.

కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిలు కమిటీలను సమన్వయం చేస్తారన్నారు. నాలుగు బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి, ప్రత్యక్షంగా పరిస్థితులను పరిశీలించి, పంట నష్టం వివరాలు, పంటల కొనుగోల్లు, జరుగుతున్న ఆలస్యం తదితర అంశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. నష్టం వివరాలు అంచనా వేశాక, పంట కొనుగోలు, ప్రభుత్వం నిర్లక్ష్యం తదితర అంశాలపై సమావేశమై ప్రభుత్వానికి నివేదిక, డిమాండ్‌లు ఇవ్వనున్నారు.

# దళితబంధు కాజేసిన నాయకులపై చర్యలు తీసుకోవాలి



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

- సీఎం కెసిఆర్ మాటలు నీటి మూటలు
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** దళితబంధు కాజేసిన నాయకులపై సిఎం కెసిఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. దళిత సమాజం తలదించుకునేలా కేవలం ఆరోపణలకే, ఎటువంటి ఆధారాలు లేకున్నా ఉపముఖ్యమంత్రి పదవి నుండి తాటికొండ రాజయ్యను సిఎం కెసిఆర్ తొలగించా రన్నారు. దళిత బంధు పథకంలో ఒక్కొక్కరి నుండి రూ.2 లక్షల నుండి 3 లక్షల వరకు వసూలు చేస్తున్నారని, ఆధారాలు ఉన్నాయని స్వయంగా సిఎం కెసిఆర్ చెబుతున్నా అవినీతిపరులు, కమీషన్లకు కక్కుర్తి పడిన ప్రజాప్రతినిధులపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదని నిలదీశారు. సిఎం కెసిఆర్ దళిత బంధు పథకాన్ని నీరుగార్చుతున్నారని ఆయన విమర్శించారు. అవినీతి పరులపై సిఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

కల్యాణలక్ష్మి లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులు సైతం వెచ్చించకపోతే ప్రయోజనం ఏముందని, ఎన్ని లక్షల బడ్జెట్ ప్రవేశపెడితే ఎం లాభమని అన్నారు. నిరుద్యోగ ఖాళీలు భర్తీచేస్తే వేతనాలు చెల్లించే స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని అన్నారు. దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ప్రజాప్రతినిధులు ఏ స్థాయిలో ఉన్నా చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# చారకొండ తహసీల్దార్ కార్యాలయంలో ఎసిబి దాడులు

**అచ్చంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** చారకొండ తహసీల్దార్ కార్యాలయంలో బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎసిబి డిఎస్పీ శ్రీకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. చారకొండ మండలం శేరిఅప్పారెడ్డిపల్లిలో సర్వే నెం.120, 121, 122 లలో మొత్తం 12 ఎకరాల భూమి 12 మందికి విక్రయించారు. గత ఫిబ్రవరి 7న 7 స్లాట్లు బుక్ చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వస్తే ఫిబ్రవరి 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 14 వరకు బుకింగ్ స్లాట్లకు రిజిస్ట్రేషన్లు చేయకుండా తహసీల్దార్ నాగమని, ధరణి ఆపరేటర్ రాజులు ఇబ్బందులకు గురిచేశారు. ఒక్కో దస్తావేజుకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఈ నెల 13న 4 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. వాటికి సంబంధించి రూ.1లక్ష ఇవ్వాలని సూచించారు.

# సైంధవ్ నుంచి మరో అప్‌డేట్




విక్టరీ వెంకటేష్, 75వ ల్యాండ్ మార్క్ మూవీ సైంధవ్...కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయన పల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఇందులో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలకపాత్ర ల్లో నటించనున్నారు. ఈ కీలకపాత్రల కోసం దర్శకుడు పెర్ఫామెన్స్‌ను ఎంపిక చేసుకున్నారు.. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిక్ ఈచిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు.. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫిమేల్ లీడ్‌గా నటిస్తోంది.. ఇటీవలే రుహానిశర్మ పాత్రను డాక్టర్ రేణుగా పరిచయం చేశారు.. శుక్రవారం ఈసినిమాలో మరో కీలకపాత్రను పరిచయం చేశారు. బ్యూటి ఫుల్ అండ్ టాలెంటెడ్ ఆ ండ్రియా జెర్మియా ఈచిత్రంలో జాస్మిన్ పాత్రలో నటిస్తున్నారు.. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్‌లో చేతిలో తుపాకీతో ఇంటెన్స్ లుక్‌తో కన్పించింది.. ఆండ్రియా, పోస్టర్‌లో స్పోర్ట్స్ బైక్‌ను కూడ గమనించవచ్చు... ప్రధాన తారాగణంగా పాల్గొంటున్న సైంధవ్ షూటింగ్ ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతోంది.. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తు న్నారు... సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తు న్నారు.. ఇతర నటీనటుల వివరాలను త్వరలో తెలియజేయ నున్నామని తెలిపారు.. ఈచిత్రాన్ని పాన్‌ఇండియా చిత్రంగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది..




# హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ గా 'మెన్ టూ'

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటసాల రియా సుమాన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం మెన్ టూ... లాన్ త్రెస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్‌రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్నిమే 26న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత మౌర్య సిద్ధవరం మాట్లాడారు.. మెన్‌టూ అనే ఫుల్ ఫన్ రైడర్‌లా ఉంటుందన్నారు. ఆడియెన్స్‌కు




ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ఫుల్ మీల్స్ లాంటి సినిమా మంచి టీం చేసిన ప్రయత్నం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు. సినిమాను మే 26న థియేటర్లలో విడుదలకానుందని తెలిపారు.. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ .జి.రెడ్డి మాట్లాడుతూ, మెన్స్ టూ.. సినిమాతోఎవరినో బాధపెట్టాలనే ఉద్దేశ్యం లేదన్నారు. ఓ విషయానిన ఓ కోణంలోనే కాకుండా మరో కోణంలో కూడ చూడాలని చెబుతూ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా మెన్ టూను రూపొందిస్తున్నామని అన్నారు. మే 26న భారీగా సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.



# ఖుషీ నుంచి సమంత బర్త్‌డే స్పెషల్ పోస్టర్

టాలెంటెడ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్రెస్ సమంత... వైవిధ్యమైన చిత్రాలతో దూసుకుపోతోంది.. విమెన్ సెంట్రిక్ మూవీస్‌తోనూ ఆకట్టుకుంటుంది.. రీసెంట్‌గా వచ్చిన యశోధ, శాకుంతలం చిత్రాల్లోని నటనతో మెప్పించింది.. త్వరలో తను ఖుషీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. గత ఏడాది రావాల్సిన సినిమా సమంత అనారోగ్య సమస్యల వల్ల ఆలస్యమైంది.విజయ్ దేవర కొండ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా సమంత బర్త్‌డే సందర్భంగా ఖుషీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేసింది .. చూడగానే ఆకుట్టకునేలా ఉన్న ఈ స్టిల్‌లో సమంత ఐడి కార్డు వేసుకుని ఏదో సాఫ్ట్‌వేర్ ఆఫీసులోకి వెళుతున్నట్టుగా ఉంది..తన లుక్ బర్త్‌డే మూడ్‌కు తగ్గట్టుగా చాలా జాయ్‌ఫుల్‌గా కన్పిస్తోంది.. ఈ సందర్భంగా తనకు విజయ్ దేవరకొండతో పాటు పలువురు సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలుపుతూ పోస్టర్‌ను అభినందిస్తు న్నారు.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటున్న ఖుషీ చిత్రానిన ఈ ఏడాది సెప్టెంబర్1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# 'ఉగ్రం' వపర్‌ఫుల్ టైటిల్ సాంగ్

నాంది చిత్రంతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరినరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. అల్లరి నరేష్,విజయ్ కనకమేడల, మరో పెద్ద హిట్ అందించనున్నారని ప్రమోషనల్ కంటెంట్ భరోసా ఇచ్చింది.. శుక్రవారం ఉగ్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల ఈ టైటిల్ సాంగ్ ట్రాక్‌ను హైలీ పవర్‌ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు.. గూస్



బంప్స్ తెప్పించే ఎమోషన్‌తో ఈ పాటను స్కోర్ చేసి స్వయంగా ఆలపించారు. చైతన్య ప్రసాద్ ఈ పాటకు పవర్‌ఫుల్ లిరిక్స్ అందించారు. టైటిల్ ట్రాక్ నరేష్ ఉగ్రరూపాన్ని ప్రజెంట్ చేసింది.. పాటలో కన్పించిన విజువల్స్ ఇంటెన్స్, గ్రిప్పింగ్ స్టన్నింగ్‌గా ఉన్నాయి... ఉగ్రం చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. వేసవి కానుకగా మే5న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

# ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే!



రష్మిక మందన్నా .. ఫ్యాన్స్ పెరుగు తున్న కొద్దీ అమ్మడు అందాల ఆరబోత ఓ రేంజ్‌లో ఉంటోంది.. బాలీవుడ్ భామ లకు ఏమాత్రం తగ్గకుండా తన గ్లామర్‌ను ప్రదర్శిస్తోంది.. దక్షిణాది నుంచి బాలీవుడ్ కు వెళ్లిన ఈ బ్యూటీ గ్లామర్ విషయంలో తగ్గేదేలే..అన్నట్టుగా ఉంటుందనే కామెంట్లు విన్పిస్తున్నాయి..తాజాగా ఈ భామ ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో అదరిపోయేరీతిలో తెగ రచ్చచేస్తు న్నాయి.. క్రీమ్ కలర్‌షార్ట్ వేసుకుని కుర్రకారు గుండెల్లో హీటు పుట్టించేలా ఉన్నాయని అంటున్నారు.. దగ్గర నుంచి తీసిన ఈ ఫొటోను చూస్తే ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. అమె అందానికో దండం అంటే ఏమోజీల ద్వారా నెటిజర్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తు న్నారు. కెరీర్ పరంగా చూస్తే రష్మిక ఇపుడు పుష్ప2తో బిజీగాఉంది.. అంతేకాకుండా సందీప్‌రెడ్డి వంగా, రణబీర్ కపూర్ కాంబోలో వస్తున్న యానిమల్ మూవీలో రష్మిక చేస్తోంది.వీటితోపాటు మరికొన్నిప్రాజెక్టులకు సైన్‌చేసింది..

# 'భోగి' చిత్రం ఫస్ట్‌లుక్ విడుదల

శ్రీ పి సీ క్రియేషన్స్ పతాకంపై ప్రదీప్ చంద్ర నిర్మాతగా వరుణ్ కె దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భోగి సక్సెస్ కథాంశంతో, యూత్ ఎంటర్‌టైన్‌గా రూపొందిన ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలను శరవేగంఆ జరుపుకుంటోంది.. త్వరలో విడుదలకు సిద్ధం అవుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ హీరోయిన్ హెబ్బాపటేల్, ప్రముఖ నిర్మాత డిఎస్ రావు, నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ విడుదల చేశారు.. ఈసందర్భంగా పాత్రికే యుల



తో పలు విశేషాలను తెలిపారు.. దర్శకుడు వరుణ్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సంఘటనలను వివరిస్తూ, సున్నితమైన అంశాలను నలుగురు మహిళలు ఏవిధంగా ఎదుర్కొన్నారు. అనే థ్రిల్లర్ కథాంశంతో ఈచిత్రాన్నిరూపొందించామని అన్నా రు.. నిర్మాత ప్రదీప్ చంద్ర మాట్లాడుతూ, చిన్న చిత్రమైనామంచి క్వాలిటీలో ఎక్కడా రాజీ పడకుండా ఈచిత్రాన్ని నిరిమంచామని, ఒక మంచి చిత్రాన్ని చూసిన అనుభూతిని మీకు తప్పకుండా ఈ చిత్రం కలిగిస్తుందని అన్నారు. అతి త్వరలో ట్రైలర్‌ను , ఆ తర్వాత చిత్రాన్ని విడుదల చేస్తామన్నారు.. ఈచిత్రంలో ప్రార్ధన, రాజ్యలక్ష్మి, శృతి , సిరి సిద్దు, సతీష్ తదితరులు నటించారు.

# ఆడియెన్స్‌ను మెప్పించేలా 'వ్యవస్థ'

వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తూ ఆడియెన్స్ హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకుని దూసుకెళ్తున్న ఓటిటి మాధ్యమం జీ5 సక్సెస్‌ఫుల్ సినిమబాలు, సిరీస్‌లు షోస్‌తో ఆకట్టుకుం టున్న ఈ టాప్ ఓటిటి మాధ్యమంలో ఏప్రిల్ 28 నుంచి వ్యవస్థ స్ట్రీమింగ్ కానుంది.. ఈ కోర్టు రూమ్ డ్రామా సిరీస్‌ను ఓయ్‌ఫేమ్ ఆనంద్ రంగ తెరకెకి ్కంచారు.. గురువారం సిరీస్ లాంచ్ డే ప్రెస్‌మీట్ నిర్వహించారు. క్రియేటివ్ డైరెక్టర్ లేఖ మాట్లాడుతూ, జీ5 సపోర్ట్‌తో వ్యవస్థ కాన్సెప్ట్‌ను చక్కటి కోర్టు రూమ్ డ్రామాగా రూపొందించామన్నారు.. ఇలా అని కాకుండా ఎంగేజింగ్‌గా ఉంటుందన్నారు. జీ5 సౌత్ కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ సాయితేజ్ మాట్లాడారు.. ప్రతిరెండు నెలలకు



ఓసారి జీ5 బ్లాక్ బస్టర్ కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందిస్తోందన్నారు.. పులి మేక వంటి బ్లాక్‌బస్టర్ సిరీస్ తర్వాత వ్యవస్థ అనే సిరీస్‌తో మీ ముందుకు రాబోతున్నామన్నారు. ఇది కూడ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. ఆనంద్, రంగ గారు అద్భుతంగా డైరెక్టు చేస్తే , పట్టాభిగారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందించారన్నారు. హెబ్బాపటేల్ పాత్ర ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. త్వరలోనే వ్యవస్థ 2తో ప్రేక్షకుల ముందుకు వస్తామని ఆశిస్తున్నామన్నారు.. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొడ్యూసర్ వెంకట కృష్ణ, సంయుక్త, హెబ్బాపటేల్, కార్తీక్ రత్నం, దర్శకుడు ఆనంద్ రంగ , సంతప్‌రాజ్ తదితరులుమాట్లాడారు. కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియదర్శిని, శ్రీతేజ,గురు రాజ్, శ్రీవాణి, సిరీస్ లీడ్ దుఇనయా, క్రియేటివ్ లీడ్ సుహాసిని పాల్గొన్నారు.

# అందుకే నా సినిమాలను ఇష్టపడతారు

## తన సక్సెస్ సీక్రెట్ చెప్పిన శేఖర్ కమ్ముల

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల సందడి చేశారు. యూని వర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 24వ ఎడ్యుకేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌ను శేఖర్ కమ్ముల ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ఈఫిల్మ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి శేఖర్ కమ్ముల మాట్లాడారు.. ఈ వేడుకకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ అంటే బిర్యానీ, ఇరానీ చాయ్ కేక ఆదు. గొప్ప ప్రేమకు నిలయం అన్నారు. ఈ విషయం నా సినిమా ద్వారా చెప్పానని అన్నారు. కానీ ఇక్కడ చాలా మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు




న్నారు కాబట్టి మరోసారి చెబుతున్నా.. హైదరాబాద్‌ను చూస్తే ఎవరైనా ప్రేమలో పడాల్సిందే అన్నారు. కుల్ కుతుబ్‌షా బాగమతిల ప్రేమ చాలా అందంగా ఉండేదని అన్నారు.. మూసీ నది ఒడ్డున వారి ప్రేమ గొప్పగా సాగిందన్నారు. వారి ప్రేమకు నిదర ్శనంగా అప్పట్లో ప్యారనాపూల్ బ్రిడ్జి కట్టారన్నారు.. ఇపుడు దాన్ని మనం పూరానాపూల్ బ్రిడ్జి అంటున్నామన్నారు.. హైదరాబాద్ అంటే అంత ప్రేమ మనకు.. సినిమాలతో కూడ ఇక్కడ ప్రేమలో పడొచ్చు అని అన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి సినిమాలు వచ్చాయి. మన ప్రాంతం, మన దేశం అని కాకుండా ప్రపంచ మంతా చూసి సినిమాలు వస్తున్నాయని అన్నారు. ఈ రోజు మనం లేకున్నా రేపు మన సినిమాలుబతికే ఉంటాయన్నారు.. సినిమా అనేది నా దృష్టిలో ఏంటంటే.. మంచిని ప్రోత్స హించేలా ఉండాలన్నారు. సినిమా ద్వారా మంచి మార్పును తీసుకొచ్చేలా ఉండాలన్నారు.. ఇదే విషయాన్ని నేను నా సినిమాల ద్వారా ప్రయత్నిస్తుంటానని అన్నారు. సినిమా అనేది యూని వర్సల్‌గా ఉండాలని, న్యూయార్క్‌లో బాష తెలియనివారు కూడ చూస్తే అర్థం కావాలన్నారు. సిని మాకు యూనివర్సల్ అప్పీల్ ఉండాలన్నారు.. ఇవాళ తీసిన సినిమా మరో పదేళ్లయినా చూసేలా ఉండాలన్నారు. పాత పడకూడదు అన్నారు. అది చూశాక గర్వపడేలాఉండాలన్నారు.. పిల్లలతో కలిసి చూసేలా ఉండాలన్నారు. కానీ ఇది ఎలా సాధ్యమంటే.. సాధ్యమవుతుందని నేను నమ్ము తున్నానని అన్నారు. అందుకే కిందిస్థాయి నుంచి ఆలోచించటం మొదలు పెట్టాలని అన్నారు. డాకు ్యమెంటరీ తీసినా, ఫిల్మ్ తీసినా , ఎక్కడ పోస్టు చేసినా దిగువస్థాయిని ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.. ఎంపథితో చూడాలన్నారు.. మనిషి, జంతువు వైపు ఆలోచిస్తే జంతువు తీసుకోవాలి... అందుకే చాలా మంది నా సినిమాలను ఇష్టపడతారని అన్నారు.విద్యార్థులు మీరు ఏం కల కంటున్నారో వాటిని సాధించేందుకు కృషిచేస్తే గొప్పవాళ్లు అయినట్టే అన్నారు.. అనంతరం ఈఫిల్మ్ ఫెస్టివల్‌లో డాకు ్యమెంటరీ, షార్ట్‌ఫిల్మ్ సహా ఇతర విభాగాల్లో విజేతలుగా నిలిచిన13 మందికి శేఖర్ కమ్ముల ట్రోఫీతోపాటు సర్టిఫికెట్లును అందజేసి వారితో ఫొటో దిగి ఉత్సాహ పరి చారు.

# పసిపిల్లలకు ఎసి వేస్తున్నారా?



**ఎండలకు మనమే తట్టుకోలేకపోతున్నాం. ఇక పసివాళ్ల సంగతేంటి? 'అందుకేగా ఎసి ఏర్పాటు చేశాం అంటారా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే కొత్త సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది.**

- పిల్లలు గదిలో ఉన్నప్పుడు ఎసి వేయొద్దు. ముందుగానే వేసి, వాతావరణం చల్లబడ్డాకే పిల్లల్ని గదిలోకి తీసుకెళ్లాలిం. ఉష్ణోగ్రత 27 డిగ్రీలకంటే తగ్గకుండా చూసుకోవాలి. చల్లదనం నేరుగా వారికి ముఖానికి తగలకుండా చేసుకోవాలి.
- ఏకధాటిగా వేసి ఉంచాల్సిన పనిలేదు. గది చల్లబడింది అనిపించాక ఆపేయొచ్చు. తలుపులు తరచూ తెరవకుండా ఉంటేచాలు.
- ఎసి గాలికి పిల్లల లేద చర్మం పొడిబారుతుంది. కాబట్టి, ఎక్కువగా మాయిశ్చరైజర్ రాయండి. చేతులు, కాళ్లు కప్పే దుస్తుల్ని వేయాలి. ఇవి చలి నుంచి వారిని కాపాడతాయి. టోపీని కూడా పెట్టండి. దుప్పటి కప్పుతుంటే మోచేతుల కిందకే ఉండేలా చూసుకోండి.
- నిర్ణీత కాలవ్యవదుల్లో తప్పకుండా సర్వీసింగ్ చేయించండి. దీనిలోనూ దుమ్ము చేరుతుంటుంది. ఈ సూక్ష్మకణాలు వాళ్లలో ఆస్తమా, అలర్జీలకు కారణమవుతాయి. అందుకే సర్వీసింగ్ తప్పనిసరి.
- ఇంట్లో ఒక గదిలోంచి ఇంకో గదిలోకి పిల్లల్ని తీసుకెళ్లడం మామూలే. కానీ ఒక్కసారిగా చల్లటి వాతావరణం నుంచి వేడి ఉన్న ప్రదేశంలోకి తీసుకెళ్లొద్దు. ఇది అనారోగ్యానికి దారి తీస్తుంది. ❑

# క్యాబేజీ చనా దాల్

**కావలసిన పదార్థాలు :** క్యాబేజి – ఒకటి, శనగలు– అర కప్పు, పచ్చి కొబ్బరి–అర కప్పు, కల్లి ముక్కలు– అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు– అయిదు, కరివేపాకు–రెండు రెబ్బలు, పచ్చిమిర్చి–ఒకటి, పసుపు–అరస్పూను, కారం–అరస్పూను, ఆవాలు, జీలకర్ర–అర స్పూను, కొత్తిమీర తరుగు– స్పూను, ఇంగువ–చిటికెడు, ఉప్పు, నూనె, నీళ్లు–తగినంత.

**తయారు చేసే విధానం :** ముందుగా శనగల్ని గంట పాటు నానబెట్టాలి. పాన్‌లో నూనెవేసి ఆవాలు, జీలకర్ర చిటపటలాడించి ఇంగువ, ఉల్లి, వెల్లుల్లి ముక్కలు, కరివేపాకు కలిపి వేయించాలి. దీంట్లోనే క్యాబేజీ, పచ్చి శెనగలు, మిర్చి వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అవసరమైతే అర కప్పు నీళ్ల కూడా వేయొచ్చు. క్యాబేజీ సగం ఉడికాక కొబ్బరి కలిపి మళ్లీ మూత పెట్టాలి. అయిదు నిమిషాల తరవాత స్టవ్ కట్టేసి పైన కొత్తిమీర తురుము చల్లాలి. ❑

# స్వయం సహాయక బృందాల ఏర్పాటుతో..



**ఉన్నత విద్య నభ్యసించిన ఆమె.. పెళ్లి తర్వాత కట్టుబాట్లకు విలువిచ్చి ఇంటికే పరిమితమైంది. అయితే ఆ గ్రామంలోని మహిళలు కనీస అవగాహన లేక ఎలా వెనకబడ్డారో గమనించి.. వారిని సాధికారత దిశగా నడిపించాలనుకుంది. అందుకోసం స్వయం సహాయకబృందాలను ఏర్పాటు చేసింది. ఆమే మధ్యప్రదేశ్‌కు చెందిన నీతూ నాగ్‌పురి ఆ విశేషాలు తన మాటల్లోనే...**

**మార్పు లేదని బాధపడితే సరిపోదు...** అందుకోసం మొదటి అడుగు మనమే వేయాలనేది నా తత్వం. మాది బాలాఘాట్ జిల్లాలోని థేమా అనే చిన్న పల్లెటూరు. హిందీలో పిజి చేశాను. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నప్పుడే పెళ్లికుదిరింది. మావారిది ఈ దగ్గర్లోని బొడా అనే గ్రామం. పెళ్లయ్యాక అత్తింట్లో అడుగుపెట్టిన కొన్ని రోజులకే.. ఆ ఊరి మహిళల స్థితిగతులు అర్థమయ్యాయి. వారెవరికీ కనీస స్వేచ్ఛ లేదు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవించే ఈ ఊళ్లో ఆడవాళ్ల పరిస్థితి. జీవనవిధానం మారాలంటే వారు ఆర్థిక సాధికారత దిశగా అడుగువేయాలని భావించా. ఆ మార్పుకి నేను ముందడుగు వేయాలనుకున్నా. నా ఆలోనను మా వారికి చెప్పాను. ఆయన చాలా సంతోషించి నాకు వెన్నుదన్నుగా నిలుస్తానన్నారు.

**స్వయం సహాయక సంఘాలతో..**

మా గ్రామంలో మొట్టమొదటి స్వయం సహాయక సంఘాన్ని 2017లో ప్రారంభించాను స్థానిక మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఇల్లిల్లూ తిరిగేదాన్ని. ఈ కార్యక్రమాలతో రోజంతా తీరిక లేకుండా గడిపేదాన్ని. ఆ సమయంలో నా భర్తే ఇంటి పనుల్లో సాయం చేసేవారు. రెండేళ్ల బాబుని అత్తమామలు చూసుకునేవారు. కొన్నిసార్లు పిల్లాడు నన్ను వదిలిపెట్టలేనప్పుడు వెంట సమావేశాలకు తీసుకెళ్లేదాన్ని. మహిళల్లో మార్పు తీసుకువస్తానని చెప్పినప్పుడు నన్ను మొదట నమ్మింది నా భర్తే ఇప్పుడు ఊరు ఊరంతా నాపై నమ్మకాన్ని ఉంచింది. ఈ క్రమంలో మా బంధువు తారా నాగ్‌పురి నా ప్రయాణంలో తోడయ్యారు. ఇద్దరం కలిసి పది స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేశాం. ఇంతకు ముందు కుటుంబ పెద్ద ఇచ్చిన కొద్దిపాటి మొత్తాన్నే ఆడవాళ్లు వ్యక్తిగత అవసరాలకు వినియోగించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు వారి చేతిలోనూ ఎక్కువ మొత్తంలో డబ్బు ఉంటోంది. దీనిద్వారా వారు పొదుపూ, మదుపూ చేయ గలుగుతున్నారు. అంతకు ముందు 7 నుంచి 8 వేలు ఉన్న వారి నెలవారీ ఆదాయం ఇప్పుడు పదివేలకు పెరిగింది. మహిళలు ఈ మొత్తాన్ని పిల్లల చదువుల కోసం వినియోగిస్తారు. మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. వ్యవసాయం, స్టాక్స్ వంటి వాటి గురించిన సమాచారం తెలుసుకుంటున్నారు. మా ఊరి మహిళల్లో వచ్చిన చైతన్యం గురించి తెలిసిన రిలయన్స్ ఫౌండేషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఆర్‌ఎఫ్‌ఐఎస్) మా గ్రామంలో మరిన్ని సేవాకార్యక్రమాలకు చేయూత నివ్వాలనుకుంది. ముఖ్యంగా వ్యవసాయంలో దిగుబడులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ సలహాతో ఎకరాకు రూ.400 ఖర్చుతోనే ఆకుతొలుచు పురుగుని అరికట్టి అధిక దిగుబడులను సాధజంచగలిగాం. భవిష్యత్తులో సామూహిక వ్యవసాయానికి ప్రణాళికలూ వేసుకుంటున్నాం. ❑



# వేసవిలో కూల్ కాటన్స్!

వేసవిలో కాటన్ దుస్తులు చుడీదార్లు, చీరలే కళ్ల ముందు మెదులుతాయి. కానీ వీటికన్నా వినూత్నంగా కనిపించే గౌన్ ఫ్రాక్స్ కూడా ఉంటాయి. అమ్మాయిలు వాటితో కూడా సమ్మర్‌లో కూల్‌గా, స్టయిల్‌గా కనిపించవచ్చు.







**చెలి చిట్కా**



గట్టిపడిన బూట్ పాలిష్‌కు కొద్దిగా టర్పంటైన్ చేరిస్తే చాలు.. మళ్లీ సులువు గా వాడుకోవచ్చు.

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో పక్క తడపడం-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు:** తరుచు యూరినేషన్, యూరిన్ సరిగా రాకపోవడం, మూత్రం వచ్చే ముందు ముక్కడం, చుక్కలు చుక్కలుగా మూత్రం పడడం నిద్రా భంగం, అలసట, దప్పిక ఎక్కువగా ఉండడం గిల్టీ ఫీలింగ్, సిగ్గుపడడం, ఎవ్వరితోను సరిగా కలవలేక పోవడం ఉంటుంది.

**రిస్క్:** ఫ్యామిలీ హిస్టరీ, ఎడిహెచ్‌డి, బుద్ధి మాంద్యం, థైరాయిడ్ కిడ్నీ వ్యాధులున్న పిల్లలు స్ట్రెస్, ఆందోళన ఉన్నవారిలో, పోషకాహార లోపం ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** అలసట, ఫ్రస్టేషన్, యూరిన్ ఇన్ఫెక్షన్, ఆంగ్జైటీ న్యూరోసిస్, ఆత్మనూన్యత భావం, రాషెస్ (పొక్కులు), చదువులో, ఆటల్లో వెనకబడిపోవడం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** చైల్డ్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీ, ఫిజికల్ ఎగ్జామినేషన్, రక్తం, మూత్రం పరీక్షలు, కల్చర్‌టెస్ట్, ఎక్స్‌రే, స్కానింగ్ ద్వారా నిర్ధారాంచవచ్చు.

**జాగ్రత్తలు :** చికిత్స : పిల్లలకి సంవత్సరం నుండే టాయిలెంట్ ట్రైనింగ్ ఇవ్వాలి. పిల్లలు నిద్రపోయేముందు, మధ్యలో రెగ్యులర్‌గా లేపిమూత్ర విసర్జన చేయించాలి. క్రింద రబ్బర్ షీట్ వేయాలి. సాయంత్రం నుండి నీళ్ళు, జ్యూస్‌లు త్రాగించరాదు. రాత్రి 7-8 గంటలకే భోజనం పెట్టాలి. అంటే నిద్రపోయే 2 గంటల ముందే భోజనం పెట్టాలి. భోజనం పెట్టిన వెంటనే నిద్రపుచ్చరాదు. చీకటి పడిన తర్వాత కాఫీ, టీ కోలా, కూల్‌డ్రింక్స్, సోడా చల్లని జ్యూస్‌లు, చెరుకురసం, ఐస్ క్రీమ్స్, చల్ల నీళ్ళు ఇవ్వరాదు. పిల్లలు ప్రశాంతంగా నిద్రపోయేలా తల్లిదండ్రులు లేదా పెద్దలు కబుర్లు, కథలు, మంచి విషయాలు చెప్పడం వల్ల స్ట్రెస్ తగ్గి నిద్రలో మూత్రం వస్తున్నప్పుడు పిల్లలు మేలుకునేలా చేస్తుంది. ఇంట్లో ప్రశాంత వాతావరణం ఉండాలి. పిల్లల ముందు తల్లి దండ్రులు కొట్లాడరాదు. లైఫ్ స్టయిల్ అలవాట్లు మార్చాలి. మూత్రాశయం, యురెటర్స్ బలింగా ఉండడం కోసం మంచి పోషకాహారం, ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు ఆడించాలి. పిల్లల్ని తిట్టడం, కొట్టడం, పనిష్మెంట్ ఇవ్వరాదు. వాళ్ళను వాళ్లంతట వాళ్ళే లేచి బాత్‌రూమ్‌కి వెళ్లి మూత్ర విసర్జన చేసేలా ఎంకరేజ్ చేయాలి. అవసరమైతే గిఫ్ట్‌లు ఇవ్వాలి. ముందు ఇంట్లో వాళ్ళు ఆందోళన పడకుండా సమస్యని సరిదిద్దాలి. ఓట్స్, కార్న్‌ఫ్లేక్స్, గోధుమ పొట్టు, వాల్‌నట్స్, కిస్‌మిస్‌లు, ఫైబర్ ఉన్న ఆహార పదార్థాలు, అరటి, ఆపిల్,ద్రాక్ష, దానిమ్మ వంటి పండ్లు, క్యారట్, దోస ఆకుకూరలు, కాయకూరలు, వెజటబుల్ సలాడ్స్, తులసి రసం ఇవ్వాలి. బెడ్‌రూమ్‌లో చీకటిగా ఉండకుండా బెడ్‌లైట్ ఉంచాలి. స్కూల్ మారినా, ఇల్లు మారినా, ఇంట్లో క్రొత్తమెంబర్ వచ్చినా, ఎవరైనా చనిపోయినా, స్నేహితుల కామెంట్స్, అర్థం లేని భయాలు, టివిలో దయ్యాల సినిమాలు, సెల్ ఎక్కువగా చూడడం చేయరాదు. అవసరమైతే బిహేవియర్ థిరపీ, హార్మోన్ రిప్లేస్ థిరపీ, సైకాలాజికల్ థిరపీ, బెడ్‌వెట్టింగ్ అలారమ్స్, మందులు, యురెత్రల్ డైలాటేషన్ వంటి సర్జరీలు 7-8 సంవత్సరాలు దాటిన పిల్లల్లో డాక్టర్ సలహాల్ని పాటించాలి.

**హోమియో చికిత్స :** కాల్కేరియాకార్బ్ బొద్దుగా ఎదుగుదల లోపం ఉన్న, జలుబు, టాన్సిలైటిస్ ఉన్న వారిలో ప్రక్క తడపడం వుంటే ఈ మందు ఇవ్వవచు . సినా కడుపులో పురుగులున్నప్పుడు కాష్టికం – మూత్రశయ కండరాల బలహీనత ఉన్నప్పుడు వాడవచ్చు. ఇవేగాక కాంథరిస్, కాలీఫాస్, స్పైజీలియా, ఆసిడ్‌ఫాన్ వాడవచ్చు. ❑



# లిప్ బామ్ చేసేద్దామా !



లిప్ అందాన్ని కాపాడుకునే తాపత్రయంతో ఈ మధ్య సౌందర్య ఉత్పత్తులను తెగ వాడేస్తున్నారు. అయితే, వీటిల్లోని హానికారక రసాయనాలు దీర్ఘకాలంలో అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి. వీటికి బదులు సహజ సౌందర్య ఉత్పతులు వాడాలనుకుంటే.. సులువుగా తయారు చేసుకోగలిగిన వాటిల్లో లిప్‌బామ్ ఒకటి. దీని తయారీకి టేబుల్ స్పూన్ చొప్పున షియా బటర్, బీస్ వ్యాక్స్‌లను ఓ గిన్నెలో ఇ తీసుకోవాలి. ఈ మిశ్రమానికి రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె చేర్చి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయాలి. కరిగేవరకూ ఈ మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. తర్వాత దాన్ని కిందకిదింపి మూత ఉన్న చిన్న గాజు డబ్బాలో పోయాలి. చివరగా ఈ ద్రవానికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని కూడా చేర్చి చల్లారనిస్తే సరి నేచురల్ లిప్‌బామ్ తయారైపోతుంది. అందాన్నీ ఆరోగ్యాన్నీ కూడా పెంచుతుంది. ❑

# వాలి, రావణ మైత్రీ బంధం



విశ్రవసుని కుమారుడు రావణాసురుడు రావణుడు శివుని గురించి ఘోర తపస్సు చేసెను. ఒక వేయి దివ్య వత్సరాలకో శిరసు చొప్పున దేవమాన కాలము ప్రకారం పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసి తన పదిశిరసులను మహాశివునికి అర్పించి ఎన్నో వరములను పొందినాడు. ఆ అహంకారం తలకెక్కగా, సమస్త లోకాలలో రాజులందరినీ జయించి మహావీరుడుగా పేరొందినాడు రావణుడు కాలమావిధముగా గడచుచుండ వానరశ్రేష్ఠుడైన వాలియొక్క బలపరాక్రమాదులనుగూర్చి వినినాడు ఏమైనా వాలిని కూడా జయించి మరెవరూ తనంతటి పరాక్రవంతుడు ఇచ్చట ఉండరాదని తలంచాడు రావణుడు. వెంటనే రావణుడు వాలి నివసించు కిష్కింధకు పయనమాయెను కిష్కింధలో ప్రవేశించి, వాలిని గూర్చి వాకబు చేయగా వారు భయముతో రావణుని చూచి వణకుచూ మా ప్రభువు యథావిధిగా నలుసముద్రములలో స్నానమాచరించి వచ్చునని పలికినారు వెంటనే రావణుడు వాలిని వెదుకుతూ పోయి దక్షిణ సముద్రములో స్నానమాచరించి, సూర్య భగవానునకు అర్ఘ్యము విచ్చుచుండ, వెనుక నుండి వెడలి గట్టిగా వాలిని వాటేసుకునగా, అది గమనించి, ఏమీ తెలియనటుల వాలి వానిని తన రెండు బాహువులందుగట్టిగా నొక్కి ఇరికించి పట్టుకొని ఎగురుతూ మిగిలిన మూడు సముద్రాలలో మునకలు వేయించె తదనంతరతం రావణునిపై నుండి క్రిందకు జారవిడచెను వాలి. అంతరావణుడు, గడగడవణకుచూ, వాలికి పాదాక్రాంతమైనాడు. నాటి నుండీ వారిరువురూ ఎంతో సఖ్యతతో మెలగుతూ వచ్చినారు. తదనంతరకాలమున వాలి, రావణుల దుష్కృత్యములవలన శ్రీరాముని చేతిలో హతులైనారు.

**- మల్లాది సోమేశ్వర శర్మ**

# సెలవుల్లో పిల్లలకు..

**ఇన్నాళ్ల తీరిక లేకుండా గడిపేసిన పిల్లలు. ఈ రెణ్నెల్లు ఇల్లు పీకి పందిరే స్తారు. అలాంటి చిచ్చర పిడుగుల అల్లరికి అడ్డుకట్ట వేయాలంటే వాళ్లకీ సరదాగా కాస్త పని చెప్పండి.**

- అసలు పిల్లలు ఈ సెలవుల్లో ఏం చేయాలనుకుంటున్నారో వారి చేతే ఓ కాగితంమీద రాయించండి. వారి ఆలోచనలు, అభిరుచులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. దానికి తగ్గట్లే ప్రణాళిక సిద్ధం చేయండి.
- ఇప్పటి వరకూ హోంవర్క్‌లు, పరీక్షలు. పిల్లలకు విసుగు, ఒత్తిడి తెప్పించి ఉంటాయి కాబట్టి చదువుకు భిన్నంగా ప్రకృతితో మమేకం చేయండి. మట్టితో బొమ్మలు చేయించడం, ఆరుబయట పరుగులు, సృజన్మాతకతకు మెరు గు పెట్టుకునేలా వృథాతో ఉపయెగపడే వస్తువుల తయారీ వంటివి నేర్పించండి.
- పిల్లల్లో పఠనాసక్తి పెంచాలంటే.. మంచి మంచి కథల్ని పరిచయం చేయాలి. వారికి చిన్న చిన్న కథల పుస్తకాలను బహుమతిగా ఇవ్వండి. అప్పుడప్పుడు గ్రంథాలయాలకు తీసుకెళ్లండి. చదివి వినిపించండి. సరదాగా మీరు చదివించుకోండి. ఇవన్నీ వారికి చదవాలనే ఆసక్తిని పెంచుతాయి. ఈ సెలవుల్లో కొత్త కోర్సు నో, వారి అభిరుచికి సానపెట్టుకునే అంశంలోనో శిక్షణ ఇప్పించండి. వారిలో కొత్త ఆసక్తులు మొదలువుతాయి.



# క్యాష్‌రిచ్ లీగుల్లో క్రికెటర్లకు భారీ ఆఫర్లు!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌వచ్చిందంటే చాలు క్రికెటర్లకు కాసుల వర్షం కురుస్తుంది. ఏడాది పొడవునా తమ దేశానికిప్రాతినిధ్యం వహించినా అందనంత మొత్తం కేవలం రెండునెలలు ఐపిఎల్ ఆడితేచాలు భారీ మొత్తంనగదు ఆటగాళ్ల బ్యాంకు ఖాతాకు చేరుతోంది. ఐపిఎల్ సూపర్ డూపర్ హిట్‌కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఐపిఎల్ తరహాలోనే లీగ్‌లు వస్తున్నాయి. ఐపిఎల్ ఫ్రాంచైజీలు సైతం కరేబియన్‌ప్రీమియర్‌లీగ్, సౌతాఫ్రికా టి20 లీగ్, యుఎఇకి చెందిన ఐపిఎల్‌టి20లీగ్‌ల్లో ఐపిఎల్‌ఫ్రాంచైజీ జట్లు ఏర్పాటుచేసాయి. త్వరలోనే అమెరికా వేదికగా మేజర్ లీగ్‌క్రికెట్ మొదలు కాబోతోంది. సౌదీ కూడా రిచ్ టి20 లీగ్ సన్నాహాలుచేస్తోంది. ఈక్రమంలో ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అంతర్జాతీయ క్రికెటర్లపై ఫోకస్ పెంచాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేలా ఆరుగురు ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్లముందు ప్రపోజల్‌పెట్టాయి. ఇందుకోసం కళ్లుచెదిరే మొత్తం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు వారికి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఇంగ్లండ్ ఆటగాడకి ఇఏడాదిక రూ.50



కోట్లవరకూ చెల్లించేందుకు ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపిస్తున్నాయి. ఇంగ్లీష్‌క్రికెటర్లు ఒకే చెపితే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఏడాదిపొడవునా లీగ్‌ల్లో ఆడాల్సి ఉంటుంది. ఫుట్‌బాల్ లీగ్‌ల తరహా క్రికెట్ లీగ్‌లుకూడా మరింతశక్తివంతం అవుతాయి.

ఏటా టి20 క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. క్రికెటర్లుసైతం లీగ్‌లోనఆ ఆడేందుకు ఆసక్తిచూపుతున్నారు. దీనితో లీగ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అలాగే ఎన్ని లీగ్‌లు ఆడాలన్న అంశంపై పరిమితులు విధించేయోచనలో కూడా క్రికెట్‌బోర్డులున్నాయి. యుఎఇ, దక్షిణాఫ్రికా, కరీబియన్, అమెరికా లీగ్‌ల్లో జట్లు ఉండటంతో ఫ్రాంచైజీలు మిలియన్ డాలర్ల ఆఫర్లుఇచ్చేందుకు వెనుకాడటంలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లతోనూ ఈ చర్చలుజరుగుతున్నాయని వినికిడి. ఒక్కో క్రికెటర్‌కు ఏడాదికి రెండు మిలియన్లనుంచి ఐదు మిలియన్ల పౌండ్లవరకూ ఫ్రాంచైజీలు ఆఫర్లు ఇస్తున్నాయి. ఇంగ్లండ్‌కాంట్రాక్టులున్న క్రికెటర్లకు ఇచ్చే మొత్తంతోపోలిస్తే ఈమొత్తం ఐదు రెట్లు అధికం. దీనితోక్రికెటర్లు కూడా ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు.



# వన్డేల్లో పాకిస్థాన్ సరికొత్త రికార్డ్

**ఇస్లామాబాద్:** వన్డే ఇంటర్నేషనల్స్‌లోపాకిస్థాన్ జట్టు కొత్త రికార్డు సాధించింది. ఇప్పటివరకూ ఈ రికార్డు ఆస్ట్రేలియా, భారత్ పేరుమీదే ఉంది. ఈ రెండుదేశాల సరసన ఇపుడు పాక్‌చేరింది. న్యూజిలాండ్‌పై తొలి వన్డేలో సాధించిన విజయం ఇందుకు నిదర్శనం. న్యూజిలాండ జట్టు ప్రస్తుతం పాక్‌లో పర్యటిస్తోంది. ఐదుచొప్పున టి20 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడేందుకు కివీస్ పాక్‌లో అడుగుపెట్టింది. బాబర్ ఆజమ్ సేనతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ సమంచేసుకుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లో పాక్ విజయం సాధిస్తే మూడు ఐదు మ్యాచ్‌లను న్యూజిలాండ్ సాధించింది. నాలుగోమ్యాచ్ రద్దయింది. తాజాగా ఈరెండు జట్లమధ్య వన్డే ఇంటర్నేషనల్స్ ప్రారంభం అయ్యాయి. తొలిమ్యాచ్ రావల్పిండిలో ముగిసింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. కివీస్ జట్టునిర్దేశించిన 288 పరుగుల భారీ లక్ష్యంఛేదించింది. తొలతుబ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 288 పరుగులు చేసింది. ఏడు వికెట్లు నష్టపోయింది. తర్వాత బరిలోకి దిగిన పాకిస్థాన్ సులువుగా టార్గెట్‌నుఛేదించింది. 48.3 ఓవర్లలో ఐదు వికెట్లను మాత్రమే నష్టపోయి 291 పరుగులుచేసింది. పాకిస్థాన్ 1:0తేడాతో వన్డేసిరీస్‌లో మొదటి గెలుపునమోదుచేసింది. శనివారం ఇదే రావల్పిండిలో రెండోమ్యాచ్ ఆడాలి. ఈ విజయంతో పాకిస్థాన్ వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలో పాకిస్థాన్ అందుకున్న 500వ విజయంగా నమోదయింది. ఇప్పటివరకూ రెండుజట్లే ఈ క్లబ్‌లో ఉన్నాయి. ఆస్ట్రేలియా భారత్ ఇప్పటికే 500 విజయాలు అందుకున్నాయి. ఆస్ట్రేలియా 594, భారత్ 539 వన్డేమ్యాచ్‌ల్లో గెలిచాయి. తాజాగా పాకిస్థాన్ కూడా ఈరెండుదేశాలతోకలిసింది.

# మీ మౌనం మమ్మల్ని ఎంతో బాధిస్తోంది!

## క్రికెటర్ల స్పందనపై రెజ్లర్ వినేష్ పొగట్



**న్యూఢిల్లీ:** జాతీయ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై తాముచేసిన ఆరోపణలపై న్యాయం చేయాలనికోరుతూ జంతర్ మంతర్ వద్ద స్టార్‌రెజ్లర్లు కొద్దిరోజులుగా నిరసనచేస్తున్న సంగతి తెలిసిందే. దేశ క్రీడాకారులందరినుంచి మద్దతు కోరుతున్నారు. క్రికెటర్ల నుంచి ఎలాంటి సంఘీ భావం రాకపోవడంపై రెజ్లర్ వినేష్ ఫొగట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వారు దేనికి భయ పడుతున్నారని ఓ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. ప్రపంచ వేదికలపై విజయాలు సాధించిన అథ్లెట్ల గురించి పోస్టులు పెట్టే క్రికెటర్లు తాముచేస్తోన్న నిరసనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని వినేశ్ ప్రశ్నించింది. ఈ దేశం అంతా క్రికెట్‌ను ఆరాధిస్తుందని, కానీ ఒక్క క్రికెటర్‌కూడా మా ఆందోళనపై స్పందించలేదని మీరు మాకు అనుకూలంగా రావాలని కోరడంలేదని, తటస్థంగా ఉంటూనే న్యాయంకోసం స్పందించాలని కోరింది. మీ మౌనం ఎంతో బాధిస్తోందని, అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మ్యాటర్ మూవ్‌మెంట్‌కు మన క్రికెటర్లు మద్దతుపలికారని ఆమాత్రం మద్దతుకు మేం ఇపుడు అర్హులం కామా అని ఆమె ప్రశ్నించింది. క్రికెటర్లు వారి బ్రాండ్ ఒప్పందాలను ప్రభావితంచేస్తుందని భయపడుతున్నారని ఆమె అన్నారు. నిరసన చేస్తున్న అథ్లెట్లకు దూరంగా ఉంటున్నారని భావించాల్సి వస్తోందన్నారు. మీసోషల్‌మీడియా వేదికగా ఫోటోలు, మీ బ్రాండ్లగురించి పోస్టులు పెడతారు. మాకు న్యాయం జరగాలని ఒక్కపోస్టు పెట్టలేరా అని ఆమె అభ్యర్థించింది. ఇపుడు మీ మద్దతు పొందేందుకు అర్హులం కాకపోతే మాకు పతకం వచ్చినపుడు మా గురించి పోస్టులుకూడా పెట్టవద్దని ఆమె సూచించింది. అలాగే రెజ్లర్ల నిరసనపై ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పిటి ఉష స్పందించిన తీరును పలువురునేతలు తప్పుపడుతున్నారు. రెజ్లర్లు వారి హక్కులకోసం నిలబడటం వల్ల దేశప్రతిష్ట మసకబారదని వారు పిటి ఉషపై ధ్వజమెత్తారు.



# ఆర్సీబీ జట్టు సభ్యుల ఆటవిడుపు!

**ముంబయి:** ఐపిఎల్ 2023లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లకు కాస్త గ్యాప్ లభించింది. వీరంతా తమ ఫ్యామిలీలతో కలిసి డిన్నర్ చేసారు. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, మాక్స్‌వెల్ ఇతర స్టార్‌ప్లేయర్లు కుటుంబాలతోకలిసి చక్కగా ఎంజాయ్ చేసారు. చెన్నై, రాజస్థాన్‌మధ్య జరిగిన మ్యాచ్‌ను కూడా వారు వీక్షించారు. ఈ డిన్నర్‌కు సంబంధించిన ఫోటోలు ఆర్సీబీ తన ట్విట్టర్‌పై పోస్టుచేసింది. కోహ్లీ దంపతులతోకలిసి సిరాజ్‌దిని ఫోటోలు, మిగిలిన కుటుంబాల్ల దిగిన ఫోటోలు అన్నింటినీ ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఆర్సీబీ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగింట గెలిచిన ఈటీమ్ నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీనితో ఎనిమిది పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఈటీమ్ ఎక్కువగా కోహ్లీ పాప్‌డుప్లెసస్, గ్లెన్‌మ్యాక్స్‌వెల్‌మీదనే ఆధారపడుతోందని విమర్శలు వస్తున్నాయి. ఇతర బ్యాటర్లు పెద్దగా రాణించడంలేదు. దీనితో వీరిపై మరీ ఎక్కువ ఒత్తిడిపడుతోంది. ప్రస్తుతం ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా ఉన్న డుప్లెసిస్ ఈ ఎనిమిది మ్యాచ్‌ల్లోకలిపి 422 పరుగులుచేసాడు. కోహ్లీకూడా ఎనిమిది మ్యాచ్‌ల్లో 333 పరుగులుచేసాడు.

# లిట్టన్‌దాస్ బ్యాక్‌టు బంగ్లాదేశ్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు షాక్ తగిలింది. జట్టు వికెట్ కీపర్ బ్యాటర్ లిట్టన్‌దాస్ హటాత్తుగా స్వదేశానికి వెళ్లిపోయాడు. నితీష్ రాణా కెప్టెన్సీలోని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచింది. ఆరుపాయింట్లతో కోల్‌కత్తా టీమ్ పాయింట్ల పట్టికలోప్రస్తుతం ఏడో స్థానంలో ఉంది. 16 నుంచి వరుసగా ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌చేతిలో ఓడిపోయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ 26న రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరుపై 21 పరుగుల తేడాతో గెలిచి టోర్నీలో పుంజుకునే ప్రయత్నంచేస్తోంది. కానీ ఈ టైమ్‌లోసీనియర్‌ప్లేయర్ లిట్టన్‌దాస్ టీమ్‌కి దూరం కావడం కోల్‌కత్తా జట్టుకి గట్టి దెబ్బ అని చెప్పాలి. ఫ్యామిలీ మెడికల్ ఎమర్జెన్సీకారణంగా లిట్టన్‌దాస్ హటాత్తుగా బంగ్లాదేశ్‌కువెళ్లిపోయాడు. ఈ కష్టకాలంనుంచి బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లుఫ్రాంచైజీ వెల్లడించింది. కోల్‌కత్తా టీమ్‌శనివారం గుజరాత్ టైటాన్స్‌తోపోటీపడుతోంది. ఇప్పటికే ఒకసారి గుజరాత్‌తో తలపడా ఆమ్యాచ్‌లో రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదు సిక్సర్లుబాది కోల్‌కత్తాను గెలిపించాడు.



# వాణిజ్యం

## గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ పనిలో గౌతమ్ అదానీ

**ముంబై, ఏప్రిల్ 28:** హిండెన్ బర్గ్ సంచలన రిపోర్టు విడుదల చేసిన మూడు నెలల తర్వాత అదానీ మళ్లీ ట్రాక్ మీదకు వస్తున్నారు. వ్యాపార భవిష్యత్తు ప్లాన్లను వేగం పెంచే పనిలో ఉన్నారు. అదానీ తన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు భారీగా నిధులను సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఇందుకోసం అదానీ గ్రూప్ ఏకంగా ఒకటి నుంచి 1.5 బిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత ఇది అతిపెద్ద రుణ ప్రణాళిక. గ్రీన్ ఎనర్జీకి అవసరమైన నిధులను సేకరించేందుకు కంపెనీ బృందం ఇటీవల సింగపూర్‌లో రోడ్ షో నిర్వహించింది. ఆ తర్వాత హాంకాంగ్‌లో మరో రెండు రోజుల రోడ్ షో నిర్వహించనట్లు తెలిసింది. నిధుల సేకరణ కోసం ప్రపంచ ఆర్థిక సంస్థలతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికోసం బిఎన్‌పి పరిబాస్, డిబిఎస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, డ్యూయిష్ బ్యాంకు, ఐఎన్‌జి, మిత్సుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్, మిజువో వంటి 12 గ్లోబల్‌బ్యాంకుల సహాయంతో సింగపూర్ సమావేశం జరిగింది. హిండెన్ బర్గ్ అదానీ గ్రూప్ వ్యాపారాలపై చేసిన అనేక ఆరోపణలతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా విలువ కోల్పోయిన విషయం విదితమే. దీంతో అదానీ కూడా కొంత కాలం తన విస్తరణ ప్రణాళికలను పక్కన పెట్టి ఇన్వెస్టర్లలో ధైర్యం నింపేందుకు దాదాపు రెండు బిలియన్ డాలర్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించారు. కంపెనీలకు ఉన్న రుణ భారాన్ని తగ్గిస్తూ, తాకట్టులో ఉన్న గ్రూప్ కంపెనీలు షేర్లకు చెల్లింపులు చేశారు.



## వైర్‌లెస్ ఇంటర్నెట్‌పై ముఖేష్ ఫోకస్!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశంలో ఇప్పుడు అందరూ 5జి వేగానికి మారుతుండగా, యూజర్లకు శరవేగంగా నెట్ సౌకర్యాన్ని అందించే లక్ష్యంగా జియో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ గత యేడాది జరిగిన షేర్‌హోల్డర్ల సమావేశంలో జియో ఎయిర్ ఫైబర్ సర్వీస్‌ను ప్రకటించింది. ఈ సాంకేతికత ద్వారా జియో వైర్‌లెస్‌గా వినియోగదారులకు ఫైబర్ స్పీడ్‌తో అంతర్జాల సేవలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. దీని కోసం కంపెనీ 5జి యాంటెన్నాను ఉపయోగించనుంది. జియో ఎయిర్‌ఫైబర్‌లో వినియోగదారులు గరిష్టంగా 1జిబిపిఎస్ వేగాన్ని పొందవచ్చని కంపెనీ వెల్లడించింది. అయితే ఈ సేవలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. అయితే త్వరలోనే కంపెనీ దీనిని ప్రజల ముందుకు తీసుకు రానున్నట్లు తెలిసింది. మరో ఒకటి, రెండు నెలల్లో జియో ఎయిర్‌ఫైబర్ సేవలు అందుబాటులోకి రానున్న తరుణంలో దాని ప్రత్యేకతలు ఇవే. జియో ఎయిర్‌ఫైబర్ అన్‌బాక్సింగ్, ఇన్‌స్టాలేషన్‌ను చూపుతున్న విడియో యూట్యూబ్‌లో ఉంది. ఇప్పటికే ఈ సేవను పైలట్ ప్రాజెక్టు కింద కంపెనీ కొంత కాలంగా పరీక్షిస్తోంది. ఈ సేవ పోర్టబుల్, నాన్ పోర్టబుల్ వేరియంట్లలో ఉండవచ్చు. ఇది వై-ఫై 6 మద్దతుతో వస్తుంది. యాంటినాను ఇంటిపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, ఎక్స్‌టెండర్‌గా పనిచేసే మరొకదానిని ఇంటి లోపల పెట్టుకోవాల్సి ఉంటుంది.

## కొఫోర్జ్ ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్

**ముంబై, ఏప్రిల్ 28:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగులు ఆందోళనకర పరిస్థితులను చూస్తున్నారు. ఎప్పుడు కంపెనీలు ఉద్యోగం పీకేస్తాయోనని మదనపడుతున్నారు. పైగా కంపెనీలు కూడా రోజుకో ప్రకటన చేస్తూ వేల మందిని తొలగించినట్లు ప్రకటిస్తూ బాంబు పేలుస్తున్నాయి. ఈ తరుణంలో గ్లోబల్ ఐటి సేవల సంస్థ కొఫోర్జ్ తన ఉద్యోగులకు మంచి గిఫ్ట్ అందించింది. నామమాత్రంగా కొంత మందికి మాత్రమే కాకుండా ఏకంగా 21వేల మంది ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్ ఇచ్చింది.



ఒకపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు దిగ్గజ కంపెనీలన్నీ ఉద్యోగులను ఎడాపెడా తొలగిస్తుంటే, కొఫోర్జ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెక్ సంస్థ ఆదాయం ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8వేల కోట్ల మార్కును దాటడంతో కంపెనీ తన ఉద్యోగులను సత్కరించాలని నిర్ణయించింది. అలాగే నికర లాభం రూ.811 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2,170 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో నికర లాభం రూ.232 కోట్లుగా నమోదు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరంలో మంచి పనితీరు కనబరచడానికి ఇది ప్రోత్సాహకంగా నిలుస్తుందని కొఫోర్జ్ సిఇఒ సుధీర్ సింగ్ వెల్లడించారు. మంచి లాభాలను నమోదు చేయడంతో కంపెనీ ఒక్కో షేరుపై 19 రూపాయలు మధ్యంతర డివిడెండ్ అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం 21 దేశాల్లో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న టెక్ కంపెనీ 21,815 మంది ఉద్యోగులను సత్కరించేందుకు దాదాపు 80 కోట్ల రూపాయలను వెచ్చించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.